THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY

OU_204201

UNIVERSAL
LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 83.1/C35B Accession No. G.T.817

Author సుబ్బమ్మ, కొకాస్త్రీ, మల్లెపల్లి.

Title భువనవిజయము.

This book should be returned on or before the date last marked below.

భాగవత కథలు

గ్రంథకర్త:
చివుకుల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు,
తెనాలి పండితులు, బోర్డు హైస్కూళ్లు, కావలి.

ప బ్లి ష ర్సు:
వేంకటరాం అండ్ కో,
హెడ్డాఫీసు: వీలూరు. బ్రాంచి: బెజవాడ.

బెజవాడ ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాల యందు
కె. కోదండరామయ్యగారిచే ముద్రింపబడియెను.

1929.

[హక్కులు గలవు.] [వెల 0—8—0.

విషయసూచిక

		పుటలు.	
1.	అజామీళుఁడు	1	4
2.	బలిచక్రవర్తి	5	15
3.	అంబరీషుఁడు	16	19
4.	రంతిదేవుఁడు	20	22
5.	అక్రూరుఁడు	22	28
6.	నృగుమహారాజు	28	31
7.	భీష్ముఁడు	31	39
8.	పరీక్షిత్తుఁడు	39	44
9.	ధ్రువుఁడు	44	56
10.	నారదుఁడు	57	60
11.	గజేంద్రమోక్షము	61	66
12.	కుచేలుఁడు	67	77
13.	భరతుఁడు	77	81
14.	చిత్రకేతుఁడు	81	87
15.	ప్రహ్లాదుఁడు	87	11
16.	విదురుఁడు	115	12

Checked 1969

Checked 1965

పీఠిక

ప్రపంచమునందు జీవుఁడు మానవజాతియందే భూతదయ, సత్యసంధత మున్నగు నత్యుత్తమ గుణములు గలవాఁడై మంచిస్థితికి రావలయును. ఇతరమార్గము లున్నను గారణాంతరములచేఁ గొంచెముగఁ గలవని చెప్పనగు. సహజముగ సద్గుణములు కలవాఁడై మనుజుఁడు పూర్ణానందము గలవాఁడగుటకు భగవదనుగ్రహము కలఁగవలయు. ఆ దైవానుగ్రహమును అతని సద్వర్తన, సద్గుణ సదాచారముల చేతనే పెంపొందవలయు. ఆ సద్వర్తనాదులును బాల్యమునుండియె మానవసంఘమునందు వ్యాపించినంగాని పెంపొంద నేరవు. కనుక చిన్నతనమునుండియె బాలుర కట్టి గుణములలవడునట్లు సేయవలయునన్నచో నట్టియలవాటు కలవారల చరితములు సుపరిచితములయినవి వినిపించుటకంటె సులభమగు మార్గాంతరము లేదు. ఆ కారణమున నట్టివారల చరిత్రములు పఠనీయములు కావలయునుగదా? కాన మన పూర్వపు ఋషులు పూర్వకాలపు మహనీయులగువారల చరితములను పురాణములయందుఁ బ్రకటించి యున్నారు. అట్టి పురాణములను దేశభాషలయందు వెల్లడిచేసి దేశభాషాకవి పుంగవులు వన్నెకెక్కియున్నారు. అట్టి గ్రంథములయందలి వివిధవిషయములను ఇప్పటి మనసంఘ పురోభివృద్ధికి నాధారభూతులగు విద్యార్థులగు బాలకుల మనస్సులయం దంకురింపఁ

జేయువలయు నన్నచో సులభశైలిలో నాయావిషయములను దేశభాషలో వచనమునందు వ్రాయుటకంటె వేరుపాయము లేదు. కనుక కొన్ని భాగవతపురాణమునందలి కథలు, వర్తమానాంగ్లాంధ్ర పాఠశాలలయందలి బాలురకు సులభముగఁ దెలియుటకై యాంధ్రభాషయందు వ్రాయఁబడెను.

ఇట్టిగ్రంథములు పఠించుటవలన భగవద్భక్తి, మాతాపితృభక్తి, సత్ప్రవర్తన, సత్యసంధత, ఔదార్యము, దయ, సత్యము మున్నగు గుణములు పాఠకులగు బాలురు మున్నగువారల మనస్సునం దంకురింపఁజేసి, పెంపును బొందింపఁ జేయఁగలవనుట యతిశయోక్తి కానేరదు. ఆయాస్థలములయందు నందర్భానుసారముగఁ గొన్ని తెలుఁగు గ్రంథములందలి పద్యములును జేర్పఁబడెను.

ఇట్లు విన్నవించు సుజనవిధేయుఁడు,

చివుకుల సుబ్రహ్మణ్యశాస్త్రులు.

భాగవతకథలు.

1. అజామీళుఁడు.

"క. హరిభక్తులతో మాటలు
ధరనెన్నఁడుఁ జెడనిపుణ్య ♦ ధనములమూటల్
వరము క్తికాంతతేటలు
నరిషడ్వర్గంబు చొరని ♦ యరుదగు కోటల్."

కన్యాకుబ్జనగరమున అజామీళుఁడను భూసురుండొకఁడుగలఁడు. అతఁడు చతుర్వేదములను, సకలధర్మశాస్త్రములను సంపూర్ణముగ నభ్యసించి నిరంతరము సదాచారపరుఁడై యొప్పుచుండెను. ఆతఁడు సమస్తశాస్త్రముల నభ్యసించి విజ్ఞానసంపన్నుఁడై యుండినను, మోహమును మాత్సర్యము గెలువలేక పోయెను.

ఆతఁడొకనాఁడు భగవదర్చనకై పురసమీపమున నున్న వనంబునకుఁ బోయెను. ఆసమయమున నచ్చటి కొక

వృషలి వచ్చెను. అక్కాంతకడు సౌందర్యవతి. దానిం గాంచిన యంతనే యజామిళుని చిత్తము చలించెను. ఆతఁ డా నారీ మణికి నశ్యఁ డయ్యెను. ఆతఁ డా వృషలిని నిజపత్నిగా భావించి సమస్త సౌఖ్య భోగముల నందుచుండెను. ఆచారము మొదలగునవి కర్మకర్మముగా నశించెను. చౌర్య ద్యూత పానము లాతనిని వరించెను. ధనార్జనముకొఱకై యనేకకూర కృత్యములను జేయుచుండెను. అగ్నిసాక్షిగఁ బెండ్లాడిన భార్య ముఖమే చూడకయుండెను. వృషలియం దాతనికిఁ బెక్కండ్రు కుమారులు పుట్టిరి. కనిష్ఠకుమారునిపేరు నారాయణుఁడు. నారాయణునియం దజామిళునకుఁ బ్రేమమెక్కువయుండెను. ఎప్పుడును నాతఁ డక్కుమారు నెడబాయక యుండెను.

కొన్నాళ్ళ కా యజామిళుఁడు వృద్ధుఁ డయ్యెను. దృష్టి మాంద్యము కలిగెను. శరీరమంతయు ముడుతలుపడెను. చేతఁ గఱ్ఱ లేకున్ననడువలేకయుండెను తలయంతయు నెరసెను. వీనికిఁదోడు జాడ్యముగూడ సంభవించెను. తుదకు మరణ కాలము గూడ సంభవించెను. భయంకరరూపములతో యమకింకరు లాతని కన్నుల యెదుట నిలిచిరి. ఆసమయమున బాలుఁడగు నారాయణుఁడు తోడిబాలురతో నాడుకొనుచుండెను. అట్టిసమయమునం దయినను నజామిళుఁడు కుమారుని మఱువక యాతనిపై, ప్రేమను "విడువలేక నారాయణా! నారాయణా!" యని పెక్కుమారులు పిలి

విష్ణుదూతలు.

చెను. అజామిళుని నోటినుండి నారాయణశబ్దము వచ్చిన యంతనే విష్ణుదూత లరుదెంచి, యమదూతల నావలకుఁ బాఱఁదోలిరి.

అజామిళునకు యమకింకరులను జూచినప్పుడు కలిగిన భయము, విష్ణుదూతలను జూచినయంతనే పోయెను. అతఁడు మంచముపైనుండి లేచి వారికి నమస్కరించి యేదియో పలుకఁ బోయెను, గాని వా రదృశ్యులైరి. విష్ణుదూతలను దర్శించుట చేత నాతనికి గొంతజ్ఞానము కలిగి, యదియంతయు నారాయణుని దివ్యమహిమ యని తలంచి, తా నంతకుపూర్వ మొసర్చిన దుష్కార్యములకు మిగులపశ్చాత్తాపము నంది, విరాగియై, పుత్రసహిత యగు వృషలిని విడిచి, గంగాతీరమునకుఁ బోయి, యిందిరారమణుని మనంబున నిలిపి, ఘోరమైన తపస్సుఁజేసి ముక్తిఁబొందెను.

అనేక పాపకార్యము లొనర్చినను మరణసమయమున శ్రీమన్నారాయణనామసంస్మరణముచేత నజామిళుఁడు స్వర్గమును బొందఁ గలిగెను. కాపున బ్రతిమానవునకు నారాయణ దివ్యనామస్మరణము సర్వశుభంబుల నిచ్చు ననుమాట వ్యర్థము కాదు. సంసారబంధమునుండి తప్పించి, నిరంత రామోదము నొసంగు నది యొక్క హరిపాదచింతనమే.

2. బలిచక్రవర్తి.

"కీ. బ్రతుకవచ్చుఁగాక ♦ బహుబంధనము లైన
వచ్చుఁగాక లేమి ♦ వచ్చుఁగాక
జీవధనములైనఁ ♦ జెడుఁగాక పడుఁగాక
మాటఁ దిరుగలేరు ♦ మానధనులు."

దేవదానవు లమృతంబునకై పోరాడినప్పుడు, దైత్య వల్లభుండయిన బలి దేవేంద్రునిచే నోడింపఁబడి, తన యను చరులతో నందందుఁ జరించుచు సమయమునకై వేచియుండి, దైత్యాచార్యుండగు శుక్రునకు శిష్యుండై యతనిచిత్తంబు రంజిల్ల సేవించుచుండెను. బలిభక్తికి శుక్రుఁడు సంతసించి యతనిచేత విశ్వజిద్యాగంబుఁ జేయించెను. దానిచే హవిర్ధూమపావకుఁ డాబలికి కాంచనపటబద్ధరథమును, సూర్యుని హయంబులఁబోలు హయంబులును, గంభీరవధ్వజమును, దివ్యమైన ధనువును, గవచంబు నిచ్చెను. అతనితాతయగు ప్రహ్లాదుఁ డొకపద్మమాల నొసంగెను. శుక్రుఁడొకశంఖమును బ్రసాదించెను. ఇట్లు మహాదనుగ్రహము వడసిన యాతఁడు దేవేంద్రునినాసించు వైభవముఁగలిగి, పలుదానంబుల విప్రులం దనిపి, త్రిభువన విఖ్యాతపరాక్రమముచే నొప్పి దేవతలను సాధింపఁ దలఁచి మహాశౌర్యధనులగు పెక్కండ్రు దానవ వీరులాతనిం బలిసి కొలువ, నమరావతిపై దండెత్తెను. ఇట్లు

పరాక్రమంబున విజృంభించి యబ్బలి తననగరముపై దండు విడియుటఁజూచి మహేంద్రుఁడు బృహస్పతిని రావించి "గురు వర్యా! ఇంతకుఁబూర్వ మీతఁడు మనచే నోడింపఁబడి మరల దండెత్తి వచ్చినాఁడు.ఇంతలో నీతని కిట్టి ధైర్య సాహసము లెట్లు వచ్చినవి? ఈతని కెవ్వఁడు తోడయ్యె? కాలాంతకుని చందమున వెలిఁగెడు నీతని నెట్లు రణంబున మాన్పఁగల" వని పలికెను.

అమరులకు బృహస్పతి సురేంద్రునిఁ జూచి యిట్లు ప్రత్యుత్తర మిచ్చెను. "మహేంద్రా! యాగ మొనర్చి బ్రహ్మవాదులయిన భృగ్వాదులు శుక్రాచార్యుల యనుగ్రహమున నీతఁ డిట్టిసంపదల నందినాఁడు. ఈసమయమున వీని నెవ్వరును గెలువ జాలరు. రణంబున శత్రువుల గెలువవలయును, లేదా సమానముగఁ బోరవలయును. ఈ రెండునుగాకున్న పరిస్వర్గమునయినను బొందవలయును. ఇవి సమకూడనప్పుడు తొలఁగి చని సుదిన ములకై నిరీక్షించుచుండుట మంచిది. కావున నీ విప్పుడు రాజ్యము విడిచి కొన్నాళ్ళందందుఁగాలముగడపుట మంచిది" యని పలికెను. మహేంద్రుఁడు బృహస్పతివాక్యములకు సమ్మతించెను. అమరులెల్లరును గామరూపులై యమరావతిని విడిచి చనిరి. అంతట బలి శత్రువివర్జిత మగు నాకము నాక్రమించి మూడులోకములును దనవశముఁ జేసికొని పరిపాలించుచుండెను. భృగ్వాదు లాతనిచే శతాశ్వమేధంబులం జేయించిరి.

దైత్యచక్రవర్తియగు నాబలి ధర్మసంబద్ధుఁడై విప్రులం దను పుచు వదాన్యుండని ప్రసిద్ధిగాంచుచు రాజ్యపరిపాలనము సేయుచుండెను. ఆతని పరిపాలనమున భూతలంబున నెవ్వరికి నేవిధమయిన కొఱంత యు లేకయుండెను.

ఇట్లుండ నమరమాతయగు నదితి, తన పుత్రుండగు మహేంద్రుఁడు సతీసుతులతోడను, సమరులతోడను రాజ్యము విడిచి యందందుఁ బలుబొంకులు పడుచుండుట కాత్మ వగచి నాథుం డయిన కశ్యపునిఁ జేరి మొక్కి దీనాననయై ఇట్లు పలి కెను. "దేవా! బలిచక్రవర్తి నాకము నాక్రమించి, త్రిభువన ప్రఖ్యాతి వహించుచుఁ బరిపాలనము సేయుచున్నాఁడు. ఎండ కన్నెఱుఁగని యిందుర్నియిల్లాలు పరులపంచలఁ బడియుండెను. త్రిభుజనసామ్రాజ్ఞియుఁ గోలుపోయి దేవేందుర్ఁ డడవుల యందుఁ దిరుగుచుండెను. తత్సంతానమగు జయంతాదులు నానావస్థలఁ బడుచుండిరి. కావున నమరులకు సౌఖ్యము గల్గు విధంబు నీ వారయుము." అదితివలుకులు విని కశ్యపుఁడు "నారీమణీ! ఇదియంతయు విష్ణుమాయ. కావున నీ వాతనిని సేవింపుము. శుభము గలుగు" నని తెలిపి, నారాయణ పూజావిధానము నెఱింగించెను. కశ్యపాదేశంబున నాసాధ్వీ మణి శ్రీహరిని సేవింప నతఁడు ప్రత్యక్షం బయ్యెను. అదితి యామహాత్మునకు నమస్కరించి యనేకవిధంబులఁ బ్రస్తు తించి " దేవా! యసురులు సురల నదలించి నాక మేలు

చున్నారు. కన్న కడుపుగావున నిట్లు చింతించు చున్నాను. నాచింతఁ బాపి నన్ను రక్షింపు" మని విన్నవించెను. అప్పలుకులు విని యాశ్రితకామధేనువైన హరి యిట్లనెను. "నీవు చింతింపవలదు. ఆ దైత్యులను మాయోపాయమున జయింపవలయును. నీవు నీనాథుని సేవింపుము. నేను నీకుఁ దనయుఁడనై బలిగర్వము నడంచి తద్భాగ్యము హరించి బ్రుం దారకులచే దివం బేలింతు" నని పలికి యంతరానుఁ డయ్యెను. అదితి కశ్యపుని యాశ్రమమున నుండి యాతనిం గొలుచుచు గర్భము ధరించి, కాలక్రమమున నొక శుభదినమున వామనుని గనెను. ఆ బాలుఁడే శ్రీమన్నారాయణుఁడు. ఆతని జననము నకు సుపర్వు లెల్లరును సంతోషించిరి. ఇట్లు జనించిన భగవంతుఁడు తన నిజరూపము నుజ్జగించి, కపటవటునిచందమున నుండెను. ఆబాలునకు కశ్యపప్రజాపతి మహర్షులచే నుపనయన కర్మకలాపములు నేయించెను. ఆతనికి సవిత సావిత్రి నుపదేశించెను. బృహస్పతి యజ్ఞోపవీతంబును, సోముఁడు దండంబును, గగనాధిష్ఠానదేవత ఛత్రంబును, బ్రహ్మ కమండలువును, సరస్వతి అక్షమాలికయు, సప్తర్షులు కుశపవిత్రంబులు నిచ్చిరి. యక్షేశుఁడు భిక్షాపాత్ర నిచ్చెను. అన్నయంబని పార్వతి భిక్షఁ బెట్టెను.

ఇట్లు కృతకృత్యుండైన వామనుఁడు దేశాంతర సమాగతులయిన భూసురులవలన బలివదాన్యతంగూర్చి విని, తల్లి

దండ్రిల యనుమతిని వడిసి, యాతనిం జూడఁదలఁచి బయలు దేరి నర్మదానదిం దరించి యుత్తరతటంబున నున్న దాన వేందుర్గిని యశ్వమేధవాటిక సమీపించెను. అతనిఁ జూచి యచ్చటివారెల్లరు నాశ్చర్యమందుచు నసేకవిధములఁ దమలోఁ దాము మాటలాడు కొనసాగిరి. సామగానంబులఁ జేయు నుద్గాతలచేతను, మంత్రి తంత్రార్థములం బేరొక్కను మహానీయులచేతను, అధ్వరవిధానములం జెప్పెడి సభ్యుల చేతను, హోమాకుండంబులందున్న తేజితాగ్నుల వెలిగించు యాజకులచేతను, యాగవాటము నిండియుండెను. వామనుండు యాగవాటమును బ్రవేశించి, సభామధ్యముననున్న బలిచక్ర వర్తిం జేరి కుశపవిత్రాక్షత సంయుతంబగు దక్షిణహస్తము సాచి యాశీర్వదించెను. బలి తనయాసనంబునుండి లేచి వటుని పాదములకు నమస్కరించి, బహువిధములఁ బూజించి, గద్ది యపైఁ గూర్చుండఁబెట్టి భక్తివినయంబులఁ బ్రకటించుచు నిట్లు పలికెను. "వడుగా! నీ వెవ్వరివాఁడవు? నీ నివాసస్థలం బెయ్యది? నీ విట్లొడ కరుదెంచుటం జేసి నేను ధన్యుఁడనయితిని. నావంశము పావన మయినది. నా యజ్ఞము యోగ్య మయ్యెను.

"మ. వరచేలంబులొమాడలోఫలములో♦వన్యంబులోగోవులో
వారులో రత్నములో రథంబులొ విశి♦ష్టాన్నంబులో కన్యలో
కరులోకాంచనమో నికేతనములో♦ గ్రామంబులో భూములో
ధరణీఖండమొకాక యేమడిగెదో♦ ధాత్రీసురేంద్రోత్తమా!"

అను బలి పలుకులకు వామనుఁడు మిగుల సంతోషించి యిట్లనెను. "దానవేశ్వరా! ఇది నా నివాసమని యెట్లు చెప్పుదును? లోకమునం దంతటను చరించుచుందును. నేనె వ్వరివాఁడ నని నుడువుదును? నేనందఱికును గావలసినవాఁడనే. ఎప్పుడును సుజనులయం దుందును. విషయ మట్లుండనిమ్ము. నీవు సత్యసంధుఁడవు. మీకులమువా రందఱును మంచివారు. మీ కులమున రణభీరుప్రలును వితరణభీరువులును లేరు. మీ తాతయగు ప్రహ్లాదుని యశోలతలు భూతలంబు నుండి త్రివిష్టపమునకుఁ బ్రాకినవి. నీ వాతని గుణంబులను బూని జన్మించితివి. ఇందాఁకలుఁ దోలి త్రిజగంబులను బరిపాలించుచుంటివి. రాజ్య మున్నంత మాత్రమున బేరురాదు. అర్థి జనరక్షణము కలిగియుండవలెను. నే నసేక వదాన్యులను విని యుంటినిగాని నిన్నుఁ బోలినవాఁ డీజగంబుల లేఁడు. నీకేమి కావలయునని నన్నుఁగోరితివి. ఒంటివాఁడనగు నాకేమి కావలయును. మూఁడడుగుల నేల యిమ్ము. అదియే నాకు బ్రహ్మాండమగును."

ఆ పలుకులకు దానవేంద్రుఁడునవ్వి "భూసురోత్తమా! యాచనావిధానము నీకుఁ దెలియన ట్లున్నది. ఇట్టి స్వల్ప దానము నిచ్చుట నాకే లజ్జగ నుండును. అసురేంద్రుఁడొక బ్రాహ్మణునకుఁ బదత్రయం దానం బిచ్చె నని విన్నవారు నవ్వుదురు. కావున నధికం బయినది యింక నెద్దియైన

గోరుము" అనెను. ఆమాటలకు మాయామానవకుం డగు శ్రీహరి యిట్లనెను. " తనకు బ్రాహ్మణుగునట్టిది లేశమయినను బదివే లని భావించి తృప్తిజెందని మనుజుఁడు సప్తద్వీప సామ్రాజ్యము లభించినను దృప్తిబొందఁడు. ఆశకంతములేదు సంతుష్టుఁడు మూఁడుజగంబులయందును బూజింపఁ బడును. నంతోషి కెప్పుడును సుఖ ముండును. వానికి ముక్తి లభించును. నీవు రాజేందుఁడ వని నిఖిలము నడుగుట నాకు ధర్మము గాదు. నాకక్కిఁ దగినది నేను నిన్ను యాచించితిని. నేనుకోరిన పాదత్రయ భూమినిమాత్ర మిమ్ము. నే నిరతము గోరను. స్వీకరింపను." బలి యిఁక మారుమా టాడలేదు. వామనుఁడు కోరిన దాన మీయ నిశ్చయించెను. శుక్రుఁడు దానవేం దుని నిశ్చయం బెఱింగి రహస్యముగా నాతనితో నిట్లనెను. "దనుజేశ్వరా! ఈతఁడు నిజమైన ధరణీసురుఁడు కాఁడు. దేవ కార్యము సాధించుటకు శ్రీహరియే యదితి గర్భమున నిట్టి రూపమున జనించినాఁడు. ఈపరమ రహస్యము నీ వెఱుంగక కోరిన దానం బిచ్చెదనని పలుకుచుంటివి. దీనివలన దైత్యసంతతి కుపద్రవము కలుగును. ఈతఁడు నీ వైభవమెల్ల హరించి యింద్రునకుఁ గూర్చును. మూఁడడుగు లను మాటయేగాని విశ్వరూపుఁడై మూఁడు లోకములు నాక్రమించును. ఏదా నమువలన నాళ మొదవునో యయ్యది దానముగాఁ దలంప రాదు.

ఆ. వె. వారిజాక్షులందు ♦ వైవాహికములందుఁ
బ్రాణ విత్త మాన♦భంగమందుఁ
జకిత గోకులాగ్ని ♦ జన్మరక్షణమందుఁ
బొంకవచ్చు నఘము ♦ లొందఁ డధిప!

కావున నామాట విని యీదానమును మానుము. రాజ్యమును, వంశమును నిలుపుము."

ఆమాటలువిని బలిచక్రవర్తి క్షణమాత్రము నిమీలిత లోచనుండై యోచించి తెలిసిన కిట్లనెను. "మహాత్మా! నీవు నిజముఁజెప్పితివి. ఇయ్యది గృహస్థధర్మమే. కాని యిందులకు నాచిత్తము సమ్మతింపదు. పలికి లేదనుటకంటె మతితొక పాపములేదు. ఎట్టి దుష్కర్ముడనైన భరించెదను గాని, సత్య హీనుడనిమాత్రము మోయఁజాలనని మున్ను భూదేవి బ్రహ్మతో వచించి యుండెను. ఆచార్యా! ఎందఱు మహారాజులు ధరిత్రిఁ బాలించిరి? ఎందరేగిరి? ఒక్కఁడైన సిరిని మూటఁ గట్టుకొని పోవఁజాలెనా? యశఃకాము లయిన శిబిప్రముఖుల పవిత్రనామంబులు జగంబున నెప్పటికైన మఱపునకువచ్చునా? స్వామీ! కర్తృత్వులచేతఁగాని, తపములచేతఁగాని పొందశక్యముగాని యీ మహానుభావుఁడు నా పూర్వపుణ్యమున నిమ్మెడ కర్థియై వచ్చినాఁడు.

"శా. ఆదిశ్రీనతికొప్పువైదనువుపై ♦ నంసోత్తరీయంబుపైఁ
బాదాబ్జంబులపైఁ గపోలతటిపైఁ ♦ బాలిండ్లపై నూత్నమ

ర్వాదంజెందు కరంబు గ్రిందగుట మీ♦వై నాకరంబుంట మే
ల్లాదే రాజ్యము గీజ్యకు సతతమే ♦ శాయం బనాపాయ మే."
"మ. నిరయంబైన నిబంధమైన శరణీ♦నిర్మూలనంబైన మ
ర్మరణంబైనఁ గులాంతమైన నిజముక్ ♦ రానిమ్ము కానిమ్ము పో
హారియైనక్ హరుఁడైన నీరజభవుం ♦ డభ్యాగతుండైన నో
దిరుగ న్నేరదు నాదుజిహ్వ వినుమా ♦ ధీవర్య! వేయేటికిక్."

ఈ మహానుభావుఁ డడిగినదాన మేకదా నే నిచ్చుచుం
టిని. అట్టియెడల నన్నీతఁ డేల వంచించును? ఒక వేళ వంచించుఁ
గాక ఆతఁడే రక్షించును. రక్షింపఁడా? పోనిమ్ము. నేనుమాత్రి
మన్నమాటఁ దప్పను. మేరువు తలకిందగుఁగాక! పారావారము
లింకుఁగాక! ఎవ్వరిని వేఁడనివాఁడఁట. ఒంటివాఁడఁట. సమ
స్తము నెఱింగినవాఁడఁట. అట్టివాఁ డర్థియై నాకడ కరుదేరఁ
బొమ్మని యెట్లు దొరిసిపుచ్చుదును? ఇంతకంటె మఱియొక
పాప మున్నదా?"

శుక్రునిమాటలకు బలి సమ్మతింపలేదు. అందులకు
శుక్రుండలిగి పదభ్రష్టుఁడ వగు మని యాతనికి శాపమిచ్చెను.
బలిచక్రవర్తి శాపమున కయినను భయమందక వటునకుఁ
బాదతీర్థ భూమి నొసంగ సంకల్పించుకొని, నిజసతీమణి
యగు వింధ్యావళిని హేమఘటముతో జలంబులఁ దెమ్మనెను.
ఆమె బంగారుకలశంబుతో జలంబులఁ దెచ్చి భర్త కొసంగెను.
అంతట దానవేంద్రుఁడు పాపసంహరణములగు శ్రీహరిచర
ణంబులఁ గడిగి తజ్జలంబునుదన శిరముపై జల్లుకొని, ధారా

పూర్వకముగాఁ బవత్రీయ భూమిని దానంబిచ్చెను. మాయా మాణవకుం డనియు, నట్టిదానమువలన నాశనము గలుగు ననియు, శుక్రుం డెంతచెప్పినను వినని బలింబోలు వదాన్యుఁ డెందైనఁ గలఁడా? వామనుఁ డాదానమును గ్రహించి విశ్వ రూపము ధరించి భువియును నభమును నాక్రమించెను.

"సత్యసంధుఁడు గావున బలిచక్రవర్తి విష్ణుం డని యెఱుంగక యిట్టిదానమును జేసినాఁడు. ఈ వామనుఁడు పద త్రియవ్యాజ మున సకలమహీమండలము నాక్రమించె" నని పలుకుచు ఖడ్గాద్యాయుధంబులఁ గొని దానవులు గొం దఱు హరిపైకి నడవఁజూచిరి. అప్పుడు బలి వారిని విలోకించి "రాక్షసోత్తములారా! మనకు గలహంబున కిది కాలము, కాదు. భగవంతుఁడగు శ్రీహరియే యిట్లుచేసినప్పు డెవ్వ రేమి సేయఁగలరు? మీయుద్యమమును మానుఁ" డని పలికి వారిం చెను. అంతట శ్రీహరిభావం బెఱింగి గరుడుఁడు వచ్చి వరుణపాశమున బలిని బంధించెను. అట్లు బంధింపఁబడిన బలి, యది హరికరుణాపశేషమే యని భావించి ధైర్యమున నిలి చెను. సమస్తసంపదలు చెడినను, దైన్యముగాని కంపముగాని లేక ధైర్యమును విడువక నిలిచిన బలిం జూచి వామనుఁడు "దానవేంద్రా! త్రిపదభూతలం బిత్తు' నని పలికితివి: సూర్య చంద్రు లెందాక నుందురో యంతభూమియు నొక్కయడు గయ్యెను. స్వర్లోక మొకయడు గయ్యెను. తక్కినపాదమునకు స్థల మెచ్చటనున్నది? ఇచ్చెదనని చెప్పినదాన మీయకయున్న

గడుఁ బాపము సంభవించును. దానివలన నిరయము సంభవించును. కావున నీ విచ్చెదనన్న మూఁడవ పాదమునకుఁ జోటుఁ జూపుము" అని పలికిన, నబ్బలి "మహానుభావా! నే నసత్యమాడను. నీ తృతీయ పదము నాశిరమునఁ బెట్టుము. స్వామీ! నీవు నన్నిట్లు చేసితివని నేను విచారింపను. నీకు న్యాయందుఁ గరుణయుండుటచేతనే యిట్లొనర్చితివని సంతసించెదను. నీతోఁ వైరము గల్పించుకొనిన మావారు నీయను గ్రహమున నాదియోగీంద్రులందు దివ్యపదంబుల నందిరి. పద్మాక్షా! ముకుందా! మాధవా! అర్థివై నీవు నాకడకు అఱుదెంచుట నాపూర్వపుణ్యముకాదే!" యని పలికెను. అప్పుడచ్చటికిఁ బ్రహ్లాదుఁడు వచ్చి హరికి నమస్కరించి "దేవా! ఈతనికి మున్నిందర్పిడం బిచ్చి యిప్పుడు తిర్పితివి. ఇది యంతయు నీమాయ. నిపాదసేవఁ జేయువానికి సురరాజ్య పదమేల? ఈతనిని నీవు రక్షించుటకే యిట్లు చేసితివి" అని పలికెను. శ్రీహరి ప్రహ్లాదునిం జూచి యిట్లు పలికెను. "నే నెవ్వనిఁ గరుణింపఁ దలంతునో వానివి త్తమెల్ల హరింతును. సమస్తైశ్వర్యమును గోలుపోయి, బద్ధుఁడయిన నీతఁ డొక్కిం తయు జలింపక యున్నవాఁడు. ఈబలి సావర్ణి మనువువేళ దేవేంద్రుఁడగు" నని పలికి, బలింజూచి యిట్లనెను. "దాన వేంద్రా! నీవు సమస్తసంపదల నంది సుతలంబున నుండుము. నేను నిన్నచ్చట నిరంతరము రక్షించుచుందును." శ్రీహరి యాజ్ఞ ననుసరించి బలి తనవారితో సుతలంబునకుఁ జేరెను.

3. అంబరీషుఁడు.

"ఆ.వె. తనువు మనుపు విడచి ♦ తనయులఁ జుట్టాల
నాలి విడిచి సంప♦దాలి విడిచి
నన్నకాని యన్య ♦ మెన్నఁడు నెఱుఁగని
వారి విడువ నెట్టి ♦ వారినైన."

పూర్వము అంబరీషుఁడను నొక రాజేందుఁడుండెను అతఁడు సప్తద్వీపవిశాల భూమీతలంబును నిరంకుశముగఁ బరిపాలించుచు, విష్ణుభక్తిపరాయణుఁడై సద్గుణసముదుఁడన మిగుల విఖ్యాతి వహించెను. కల్మషదూరుఁడైన యాతఁడు వసిష్ఠ మహాముని పుత్రముఖుల గురుత్వంబున సరస్వతీ తటంబున హరిప్రీతిగ ననేక యాగంబులు గావించి భూసురులను గణుతింప నలవిగాని దక్షిణలచే దనిపెను. పురుషోత్తముఁడాతనిభక్తికి మెచ్చి పరితిభటశిక్షణంబును, నిజజనరక్షణమును నగు చక్రి మాతనికిఁ బ్రసాదించెను. ఇట్లు శ్రీహరియనుగ్రహము వడసిన యాభూపాలుఁడు భార్యతోఁగూడ నేకాదశీదినమున నుపవసించి, ద్వాదశీదినమున ననేకభూసురులకుఁ గుడువంబెట్టి తాను భోజనమేయఁ దలంచియుండెను. రాజేందుఁడు ద్వాదశీవృత్తి మొనర్చు ననువార్త తెలిసి, భోజనార్థమై యనేకభూసురులు వచ్చియుండిరి. అట్టి సమయమున దుర్వాసుఁడను ముసీందుఁడతిథియై యంబరీషుని మందిరమునకు వచ్చెను.

అంబరీషుఁడు ముసీందుఁనకు నమస్కరించి యనేక విధములఁ బూజించి, తనయింట నన్నంబు గుడువు మని వేఁడెను. దుర్వాసుం డందులకు సమ్మతించి, కాళిందీనదియందు స్నానముసేయుట కరిగి యెంతసేపటికిని రాక తడసెను. ద్వాదశిపారణకు వేళ మించిపోవుచుండెను. ఆతఁడు రాకున్నఁ బారణఁజేసినచో ధర్మలోపం బగు నేమో యని నృపాలుఁడు భయంబందెను. ఏమిసేయుటకును నాతనికి మార్గము దోఁచలేదు. అప్పు డాతఁడు వేదవిదులయిన బ్రాహ్మణులను జూచి యావిధం బెఱింగించెను. నా రాతనిం గాంచి "అతిథి రాలే దని ద్వాదశిపారణంబు మానుట పాడిగాదు. సలిలభక్షణము మంచి" దని పలికిరి. అంతట రా జేందుఁడు హరిం దలంచి జలపారణముఁజేసిఁ దుర్వాసునిరాక కెదురు చూచుచుండెను.

కొంతసేఁపటికి దుర్వాసుఁడు వచ్చి యంబరీషుఁడు జలపారణంబుఁ జేసె నని, గ్రహించి, దురాగ్రహం బేర్చి 'అతిథినై వచ్చిన ముసీందుఁడ నగు నన్నుఁ గూడ రమ్మని పిలిచి, నేను రాకుండఁ బారణఁ జేసితివిగా! నేను కోపించితినని నన్ను వారింప గలవాఁ డెవ్వఁడనిపలికి యొకశక్తి నాతనిపైఁ బ్రయోగించెను. దుర్వాసుని దుష్కృత్య మెఱింగి యాశక్తిని జక్కఁబెట్టుమని శ్రీహరి చక్రము నంపెను. హరిచేఁ బంపఁబడిన చక్రము వచ్చి దుర్వాసుని శక్తిని దహించి యాతని వెంటఁబడెను. దుర్వాసుఁడు పరుగిడఁ దొడంగెను. అతఁడెచ్చటికిఁ బోయిన

జక్రిము వెన్నాడుచునే యుండెను. ముసిందుర్గిడు తిన్నగా బ్రహ్మ పాలికి బోయి చక్రానలజ్వాలల నారించి తన్ను రక్షించుమని వేడెను. బ్రహ్మ యాతనిం జూచి "ముసీందార్గి! సకల లోకములకును, నీకును, నాకును, గర్తయున శ్రీహరిచక్రమును నివారించుట కెవ్వరు శక్తులగుదురు? ఇందులకు నే నశక్తుడఁ" నని పలికెను. అచ్చోటు వాసి యాతఁడు కైలాసమునకుఁ బోయి శంకరునితోఁ జెప్పుకొనెను. అతఁడు గూడఁ జతుర్ముఖుఁడు చెప్పినయట్లే చెప్పి శ్రీపన్నారాయణునే శరణంబు వేడు మనెను. ఇఁక దుర్వాసునకు మఱియొక మార్గ మేమియు లేకపోయెను. ఆతఁడు తిన్నగా వైకుంఠమునకుఁబోయి హరిం జేరి మ్రొక్కి ఇట్లు విన్నవించెను. "దేవా! పురాణపురుషా! నీమహామహిమ నెఱుంగఁజాలక నీభక్తున కెగ్గుఁజేసితిని. నాయపరాధమును మన్నించి రక్షింపుము." దుర్వాసునిపార్థనము విని యాయిందిరాకళత్రుండు కరుణ వహించి "ఓయీ; తాపసా! నాభక్తుల కపరాధముఁ జేసిన వారు నా కపరాధముఁజేసినవారే యగుదురు. భక్తుఁ డెచ్చటనున్న నేను నచ్చట నుందును.

"క. సాధులహృదయము నాయది
సాధులహృదయంబు నేను ♦ జగములనెల్లన్
సాధుల నేన యెఱుంగుదు
సాధు లెఱుంగుదురు నాదు♦చరితము విప్రా!"

నీవిప్పుడు తిన్నగాఁబోయి యంబరీషునే వేఁడికొనుము. ఆతఁడే నీకభయమిచ్చును" అని చెప్పిన విని యాతఁడు కడు



అంబరీషుఁడు చక్రమును స్తోత్రము చేయుట.

రయమున నంబరీషునిఁజేరి శరణంబువేడెను. మహనీయుఁడగు దుర్వాసుఁడు తన్ను శరణంబువేడుట కోడి, యంబరీషుఁడు వారిని మనంబునఁ దలఁచి శాంతింపుమని చక్రమును స్తుతించెను. దుర్వాసుఁడు సంతసించి, యంబరీషుని వారిభక్తి నసేక విధంబులఁ బొగడి యాశీర్వదించి చనెను.

హరింగొల్చువారికి సర్వశుభంబులును గలుగును. హరి భక్తుల కెగ్గుసేయు వారి కాపదలు వచ్చును.

4. రంతిదేవుఁడు.

"మ. బలవంతముగ నీరుపట్టున నిజ♦ప్రాణాంతమైయున్నచో
నలయుండేమియు వీనిహృజ్జ్వరము నా♦యాసంబుఖేదంబు నా
జలదానంబున నేఁడు మానుననుచుఁ♦ సర్వేశ్వరాధీనుఁడై
జలముంబోసెనురంతిదేవుఁడు దయా♦జండాలపాత్రంబునన్॥

రంతిదేవుఁడను నృపాలుఁడొకఁడు కలఁడు ఈతఁడు పరమభాగవతోత్తముఁడు. ఈతని పరిపాలనమున రాష్ట్రము నందు జనులు దరిద్రమను మాట నెఱుంగరు. తన యొద్ద కరుదెంచు దీనులకును, నర్థులకును కోర్కెలు దీర్చుటయే యీతని దీక్ష. భూసురసేవ, గురుజనార్చనము, ఆశ్రితపోషణము, సత్యసంధత, ధర్మము మొదలగు సద్గుణములే యీతనికి భూషణములు. ఆతనివదాన్యత త్రిభువన స్తవనీయమై యొప్పెను.

ఈతఁడనేక సంవత్సరములు రాజ్యముఁబాలించి తుదకు సంసారమును విడిచి మహారణ్యమునకుఁబోయి హరిని సేవించుచుండెను. ఒకప్పు డీతనికొక మాసము దినముల వఱకును నన్నమే లభింపలేదు. కడపటిదినమున వివిధ భక్ష్యములతో నిండిన భోజనము దొరకెను. ఆతఁడు దానిందెచ్చుకొని యొక వృక్షము క్రిందఁ బెట్టుకొని తినఁదలంచుచుండఁగా నొక భూసురుఁడు వచ్చి యన్నమడిగెను. ఆతనిఁజూచి రంతిదేవుఁడు సంతోషమంది, బ్రాహ్మణపూజ సమస్త పాపవిమోచన మని

తలంచి, పూజించి, తాను దెచ్చుకున్న యున్నములో నర్ధ భాగ మాతనికి గుడువఁబెట్టెను. బ్రాహ్మణుఁడున్నము దిని యరిగెను. తక్కిన సగపాలు రంతిదేవుఁడు భుజింపఁ దలంచు చుండగా నొక శూద్రుఁడు వచ్చెను. ఉన్నయన్నములో సగ పాలు వానికిచ్చి పంపెను. మిగిలిన కొంచెమున్నము దినుటకు సంసిద్ధుఁడై యుండ మఱెవ్వఁడో వచ్చిన వానికిం బెట్టివేసెను. ఇఁక నాతనియొద్ద జలంబులు మాత్రి మున్నవి. వానినైన దాఁగివి కడుపు నింపుకొనఁ దలంచుచుండ, నొక చండాలుఁడు వచ్చి "అయ్యా! నీవెవ్వఁడవో నాకు దెలియదు. తృడ్బాధ యధికముగ నున్నది. నాలుకలోపలికిఁ బోవుచున్నది. నాయం దు దయవహించి నా దప్పికఁ దీర్చి రక్షింపు"మని పలికెను. రంతిదేవుఁడు కొంచెమయిన విచారింపక భగవంతుఁడు తన చిత్తము నీవిధముగాఁ బరీక్షించుచుండెఁ గాఁబోలు ననితలంచి వానింగాంచి "నాయొద్ద మిగుల మధురములయిన జలములే యున్నవి. తనకులేకపోయినను నితరులకుఁ బెట్టిన వారిజన్మమే జన్మము. అట్లొనర్చిన వారికిఁ బరమేశ్వరుఁడు సర్వశుభం బులఁగూర్చు" ననిపలికి తనయొద్దనున్న జలములు వానికిఁబోసి దప్పిఁదీర్చెను. తిర్మిమాస్తు లాతని భక్తికిని ధైర్యమునకును సంత సించి పరీక్షనున్నులై "రంతిదేవా! నీ యుదారగుణమునకు మేమెంత యు సంతసించితిమి. నీచిత్తమును బరిశోధించుటకే మేమట్టి రూపంబులవచ్చి నిన్నర్థించితిమి. భక్తాగ్రగణ్యుఁడవగు నీకు

శుభంబులు గలుగుఁగాక" యనిపలికి యాతనికి వరములిచ్చి యంతర్ధానులయిరి. రంతిదేవుఁడు హరింగూర్చి వెక్కిండ్లు తపంబొనర్చి, తుదకా దేవదేవుని యనుగ్రహమున ముక్తిని బొందెను.

---

5. అకూరుఁడు.

ఉ. ఎట్టితపంబు సేయుఁబడె ♦ నెట్టి చరిత్రము లబ్ధమయ్యెనో
యెట్టిధనంబు లర్హులకు ♦ నీఁబడెనో తొలిజామునందు నా
యట్టివివేకహీనునకు ♦ నాదిమునీంద్రులు యోగదృష్టులం
బట్టఁగలేనియీశ్వరుని ♦ బ్రహ్మమయుం హరిఁజూడఁగల్గెడిన్॥

అకూరుఁడు కృష్ణునకుఁ బరమభక్తుఁడు. ఈతఁడు బాల్యమునుండియు సద్గుణములుగలిగి యొప్పుచుండెను. కాని యీతఁడు మధురాపురంబున లోకకంటకుఁడయిన కంసుని సేవయం దుండెనుఁ గంసుఁడు మహాక్రూరచిత్తుఁడు. బలరామ కృష్ణులకు మేనమామ. అకూరుఁడు కంసుని సేవయందుండె ననుమాటయేగాని యెన్నఁడును క్రూరకృత్యములుగాని, యధర్మకార్యములుగాని యాచరించి యెఱుఁగఁడు. కంసుఁడుగూడ నీతని విమలవర్తన మెఱింగియున్నవాఁడగుటచే దుష్టకార్యములు సేయుటయం దెప్పుడును నియమింపకయుండెను. ధర్మము

సత్యము, గురుజనసేవ, మొదలగు సద్గుణము లక్రూరుని కుగ్గుపాలతోఁ బెట్టఁబడినవి.

గోకులంబున నున్న బలరామ కృష్ణులవలనఁ దనకు గీడు మూడు నని తలంచి, ధనుర్యాగ మను నెపమున వారిని మధురకుఁ దోడితెమ్మని కంసుఁ డక్రూరుని నియమించెను. కంసుఁడు దుర్బుద్ధిఁబూనియే రామకృష్ణులను రేపు దన్నుఁ బంచుచుండె నని యెఱుంగును. కాని నృపాలుని యాజ్ఞ కాతఁడు వ్యతిరేకముగా వర్తించువాఁడు కాఁడు. బృందావనమునకుఁ బొమ్మని తన కాజ్ఞనొసంగిన కంసునిఁ జూచి యక్రూరుఁడు "మహారాజా! నీయానతి శిరంబునఁ దాల్చి బృందావనమున కరిగి బలరామకృష్ణుల నిటకుఁ దోడ్కొనివచ్చెదను. దైవ మెూగ మెట్లున్నదో యట్లగు"నని పలికి రథంబెక్కి బయలు దేరెను. మార్గమం దాతఁడు కంసుఁడు బలరామకృష్ణులకు హానిఁగూర్పఁదలఁచిన విషయమును గూర్చి పరిపరివిధముల యోచించెను. భగవత్స్వరూపులగు వసుదేవాత్మజులఁ జూడఁ బోవుచుంటి నని సంతోషించెను. అతఁడు తన చిత్తమున "నేను పూర్వభవమున నెంతయో సుకృతముఁ జేసికొని యుంటిని. అందుచేతనే పరమ నిష్ఠాగరిష్ఠులై, యరణ్యంబుల యందుండి ఘోరతపముఁ జేయు యోగీంద్రుల కయినను దుర్లభుండయిన కృష్ణునిఁ జూడఁబోవుచుంటిని. ఎవ్వనిపాదంబు లాశ్రయించి భక్తులు భయంకర సంసారవార్ధిఁ దరించు

చుందురో, యట్టిశ్రీహరియగు వాసుదేవుని వైరముచేతఁ దన కడకుఁ దోడ్కొనిరమ్మని కంసుఁడు నన్ను నియమించినాఁడు. కాని నాచిత్తమున్మాత్తు మనేక సంశయము లందుచున్నది. దురాత్ముఁడగు కంసుని పంపునఁగదా నేను పోవుచుంటిని. ఆతని పంపున నీతఁ డరుదుంచె నని నన్నాగ్రహించునో? లేక దయఁబూని యాదరించునో, ఇంతకును నా పుణ్యమెట్లుండునో" యని తలంచుచు సాయంసమయమునకు బృందావనమునకుఁ జేరెను. ధేనువులు తమ వత్సములతో గృహము లకు మరలిపోవుచుఁ జేయు నంబారవములు, అటు నిటు పరు గెత్తు గోవ్రజను మరలించు గోపాలకుల కేకలు మొదలగునవి చూచి యానందమందుచు నక్రూరుఁడు నందుని గృహమును సమీపించి రథము దిగి లోపలికేగెను.

అప్పుడు బలరామకృష్ణులందే యుండిరి. అక్రూరుఁ డా మహాత్ములంగాంచి భక్తిపూర్వకముగ నమస్కరించెను. వా రతనిని బెక్కువిధంబుల గారవించి కుశలప్రశ్నంబులఁ జేసిరి. భోజనానంతరమునఁ గృష్ణుఁడక్రూరుని రాకకుఁ గారణం బడి గెను. "మీమేనమామయగు కంసుఁడు ధనుర్యాగముసేయఁ బూని మిమ్ములఁ దోడ్కొని రమ్మని ననుఁ బంపెను" అని యాతఁడు బలికెను. కంసుఁడు తమ్మేవిధముగానయిన హిం సించుటకే యీ ధనుర్యాగము దలపెట్టి యక్రూరునిఁ బంపె నని కృష్ణునకుఁ దెలియును. కాని లోకరక్షకుఁడగు నాతనికిఁ

గంసునివలన భయమేమియున్నది? కంసునకు వినాశకాలము సమీపించుటచేతనే తన్నుఁబిలువఁబంచినాఁడని వానుదేవుఁడు మనంబునఁ దలఁచి నందాదులంజూచి యిట్లుపలికెను. "ధనుర్యాగ మహోత్సవము దిలకించుటకుఁ గంసుఁడు నన్నురమ్మని యీ యక్రూరునిచేఁ వార్తఁ బంపినాఁడు. ఆతఁడు మనకుఁ బ్రభువగుటచేఁ గానుకఁగా నిచ్చుటకు నెయ్యి, పాలు మొదలగునవి సిద్ధముఁ జేసికొని, మధురకుఁ బ్రయాణము సాగింపుఁడు." కృష్ణునియానతి ననుసరించి నందాదులా మఱునాఁడు మధురకుఁ బ్రయాణమైరి. బలరామకృష్ణులక్రూరునిరథమునెక్కిరి. మధ్యాహ్న సమయమునకు రథము కాళిందీ నదీతీరమునుజేరెను. బలరామకృష్ణులు రథము నచ్చట నాపి, దాహముదీర్చుకొనివచ్చి మరల రథముపై నాసీనులయిరి. అనంతరమక్రూరుఁడుగూడ జలములు ద్రాగివచ్చుటకు నదిలోనికిఁ బోయెను. ఆతఁడు జలంబులను ద్రాగుచుండఁగా నందు బలరామకృష్ణులాతనికిఁ గనుపించిరి. అందులకాతఁడద్భుతమునంది తనదృష్టి రథముపైనిలిపి చూచెను. వారు రథముమీఁదనే యుండిరి. అక్రూరుఁడు కృష్ణునిమహిమ కత్యద్భుతమునంది, యద్దేవదేవు ననేకవిధముల స్తుతించి రథమెక్కెను. కృష్ణుఁడు మధురకేఁగి కంసుని వధించెను. నాటినుండియు నక్రూరుఁడు కృష్ణుని గొలుచుండెను.

ద్వారకాపురమున సత్రాజిత్తను నతఁడు తనపుత్రిక యగు సత్యభామను గృష్ణున కొసంగెనని క్రోధము వహించి

శతధన్వుఁడెట్లయిన సత్రాజిత్తునకు హానిగూర్చు సమయము నకై వేచియుండెను. ఇట్లుండ బలరామకృష్ణు లొకప్పుడు హస్తినాపురమున కేగిరి. ఇదియే సమయ మని తలంచి శతధన్వుఁడు సత్రాజిత్తునుఁజంపి యాతనియొద్దనున్న మణి నపహరించి, కృతవర్మయను వానిఁజేరి, కృష్ణునితో యుద్ధము సేయుటకుఁ దనకుసహాయము గమ్మని యడిగెను. కృతవర్మ యందులకు సమ్మతింపలేదు. అంతట నాతఁ డక్రూరునడిగెను. పరమభక్తాగ్రేసరుఁడగు నక్రూరుఁడు హరితోఁ గయ్యముసేయుటకు సమ్మతించునా? అతఁడు శతధన్వునిని విలోకించి యిట్లు పలికెను. "నీవెంత యవివేకి వయితివి! వాసుదేవుని నెవ్వనిగా భావించితివి? సృష్టిస్థితిలయకారణుండగు శ్రీమన్నారాయణునిగా నెఱుఁగుము. ధరాభారము బాపఁదలంచి శ్రీహరియే కృష్ణరూపమున యాదవకుల క్షీరజలధి పూర్ణశశాకరుఁడై జనించినాఁడు. అట్టి మహానీయుని నేను భజింతును, సేవింతును. ఆతనిపాదములకు మ్రొక్కుదును." ఇఁక శతధన్వున కేమియు మార్గము దోఁచలేదు. కృష్ణుఁడు హస్తినాపురమునుండి వచ్చి శతధన్వునివలన సత్రాజిత్తు వధింపఁబడెనని విని యాతని యంతమూ జూచితీరును. ఈ విషయమును గూర్చి శతధన్వుఁడు భయంబంది, తాను సత్రాజిత్తును జంపి, కైకొన్న మణి నక్రూరునియొద్ద దాచి, ద్వారకానగరము విడిచియెచ్చటికో పాఱిపోయెను.

సత్యభామ హస్తినాపురమునకేగి శతధన్వుఁడు తన తండ్రింజంపి మణి నపహరించి యెటకో పాఱిపోయి నాఁడని కృష్ణున కెఱిఁగించి దుఃఖించెను. కృష్ణుఁడామె నూరడించి, చక్రిధారియై రథంబెక్కి బయలుదేరి శతధన్వు నన్వేషించుచుఁ బోయి యొకచోట వానింగాంచి, చక్రమున వాని శిరముఁ ద్రుంచెను. కాని వానిదగ్గఱ మణిమాత్రము లేదు శతధన్వుఁడు హరిచేఁ గూలుట విని తనకడ మణియున్న కారణమున భయమంది, యక్రూరుఁడు ద్వారక విడిచి చనెను. అక్రూరుఁడు పురము విడిచిననాటనుండియు క్షామము సంభవించెను. పెక్కు లుత్పాతములు దోచెను. ఇంచులకుఁ గారణమేమై యుండునని కృష్ణుఁడు పెద్దలతోఁ యోజింప వారిట్లనిరి. "నందనందనా! పూర్వము వారణాసిపురమున క్షామము సంభవించెను. అప్పుడు తన్నగరాధీశుఁడక్రూరుని తండ్రి యగు శ్వఫల్కునిఁ గొనిపోయి తన తనూజాత నాతని కొసంగి పరిణయము గావించెను. శ్వల్కుఁడు వారణాసి ప్రవేశించిన యంత వర్షములు గుఱిసెను. పుడమి సమృద్ధసస్యసమృద్ధయై యొప్పెను. కఱవు నశించెను. మన యక్రూరుఁడు గూడ తండ్రియంతటివాఁడు. అక్రూరుఁడు మనపురమువిడిచి యరిగిన నాఁటనుండియు ఘన కిట్టిది సంభవించినది. కావున నీవెట్లయిన నాతని రావింపుము." కృష్ణుఁడు వారిమాటలు విని యూహణమునసే చారులను బంపి యక్రూరుని ద్వారకానగరమునకు రావించి గౌరవించెను. అనంతరము కృష్ణుఁడక్రూరునిఁ

జూచి నెమ్మదిగా ''అకూర్రా! శతధన్వుడు నీయొద్ద మణి దాచినాడని నేను వినియుంటిని. ఇందలి నిజము నెఱుంగక దానిని నేనే యపహరించి యసత్సము బలుకుచుంటి నని మా యాగ్రజుడు తలంచుచున్నాడు. కావున మాయన్న సందేహముబాపి యమ్మణిని నీవే యుంచుకొనుము'' అని పలికెను. అకూర్రుడు జరిగిన వృత్తాంతమంతయు కృష్ణున కెఱిగించి తనయొద్దనున్న మణి హరికిసమర్పించి ద్వారకయం దుండెను. అకూర్రుడు ద్వారకఁ బ్రవేశింపఁగనే క్షామ మడంగెను. నాఁటనుండియు నకూర్రుడు కృష్ణుని విడువక సేవించుచు నాతని యనుగ్రహమునకుఁ బాత్రుఁడై భక్తు లలో ముఖ్యుఁ డయ్యెను.

6. నృగుమహారాజు.

''ఆ॥ కృష్ణ వాసుదేవ ♦ కేశవ పరమాత్మ
యపరిమేయ వరద ♦ హరి ముకుంద
నిన్నుఁ జూడఁ గంటి ♦ నీకృపఁ గనుగొంటి
నఖిలసౌఖ్యపదవు ♦ లందఁ గంటి.

పూర్వము ఇక్ష్వాకునకుఁ దనూజుఁడగు నృగుఁడను నొక రాజు కలఁడు. ఆతఁడు ధర్మసంధుఁడై రాజ్యపరిపాలనము సేయుచు ననేక యాగములనుజేసి, వసుధామరకోటి కనేక

విధములయిన దానంబుల నొనర్చి యధిక విఖ్యాతి నందెను. ఆతఁడు భూసురులకు దానముగ నిచ్చిన గోవులను గణుతించుట కెవ్వరును శక్తులుగారు. ఆతఁడు వాపీ కూప తటాక వనము లనేకములు నిర్మాణము జేయించెను. ఇట్లుండ నొక్కనాఁడు కశ్యపుఁడను బ్రాహ్మణున కొకగోవును దానముగ నిచ్చెను. ఆగోవు తప్పినచ్చి రాజేందునిగోవులమందలోఁ జేరెను. నృగుఁ డాసంగతి తెలియక యాగోవును మరల నింకొక భూసురునకు దానముగ నిచ్చెను. ఈవిప్రుఁ డాగోవును దనగృహమునకుఁ దీసికొని పోవుచుండగా, మొదట దానముఁ గొన్న కశ్యపుఁడు వచ్చి 'యాతనిం గాంచి నాగోవును నీ వేల తీసికొని పోవుచుంటివి?' అని రోషముతోఁ బలికెను. 'మహారాజు నాకు దీనిని దానముగా నిచ్చె' నని యా బ్రాహ్మణుఁడు ప్రత్యుత్తర మిచ్చెను. ఆయిరువురు బ్రాహ్మణులును దాని విషయమై ఘోరముగఁ గలహించి తుదకు నృగునికడకుఁ బోయిరి. కశ్యపుఁడు రాజుం జూచి యిట్లు పలికెను. "రాజేందా! సకలధర్మములను గాపాడుచున్న నీవు నేఁడు ధర్మముఁ దప్పి చరించితివేల? నాకు దానమిచ్చిన యావు నీమందలోఁ దప్పివచ్చి కలియుగాక! దానిని మరల నీ బ్రాహ్మణున కేమని దానమిచ్చితివి? ఇట్టివాని నేమందును?" అని పలికిన విని నృపాలుఁ డాతనిం గాంచి వినయముతో "భూసురోత్తమా! నన్ను మన్నింపుము. నే నీ విషయ మెఱుంగక యపరాధముఁ గావించితిని. నేను నరకకూపంబునఁ బడకుండ

రక్షింపుము. దీనికి బదులుగా నీ కొక లక్ష గోవుల నొసంగెద" ననెను. కశ్యపుఁ డందులకు సమ్మతింపలేదు. నాకుఁ దొలుత నిచ్చిన గోవునే యొసంగ వలయు నని గట్టిగాఁ జెప్పెను. అంతట నృగుఁడు రెండవ బ్రాహ్మణునిఁ బ్రార్థించెను. ఆతఁడును సమ్మతింపలేదు. కశ్యపుం డాగ్రహముతో వెడలి పోయెను. రెండవ బ్రాహ్మణుఁడు తన కిచ్చిన గోవును దీసికొని పోయెను.

కొన్నాళ్ళకు నృగుఁడు మరణించెను. యమకింకరులు వానిం గొనిపోయి దండధరునిముందుఁ బెట్టిరి. ఆతఁడు నృగునిఁ జూచి,

"మ॥ మనుజేంద్రోత్తమ! వంశపావన జగ
న్మాన్యక్రియాచార నీ
ఘనదానక్రతు ధర్మముల్ త్రిభువన
ఖ్యాతంబులై చెల్లెడిన్
మును దుష్కర్మఫలంబు నొంది పిడపం
బున్వానుబంధంబులై
చనుసౌఖ్యంబులఁ బొందు పద్మజుని యా
జ్ఞం దోర్వఁగా వచ్చునే."

అని పలికి భూమింబడఁ దోర్యించెను.

అట్లు నేలకుఁ దోర్యఁబడిన యానృపాలుఁడు ఊసర వెల్లి రూపమును గైకొని ద్వారకాపుర ప్రాంతమున నొకజల రహిత కూపమునఁ బడియుండెను. ఇట్లుండఁ గొన్నాళ్ళ కా కూపము దరికి శ్రీకృష్ణునిపుత్రులగు ప్రద్యుమ్నాదులు వచ్చి

యా యూసరవెల్లిం గాంచి కొండవలెనున్న దానిరూపమున కచ్చెరువుఁబొంది దాని నందుండి వెడలించుటకుఁ బాశంబులఁ గట్టి లాగిరి. కాని యది కదలలేదు. అప్పుడు వారు కృష్ణుని సన్నిధికిఁ బోయి యావృత్తాంతము నెఱింగించిరి. వాసుదేవుఁడయ్యెడ కరుదెంచి, యూసరవెల్లిం గాంచి, మొకతృణముఁ జేదాని నీవలకు వెడలించెను. వెంటనే యా యూసరవెల్లి నృగుఁడై నిలిచి కృష్ణునకు నమస్కరించి "దేవా! నీయనుగ్రహము వలన నాదుస్థితిఁ బాసి పూర్వరూపముఁ గాంచితిని. నన్ను నీ భక్తునిగా నేలి నిరంతరము నాహృదయపద్మమున నుండుము" అని వలికి భగవదనుగ్రహమున దివ్యవిమాన మెక్కి దివంబున కరిగెను.

7. భీష్ముడు.

"సీ. కుప్పించి యెగసినఁ ♦ గుండలంబులకాంతి
గగనభాగంబెల్లఁ ♦ గప్పికొనఁగ
నుతికిన నోర్వక ♦ యుదరంబులోనున్న
జగములవ్రేగున ♦ జగతిగదలఁ
జక్రింబుఁ జేపట్టి ♦ చనుదెంచురయమున
బైనున్న పచ్చని ♦ పటము జాఱ

నమ్మితి నాలావు ♦ నగుబాటు సేయకు
మన్నింపు మని కోడి ♦ మరలఁ దిగువ
తే॥ గరికి లంఘించు సింహంబు♦కరణి మెఱసి
నేఁడు భీష్ముని జంపుదు ♦ సిన్నఁ గాతు
విడువు మర్జున యనుచు మ♦ద్విశిఖవృష్టిఁ
దెరలి చనుదెంచు దేవుండు ♦ దిక్కు నాకు."

భీష్ముని పితృభక్తి యనుపమానమైనది. పితృవాక్యపరిపాలనార్థము రాముఁడు నిజరాజ్యసంపదలను విడిచి భార్యతో నడవులకుఁ బోయెను. భీష్ముఁడు తండ్రికొఱకు వివాహమునే మానెను. ఈ భీష్ముఁడు వసిష్ఠునిశాపనశమున గంగయందు హస్తినాపురాధీశుఁడగు శంతనునృపాలునకు జనించినాఁడు. ఈతఁడు పరశురాముని యొద్ద సమస్తవిద్యలను నభ్యసించి మహాబలపరాక్రమవంతుఁడై యొప్పుచుండెను. యువరాజపదవియందున్న యీతని శౌర్యమును జూచి రాజు లెల్లరును భీతిఁ బొందుచుండిరి. శంతనుఁడును గుమారుని శౌర్యపరాక్రమముల కచ్చెరువు బొందుచుండెను. యీవనవయస్కుండైన భీష్ముఁడు రాజకార్యములయందుఁ బాల్గొనుచుఁ దండ్రికి విశ్రమము శ్రమలేకుండ హస్తినాపుర సామ్రాజ్యరథమును జక్కఁగా నడుపుచుండెను.

ఇట్లుండ నొక్కనాఁడు శంతనుఁడు మృగయావ్యాజంబున యమునాతీరంబున కరిగి యచ్చట నోడ నడుపు

చున్న దాశరాజు పుత్రుడగు మత్స్యగంధిని దిలకించి, తత్సౌం దర్యమున కద్భుతమంది, మోహితుడై యామెతండ్రికడ కరిగి, యామెను దన కిచ్చి వివాహము సేయు మని కోరెను. అందులకు దాశరాజు శంతనునిఁజూచి "విశ్వంభరాకళత్రా! నీయట్టివానికిఁ దనూజ నిచ్చుట నాకు సుకృతమే. నేను ధన్యుఁడ నగుదును. కాని నాకుమాత్రి మొకయభీష్టము కలదు. నీ వీ కన్నియను ధర్మపత్నిగా గ్రహింపఁ దలఁచినవాడవేని, యీమెయం దుదయించు కుమారుని రాజుగాఁ జేయుదు నని వాగ్దాన మిమ్ము. నీయభీష్టము ననుసరించెద "నని పలికెను. దాశరాజు కోరికదీర్చుటకు శంతనుఁ డెట్లు సమ్మతించును? యువరాజపదవియం దున్న గాంగేయుఁడు కలఁడు కదా! అతనిం దలఁచి శంతనుఁ డేమియుఁ బ్రత్యుత్తర మీయజాలక "ఈవరము దప్ప మఱియొండు కోరు కొనుము" అనెను. దాశరాజందులకు సమ్మతింపలేదు. శంతనుఁడు విగతమనోరథుఁడై నిజపురమునకు మరలివచ్చెను. అతఁడు నగరమును జేరె ననుమాటయేగాని, సత్యవతియందు గలిగిన మోహముచే నిదాహారములకు దూరుఁడయ్యెను. రాజకార్యములన్నియు మఱచెను. నానాటి కృశుడు శుష్కించుచుండెను. ఎప్పుడును మత్స్యగంధి విషయమైన చింతలో మునిఁగియుండెను. రాజేంద్రుని డీసితియం దుండుటకుఁ గారణ మెఱుంగక మంత్రులెల్లరును నానేకవిధములఁ దలఁచుచుండిరి. తండ్రిదుస్థితిఁజూచి గాంగేయుఁడు నెమ్మదిగా నాతనిం జేరి

యిట్లుపలికెను. "జనకా ! నీవు వేటకుఁబోయి వచ్చిననాఁటనుండియు ధీర్ఘచింతలో మునింగి యుంటివి. ఇందులకుఁ గారణము నా కావంతయుఁ దోఁచకయున్నది. సామంతరాజులెల్లరును నీకు విధేయులై యుండిరి. ప్రజలు సుఖముగా నుండిరి. ఇట్టియెడ నీచింతకుఁ గారణమేమి?" యని యడిగెను. శంతనుఁడు కుమారునిపలుకులు విని యిట్లు చెప్పెను. "పుత్రీ! ఏకపుత్రుఁడునుఁ ననపత్యుఁడును నొక్కఁటే విధమని శాస్త్రములయందుఁ జెప్పబడియున్నది. నీవు మహాపరాక్రమవంతుఁడవు. అతిసాహసుఁడవు. రణకోవిదుఁడవు. నీయునికి నమ్మరాదు. అందుచే వివాహమాడి యింకను దనయులఁ బడయవలయునని కోరికయున్నది."

భీష్ముఁడు తండ్రిమాటలు విని మంత్రిపురోహిత బృందముతో యోజించి యారాజేందుని చిత్తము సత్యవతియందు లగ్నమైయుండుట గ్రహించి, దాశరాజుకడ కేగి 'సీతనూజయగు సత్యవతిని మాతండ్రి కొనంగి పరిణయముఁ గావింపు' మని కోరెను. అప్పలుకులు విని దాశరాజు గాంగేయుని విలోకించి "గాంగేయా! నిన్ను జనకార్థమై కన్యార్థివై వచ్చితివి. నీపితృభక్తి నే నెంతయు సంతసించితిని. నేను ధన్యుఁడనైతిని. నీరాకచే నీపర్జేశమంతయుఁ బావనమయినది. నాకు మీవంటివారిసంబంధము వడయుట దుస్తరము. కాని యిందు సాపత్న్యదోషం బొకటియున్నది. అయ్యది నీచేత నివారింప

ఱడయువలయును. నీవలిగితివేని హరివారలయిన నోర్వఁజా-



భీష్ముని శపథము.

లరు"అని పలికెను. దాశరాజుపలుకులయందు భావమును గాం
చేయుఁడు గ్రహించి "దాశరాజా! నీ విందులకు సందేహ మంద
వలదు. మాతండ్రికొఱకు నేను శపథముఁ దాల్చుచున్నాఁడ.
నీ తనూజ యగు సత్యవతియందు జనించిన కుమారుఁడే హ స్తి
నాపురసామ్రాజ్యలక్ష్మీకిభర్త కాఁగలఁడు. అతఁడే కారవకుల
పతికారణుఁడగు నని పలికెను. ఈమాటలతో దాశరాజు తృప్తి
నందక భీష్ముని జూచి మరల నిట్లనెను. "భాగీరథీకుమారా!
నీవు సమస్త ధర్మసంవేదివికావున నిట్లు పలికితివి. నీవు చేసిన
శపథమునకు భంగము సేయవు. కాని నా కొకవిషయమున
సందియము వొడముచున్నది. నీ కుదయించు కుమారులిందు
లకు సైరించి యుందురా?" యనిన, నచ్చటివారెల్ల వినుచుండ
భీష్ముఁడు "ఇదిగో! నేను బ్రహ్మచర్యవ్రతము స్వీకరించితిని.
ఇఁక నే నాజీవయాత్రి వెడలఁదీసెద" నని ప్రతిన దాల్చెను. ఇట్టి
ఘోరమైన ప్రతిజ్ఞచే దాశరాజు నొప్పించి, భీష్ముఁడు సత్య
వతిని దనతండ్రికి వివాహముఁ జేయించెను. తనకొఱకు బ్రహ్మ
చర్యవ్రతముఁ బూనిన కుమారునిభక్తికి సంతసించి శంతనుఁ
డాతనికి స్వచ్ఛందమరణము వరముగాఁ బ్రసాదించెను. ఆహా!
భీష్ముని పితృభక్తి వర్ణనీయముగదా! సమస్త భాగ్య భోగ్యం
బుల కాటపట్టయిన రాజ్యమును, నైహికసుఖముల కాల
వాలమయిన వివాహమును బరిత్యజించి, తన యశోడిండి
మము దశదిగ్భాగముల మ్రోగునట్లు చేసెను గదా!

సత్యవతియందు శంతనునకుఁ జిత్రరథ; విచిత్రవీర్య
లను నిరువురు కుమారులు జనించిరి. వీ రిరువురును యు క్త

వయస్కులు గాకపూర్వమే శంతనుడు మరణించెను. భీష్ముడు వారిని బెంచి పెద్దవారిగఁ జేసెను. చిత్రరథుడు వివాహము గాకపూర్వమే మృతినొందెను. భీష్ముడు కాశీ రాజపుత్రికలగు నంబి కాంబాలికలను దెచ్చి విచిత్రవీర్యునకు వివాహముఁ జేసెను. ఈవిచిత్రవీర్యునిసంతానమే ధృతరాష్ట్ర పాండురాజులు. ధృతరాష్ట్రుఁడు యుక్తవయస్కుఁడై నంతనే భీష్ముఁడాతనిని రాజుగాఁ జేసెను. మహాబలపరాక్రమవంతుఁడైన పాండురాజు రాజ్యమును సర్వవిధముల రక్షించుచుండెను. ధర్మ భీమార్జున నకుల సహదేవులను నేవుర పుత్రులం బడసి పాండురాజు స్వర్గస్థుఁడయ్యెను. ధృతరాష్ట్రునకు దుర్యోధన దుశ్శాసనాదు లను నూర్వురుపుత్రులు జనించిరి.

—♦ భారత యుద్ధము ♦—

రాజ్యభాగమునుగూర్చి కౌరవపాండవులకు ఘోర యుద్ధము పొసఁగెను. ఇందు భీష్ముఁడు కౌరవపక్షమున నుండెను. అట్లున్నను నాతఁడు ధర్మమునందే బుద్ధి నిలిపియుండెను. రణమున నాతఁడు పెక్కండ్రియోధుల నుక్కడగించెను. ఒకనాఁటి యుద్ధమునే నీతఁడు పూర్తిగ శౌర్యంబున విజృంభించి పాండవసైన్యములను జీకాకుపఱచుచుండెను. అట్టిసమయమున నాతని నెవ్వరును మార్కొనుటకు శక్తులుగాకయుండిరి. అర్జునుఁడుగూడ భయమందెను. అప్పుడు కృష్ణుఁడర్జునునకు దోధికముఁ గలిగించుటకు, దాను రణమునఁ జక్రముఁ బట్టనని

ప్రతిజ్ఞ చేసియున్నను, గోపోదేశికియై చక్రముఁ బట్టి "నేఁడు భీష్ముని దెగటార్చెద" నని పలుకుచు రథము నుండి నేలకు లంఘించెను. భీష్ముఁడు డుందులకు భయ మందలేదు. ఆతనికిఁ గృష్ణునియుం దద్వితీయమైన భక్తి కలదు. భీష్ముఁడు కృష్ణునిసంరంభమును జూచి నిర్మలమైన భక్తినిఁ బ్రకటించుచుఁ గరంబులు మోడ్చి యిట్లు పలికెను. "కృష్ణా! చక్రము ధరింప నని ప్రతిజ్ఞ చేసి దానికిప్పుడు భంగ మొనర్చి చక్రముఁ బట్టినంతమాత్రమున నేను భయమందను. కేశవా! అశాశ్వతమగు నీతనువున కాశించువాఁడఁ గాను. నీవు నాతోఁ గయ్యమునేయఁ దలఁచుట నా పూర్వపుణ్య మని భావింతును. నందనందనా! నేఁడు నాతల్లియగు గంగా మహాదేవి వీరమాత యగును. పరశురాముఁ డిచ్చిన శరవిద్య పావనం బగును. ముకుందా! సంశయింపక నన్ను మారొక్కని భవదీయచక్రమున నా కంఠమును ఖండించి ముక్తి నొసంగుము." భీష్ముని పలుకులు విని కృష్ణుఁడు ముందున కడుగు వేయలేకపోయెను. ఇదియంతయు నర్జునుని రణమునకుఁ బ్రోత్సాహపఱచుటకే కదా!

—♦ నిర్యాణము ♦—

యుద్ధమున నీ భీష్ముఁడనేకవీరుల సంహరించి, తుద కర్జునునిచేతిలోఁ గూలెను. ఈతఁడు తండ్రియిచ్చినవరప్రభావ మున శుభదినము వచ్చువఱకును శరీరమునఁ బ్రాణములు

చాల్చి, యంపశయ్య నుండి కృష్ణుని యనుమతిని ధర్మజునకనేక నీతులు దెలిపి, యేకాదశీదినంబున దేహము విడిచెను. ఈతడు స్వర్గస్థుడైనదిన ముత్తిపావనమై "భీష్మైకాద" యని యొప్పుచున్నది. పితృభక్తి, రాజభక్తి, దైవభక్తి మున్నగు నవి యీ మహానీయుని చరితమువలన మనము గమనింప వలసిన ముఖ్యవిషయంబులు గదా!

---

8. పరీక్షిత్తుడు.

పరీక్షిత్తుడుత్తర యను కాంతయందభిమన్యునకు జనించినవాడు. పాండవ్రపౌత్రునికి హస్తినాపుర రాజ్యాభిషేకముం గావించి మహాప్రస్థానమున కరగిరి. ఈతడు ధర్మము తప్పక మహాభాగవతశేఖరుండై రాజ్యపాలనము సేయుచు, నిరావతి యను కాంతం బెండ్లియాడి జనమేజయుఁడు మొదలగు కొడుకుల నల్వుర్ బడసి, కృపాచార్యుని గురుత్వంబున గంగాతీరంబున ననేకయాగములఁ జేసి, దిగ్విజయార్థము బయలు దేరెను. అట్టిసమయమున గంగాతీరమున నొక్కపృథ్వీదేశమున వృషభరూపమున నున్న ధర్మదేవుఁడును, గోరూపమున నున్న ధాత్రియుఁ 'గృష్ణుఁడు ప్రపంచము విడిచి చనిన కారణమున నధర్మములు హెచ్చుచుండె' నని సంభాషించు కొనుచుండిరి. పరీక్షిత్తుడు వారిని సమీపించి యా సంభాషణము వినుచుండ రాజలక్షణ ముద్రితుండైన యొకఁడు కడురయమున వచ్చి, యా ధేను వృషభముల నిర్దయుఁడై తన్నఁ దొడంగెను. పరీక్షి

తుఁడు వానిం జూచి యాగగృహాయత్తచిత్తుఁడై యొరనుండి కరవాలముఁ దీసి సమీపించి "ఈధేను వృషభములు నీ కేమి యపకారముఁ జేసినవి? వీనిం దన్నుటకుఁ గారణమేమి? మమ్మ జబల పరిరక్షితమైన భూమియం దధర్మములు జరుగఁగూడ దను సంగతి నీకుఁ దెలియదు కాఁబోలు! నీ వెవ్వఁడవు? నిన్ను శాసించెదను." అని పలికి వెండియు ధేనువృషభంబుల ననేకవిధంబుల నోదార్చెను. అడిదంబు బెడిదంబుగ జడిపించిన యభిమన్యనందనునిఁ జూచి కలిపురుషుఁడు గడగడ వడఁక దొడంగెను. నృపాలుఁడు వానిం గాంచి "అర్జునుపౌత్రుండగు నీతఁడు భయమందినవారిని జంపఁడు. నీవు పాపచరితుఁడవు. మదీయ బాహుపాలితంబయిన పరిదేశంబుల నుండఁదగవు. ప్రాణివధ, స్త్రీ, ద్యూత, పానంబు లను నాలుగుస్థలముల యందును, నసత్యమద కామ హింసా వైరంబు లను పంచస్థానంబుల యందును నీ వుండు" మని చెప్పి వానిని బంపివేసి, ధర్మదేవునకును భూదేవికిని సంతోషముఁ గలుగఁ జేసెను. ఇట్లు కలి నిగ్రహముఁ జేసి యారాజేంద్రుఁడు నిజపురమునకు వచ్చి సుఖముగా రాజ్యపరిపాలనము సేయుచుండెను.

—♦ శాపము ♦—

ఇట్లుండి యొక్కనాఁ డా భూరమణుఁడు మృగయావిహారమున కరణ్యమునకుఁ బోయి వేటాడి యలసి, దాహ పీడితుఁడై మార్గముఁ దప్పి చరించుచు నొక్కపరిదేశమునఁ గన్నులు మూసికొని తపమును జేసికొనుచున్న శమీకుఁ డను

మహర్షిని గాంచి, యాతనిని సమీపించెను. ఆతడు తపస్సునం
దుండుటచే రాజును జూడలేదు. 'నాకు దప్పి యగుచున్నది.
జలము లి'మ్మని గట్టిగా నడిగినను నృపాలుని మాటలు మునీం

పరీక్షిన్మహారాజు.

దుర్మిడు వినిపించుకొనలేదు. అమ్మునీందుర్మిడు నిమీలిత నేత్రుడై హరిధ్యానంబున నున్న సంగతిఁ దెలియలేక పరీక్షి త్తుఁడు తన మనంబున "అక్కటా! భూకళత్రుఁడ నగు నే నరు దేర నన్నుం గాంచి యీముని సంభాషింపక యున్నవాఁడు. దాహమైన నొసంగక యున్నవాఁడు. ఋషియగు వీని కింత గర్వమా?" యని తలంచి, యలుక వహించి, యచ్చటనున్న మృతసర్పమును వింటికొప్పునఁ దెచ్చి మునీందుర్మిసి మెడపై వైచి పురంబునకుఁ జనెను.

కొంతసేఁటి కచ్చటికి శమీకుని పుత్రుఁడగు శృంగి వచ్చి తండ్రిమెడపైనున్న సర్పశవమును జూచి భయమంది సమీపవర్తులగు శిష్యులచే నంతయు నెఱింగి, రోషంబున విజృంభించి మనంబున నించు కంతయు సంశయింపక వింటి కోపున మృత్యోరగంబును దెచ్చి నాతండ్రి మెడయందు వైచిన యా రాజేందుర్మిడు నేఁటి కేఁడవనాఁడు తక్షక ఫణీంద్ర విషానల హేతినంహతినిం జచ్చుగాక" యని శపించి, తండ్రిమెడయం దున్న మృతసర్పమును దీసి వేసెను. పిదప శమీకుఁడు సమాధిఁ జాలించి కన్నులు తెఱచి చూచి కుమారునివలన సమస్తమును విని మిగుల విచారించి యిట్లనెను. "కుమారా! ఆగ్రహముఁ బూని రాజేంద్రు నేల శపించితివి? అతఁడు ధర్మపరుఁడై రాజ్యమును బరిపాలించు చున్నాఁడు. ఆతఁ డవివేకముచే నాయెడల నట్టికార్యముఁ జేసి నందుల కీ వాగ్రహింపఁ దగునే? రాజు నశించినచో రాజ్య

యందుఁ జారచోరాసులు సంచరింతురు. వర్ణసంకరములు గలుగును. పరీక్షిత్తుఁడు సామాన్యుఁడు గాఁడు. పరమభాగవతుఁడు; భారతవంశమునఁ. అట్టివానికిఁ గీడుఁజేసి పాపము గట్టుకొంటివి" అని యనేకవిధంబుల నాడి యాశమీకుఁడు తద్వృత్తాంతము నరపాలున కెఱిఁగించెఁ బ్మని యొక్కశిష్యునిఁ బంపెను.

మునిశిష్యుఁడరిగి పరీక్షితునకు శృంగిశాపము నెఱిఁగించెను. భూపాలుఁడు మహాసుఖసాగరమున మునిఁగి "అక్కటా! ఏటికి వేఁట కేగితిని? దప్పిఁగొనిశమీకుని సన్నిధికరిగి గాఢసమాధియందున్న యాతనిగళంబున మృతోరగమేల వేసితిని? దైవయోగము నెవ్వరును దప్పింపఁ జాలరు. గోబ్రాహ్మణదేవతలకుఁ గీడొనర్చిన పాపము కట్టికుపకయుండునా?" యని విచారించి వైరాగ్యమనస్కుఁడై రాజ్యము విసర్జించి గంగాతీరంబున కేగి చిత్తంబు గోవిందపదారవిందంబుఁ గావించి ప్రాయోపవేశంబున నుండెను. అచ్చటికనేకమునీంద్రులు దెంచిరి. పరీక్షిత్తుఁడు వానికిఁ దనశాపమును గూర్చి యెఱిఁగించి, తనకు ముక్తిగలుగుమార్గంబుఁ జెప్పుఁడనిపలికిజనమేజయుండును తనకుమారునకు రాజ్యాభిషేకముఁ గావించెను. అంత మునీంద్రులందరిలో నుత్తముఁడగు శుకమహాముని యాతనిని విలోకించి,

"ఉ. ఏనుమృత్యుండనౌదుననియుంతభయంబుమనంబులోపలన్
మానుము సంభవంబుగల మానవకోటికిఁ జావునిత్యమా

గాన హరిందలంపు మిక ♦ గల్గదు జన్మము నీకు ధాతిపై
మానవనాథ! పొందెదవు♦మాధవలోకనివాససౌఖ్యముల్."

అని వచియించి, యాతనికి భగవత్కథలఁ జెప్పఁదొడఁగెను పరీక్షిత్తుఁడును మనంబున నన్యచింతలఁ బరివేశపెట్టక శ్రీహరిని దలంచుచుండెను.

అంత సప్తమదివసంబు వచ్చెను. విప్రశాపము ననుసరించి పరీక్షిద్ధార్థంబు తక్షకుఁడు బ్రాహ్మణవేషమున వచ్చుచుండెను. సర్పముచేఁ బరీక్షిత్తుఁడు మృతినందును గావున నాతనిని బరిదికించి ధనముగైకొనవలయు ననని కాశ్యపుఁడను మాంత్రికుఁడు గూడ వచ్చుచుండెను. ఇరువురును మార్గమధ్యమునఁ గలిసికొని తమతమ వృత్తాంతములఁ దెలిసికొనిరి. తక్షకుఁడు కాశ్యపునకు నపరిమితధనం బిచ్చి పరీక్షిన్నికటంబునకు రాకుండఁజేసి పంపి తాను పరీక్షిన్మహారాజు చెంతకుఁ జేరి యొక్కఫలం బిచ్చి చనెను. రాజేంద్రుండు దాని నాస్వాదించెను. వెంటనే యాఫలమునుండి యొకకీటము వెడలి, మహాకాయోదరమై పరీక్షితునిఁ గరచెను. అంతటఁ బరీక్షిత్తుఁడు సర్పవిషాగ్నిచే భస్మీభూతుఁడయ్యెను. ఈకథచే నెంతవారికి విధి యలంఘ్యమని, సత్సంగము మోక్షప్రదమని తెలియుచున్నది.

9. ధ్రువుడు.

హరిభక్తియనిన సామాన్యమైనది కాదు. అది మానవునకు విజ్ఞానము, సంపదలు, నిఖిలమంగళముల నొనఁగూర్చును. భయంకరమైన సంసారసాగరము దాఁటవలఁను నన్న హరిసేవ యను నావ దప్ప మఱియొకమార్గము లేదు. భక్తులను రక్షించుటకుఁ గంకణముఁ దాల్చిన శ్రీమన్నారాయణుని సేవించుటకు నందఱును నర్హులే. బాలుఁడు, వృద్ధుఁడు, కుంటి, గ్రుడ్డి యను భేదమును బాటింపఁ బనిలేదు.

పూర్వము ఉత్తానపాదుఁ డను నొక రాజేంద్రుఁడు కలఁడు. ఆతఁడు ధర్మసంపన్నుఁడై నిరంతరము బ్రజాసౌఖ్యమునే మనంబునఁ గోరుచు రాజ్యపరిపాలనము సేయుచుండెను. ఆతనికి సునీతి, సురుచి యను నిద్దఱు భార్యలు కలరు. ఆతఁడు సమస్తధర్మములును దెలిసినవాఁడైనను మోహమును మాత్రము జయింపలేకపోయెను. చిన్న భార్యయగు సురుచి యం దాతని కెక్కువ మోహము. సునీతికి ధ్రువుఁడును, సురుచికి నుత్తముఁడు ననఁ గుమారులు గలిగిరి. ఇక్కుమారులు దినదిన పరివర్ధమానులై తమ్మపాకరులచందంబునఁ బెఱుగుచుఁ దల్లిదండ్రులకుఁ దమ బాల్యక్రీడలచే సంతోషమును గలుగఁ జేయుచుండిరి.

ఉత్తానపాదుఁడు రెండభార్యయుం దెక్కుఁవ యను రాగముఁ గలిగి యున్నవాఁ డగుటచే నెప్పుడు నాస్థమందిర మందే యుండును. ఇట్లుండ నొకదినమున సురుచి గృహాం బున నుత్తానపాదుఁ డుత్తముని దన యంకపీఠము నఁ గూర్చుండఁ బెట్టికొని ముద్దులాడు చుండెను. ఆసమయమున నచ్చటికి ధ్రువుఁడు వచ్చి, యుత్తముఁడు తండ్రి తొడపైఁ గూర్చుండుటఁజూచి, తానుగూడ నట్లుండుటకు సంతోష ముతోఁ దండ్రిని సహూపించెను. ఉత్తానపాదుని పక్కఁ నిలిచి యున్న సురుచి ధ్రువుని సంభ్రమము నెఱింగి, యడ్డము వచ్చి యక్కుఁమారు నీవలకు లాగి "ధ్రువుఁడా! నీవు తొందరపడ వలదు. నీ సంభ్రమమునకుఁ గారణము నేను గ్రహించితిని. ఇట్టి సంతోషమును పొందుటవలనఁ బ్రయోజనము లేదు. నీవు తండ్రియంకపీఠము నెక్కుఁపుణ్యమును నోచుకొని యుండ లేదు. అట్టిభాగ్యమే నీకున్నచో నాకే తనయుఁడవై యుం దువు. కావున నీకట్టి యభీష్టమున్నచో శ్రీమన్నారాయణుని సేవింపుము. నీ కాభాగ్యము తప్పకలభించును" అనిపలికెను. అట్లు సురుచి పలికిన విని యుత్తానపాదుఁ డూరకుండెను. కాని వారింపలేదు. ధ్రువుఁడు బాలుఁడైనను సవతితల్లియాడువా క్యము లాతనిహృదయమును దహించివేసెను. అందులో నాతఁడు క్షత్రియపుత్రుఁడు. ఆపరాభవమును సహింపలేకపోయెను. ఆతని కన్నులనుండి జలము ప్రవాహముగతిఁ బాఱఁదొడఁగెను.

మహా దుఃఖసముద్రమున మునింగెను. "సవతితల్లి యట్లు చేసినఁ జేయుగాక! తండ్రి యందులకు సహించియుండెఁ"నని యాతఁడు మఱింత యేడ్చెను.

ఇట్లు సురుచిచేఁ బరాభవింపఁ బడివెక్కి వెక్కి యేడ్చుచు ధ్రువుఁడు కన్నతల్లియగు సునీతిం జేరెను. సునీతి కుమారుని అంకమునఁ గూర్చుండఁబెట్టుకొని, చిక్కుపడ్డ కురులు చేత దువ్వుచు దుఃఖసునకుఁ గారణ మడిగెను. ధ్రువుఁడు సమస్తమును వినిపించెను. తన సవతివలన నిజకుమారునకుఁ జరిగిన పరాభవముఁ దలంచి యామెగూడ వగచి, కొంతసేఁ పటికి ధైర్య మవలంబించి, ధ్రువునివి లోకించి యిట్లనెను. "నాయనా! నీవు చింతించినందువలనఁ బ్రయోజనము లేదు. లోకమునఁబ్రతిమానవుఁడును కర్మబద్ధుఁడైయుండును. ఆకర్మను దాటుట కెవ్వరును శక్తులు గారు. నిన్నుఁ జూచిన నాకును జింత కలుగుచున్నది. కాని నేనుగూడ నేమియుఁ జేయఁజాలను. మీతండ్రిచేత నేను చాసికంచెను గడునీచముగఁ జూడఁబడుచున్నాను. దురదృష్టవంతురాలనగు నాకు జనించుటచేత నీ విట్టి దుర్భాగ్యమును బొందితివి. ఈవిషయ మట్లుంచుము. నందనా! సురుచిపలుకులలో నసత్య మేమియును లేదు. ఆమె వచించినట్లు నీవు శ్రీహరిపదముల నాశ్రయింపుము. సమస్త శుభములును గలుగును. చతుర్ముఖుఁడు సయంతటివాఁడతనింగొలుచుటచేతనే సృష్టికార్యమును జేయుటకు సమర్థుఁడైయున్నాఁడు.

భగవంతుఁడగు శ్రీమన్నారాయణుఁడుతప్ప నీ చింతఁబాపుట కెవ్వరును జాలరు.

ధ్రువుఁడు శోకమును విడిచి, ధైర్యము వహించి, తల్లిమాటలు విని, శ్రీహరినిగూర్చి తపముసేయుఁదలఁచి యీ మి యనుజ్ఞఁబొంది, నగరమువిడిచి యడవితోర్వివంబట్టి పోవు చుండెను. తోర్వివయం దాతనికి నారదముసీందుర్వీడు కని పించెను. నారదుఁడు ధ్రువుని వృత్తాంతం బంతయు యోగ దృష్టినిఁ గ్రహించెను. ధ్రువున కాతఁ డెవ్వరో తెలియక పోయినను భక్తిపూర్వకముగ నాతని పాదములకు నమస్కరించెను. నారదుఁ డాతనిగుణములకు సంతసించి సాహసమున కమ్మతమంది యాతని శిరమును దనపాలముచే స్పృశించి, "కుమారా! నీసంగతి నంతయు నేను గ్రహించినాను. నీతండ్రి రాజాధిరాజు. మీ మందిరము లక్ష్మీనిలయము. భాగ్యభోగ్య ములకు లోపము లేదు. నీవు బాల్యవయస్కుఁడవు. మానాభిమానములతో నవసరము లేదు. ఇట్టివి పురాకృతకర్మము ననుసరించి మానవులకుఁ గలుగుచుండును. 'కష్టసుఖములు దిన కర్మము ననుసరించి వచ్చుచుండు' నని యుత్తమజ్ఞాని తలంచుచుండును. నీవు శ్రీహరినిఁగూర్చి తపమునకుఁ బోవు చుంటివి. తపస్సుఁజేయుట యనఁగా నేమని భావించితివో నాకుఁ దెలియకున్నది. అనేకవేల వత్సరములు పరమనిష్ఠా గరిష్ఠులై తపముఁజేసిన మహాయోగులే యాతనిని జూడఁ

జాలక యుండుము. అట్టిచో బాలుఁడవగు నీ వెంత? కావున నీవు నామాట విని యిట్టి యుద్యమమునుండి నీబుద్ధిని మరలించుకొని గృహంబున కరిగి సుఖంపుము" అనియెను.

నారదుని వాక్యములకు ధ్రువుఁడు సమ్మతింపలేదు. నారదుఁడు మరల ననేకవిధములఁ జెప్పెను. ఎంత చెప్పినను హరిపైఁ జేర్చిన తనచిత్తమును ధ్రువుఁడు మరలించుకొనఁ దలఁపలేదు. ఆ కుమారుఁడు మునీంద్రునిఁ గాంచి "మహాత్మా! నేను రాజపుత్రుఁడను, పౌరుషాభిమానములు మాకులీనుల కుగ్గుపాలతోఁ బెట్టఁబడును. ఇట్టివానికి వయస్సుతోఁ బనిలేదు. నేను శ్రీహరికై ఘోరమైన తపస్సుఁ జేయుదును. ఇదియే నా దృఢసంకల్పము. ఎన్నియంతరాయములు వచ్చినను నిండు మనసున నాచిత్త మన్యథా వర్తింపదు. దేవా! నీవు బ్రహ్మమానస పుత్రుఁడవు. నీకు దెలియనివిషయము లీపదునాల్గులోకముల యందునను లేవు. నాయందుఁ గృపాసముద్యుఁడవై, యే తెఱంగునఁ దపముఁ జేసిన శ్రీహరి సాక్షాత్కారము వడయఁ గలుఁగుదునో, యట్టిది తెలిపి, ననుఁ గృతార్థునిఁ జేయుము. నీ కనేకవేల వందనములు నేయుదు" నని దీనుఁడై పలికెను. ధ్రువునిమాటలకు నారదుఁడు మిగుల సంతసించి యుఁక నాతని చిత్తము తిరుగ దని నిశ్చయించి, యక్కుమారున కిట్లనెను. "ధ్రువుఁడా! మనము దేనికిని గర్తలము కాము. సకలముభగవదధీనమైయుండును. తపస్సుఁ జేయవలయు నని నీకు సంకల్పముఁ

గలిగించినవాఁడు భగవంతుఁడే యని తలంపుము. భగవంతుఁడగు శ్రీమన్నారాయణుఁడు లోకమునం దంతటను నిండియున్నాఁడు. ఆతఁడు లేనిస్థలమే లేదు. విజ్ఞానము, మోక్షము, మొదలగువానిం బడయదలచినవాఁ డామహాత్ముని సేవించి తీరవలయును. తపస్సునకు దగిన నిర్మలమైన పరిదేశ ముండవలయును. యమునాతీరమున మధువన మున్నది. అది తపస్సునకుఁ దగిన దివ్యపరిదేశము. భగవదర్చనకుఁ గావలసిన వివిధపుష్పము లుండును. ఆఁకలి, దీర్ఘకొనుటకు మంచి ఫలవృక్షము లున్నవి. విమలసలిలము లుండును. ఇఁకఁ గావలసిన వేమున్నవి? కుమారా! నీవు బాలుఁడవగుటచే నియమములతోఁ బనిలేదు. ఆతనిని నిశ్చలమైన భక్తితోఁ గొలువుము." ఇట్లుపలికి యుక్తమారునిమెడలఁ గరుణ వహించి యాతని కానారదుఁ డిరువదియేడుదినములు జపము దీక్షతోఁ జేసినచో ఖేచరులనైనఁ జూచుటకు శక్తికలుగు వాసుదేవమంత్రము నుపదేశించెను. ధ్రువుఁ డామునీంద్రునకు నమస్కరించి మధువన మార్గమునుబట్టి చనెను.

ఇక్కడ నగరమున ధ్రువుఁ డెచ్చటికో యెవ్వరికిని దెలియకుండ నరిగినాఁ డని యుత్తానపాదుఁడు విని చింతఁ బొందుచుండెను. ధ్రువుఁడు నగరమునుండి వెడలిన నాఁటనుండియు నాతఁడు నిద్రాహారములకుఁ దూరుఁ డయ్యెను. నానాఁటికి శరీరము కృశించుచుండెను. రాజకార్యము లన్నియు

మఱచియుండెను. ఎప్పుడుఁ జూచినను ధ్రువుని గూర్చిన చింతయే పొందుచుండెను. ఇట్లుండ నారదుం డరుదెంచి ధ్రువునిసేమముఁ దెలిసింగించి యాతనికిఁ గొంతధైర్యము కలుగఁ జేసెను.

—: తపస్సు-శ్రీహరిసాక్షాత్కారము :—

నారదపరిబోధితుఁడైన ధ్రువుఁడు మధువనమును బ్రవేశించెను. అచ్చట యమునయం దాతఁడు స్నానమాచరించి, నిశ్చలచిత్తుఁడై శ్రీమన్నారాయణుని గూర్చి ఘోరమైన తపస్సుఁ జేయఁదొడంగెను. ఆతఁడు కఠినదీక్ష వహించెను. కొన్నిదినములు ఫలములఁ దినుచు, గొన్నిదినములు కేవల ముదకమునే త్రాగుచు, మఱికొన్నిదినములు నిరాహారుఁడగుచు నైదుమాసములు తపస్సుఁ జేసెను. ఆతని తపమునకు దేవత లందఱును భయమంది శ్రీహరి సన్నిధి కేగిరి. శ్రీహరి వారిం గాంచి "ధ్రువుఁడు నాకొఱకుఁ దపము సేయుచున్నాఁడు. నే నివ్వుడే యరిగి వానికి సాక్షాత్కరించి తపము వారించెద" నని పలికి వారిం బంపివేసి తాను గరుడవాహనారూఢుఁడై ధ్రువుఁడు తపముసేయుచున్న మధువనంబునకు వచ్చెను. అప్పుడు ధ్రువుఁ డేకాంగుష్ఠముమీఁద నిలిచి తపము సేయు చుండెను. లక్ష్మీకళత్రుఁ డతనియెదుట నిలిచియుండెను. ధ్రువుఁడు కన్నులు తెఱచి చూచి యపూర్వతేజమునకు విభ్రమమంది భగవంతుఁడు తన్ననుగ్రహించుటకు విచ్చేసెఁ

గాఁబోలు నని తలంచి, యానందబాష్పముల విడుచుచు నా దేవదేవుని పాదములపైఁ బడెను. ఆతఁడు బాలుఁడగుటచే నాభగవంతుని నేవిధమున స్తుతింపవలయునో తెలియలేదు. శ్రీహరి యానుమారుని భావం బెఱింగి తనగూ స్తముచే నాతని శిరము స్పృశించెను. అంతట ధ్రువుఁడు దివ్యజ్ఞానముచేఁ బూరింపఁబడిన చిత్తము గలవాఁడయ్యెను. నూతనవికాస మా బాలుని మొగముపైఁ గనుపట్టెను. అపూర్వతేజశ్శాలి యయ్యెను. శరీరమునకుఁ గాంతియు, బలమును వచ్చెను.

అంతట నాతఁడు శ్రీమన్నారాయణునకు మరల నమస్కరించి ముకుళితకరకమలుఁడై యిట్లనెను. "దేవా! సకల జీవులకును నీ వాధారుఁడవు. బాలుఁడనైనను నీకొఱకుఁ దపముఁజేసిన నన్నుగరిహించుటకుఁ గృపఁబూని వచ్చితి. నన్ను రక్షింపుము. లోకపరిపాలనమున కీవనేకరూపంబులఁ దాల్చుచుందువు. స్వామీ! నిన్నాశ్రయించి సంసారసాగరముఁ దరింపఁ దలంచితిని. తండ్రీ! నాకుఁ నీవే దిక్కని నమ్మియున్నాను. నిన్నాశ్రయించిన సద్భక్తుల కెట్టి సుగతి నిచ్చెదవో యదియే నాకుఁ బ్రసాదింపుము. పరికాపపౌరుష బలములు నీచిత్తమును రంజింపఁ జేయఁజాలవు, నిశ్చలచిత్తములేని బ్రాహ్మణునికంటె నిశ్చలచిత్తముతో నిన్ను భజించి నీయనుగ్రహమునకుఁ బాత్రుఁడయిన చండాలుఁడు పూజనీయుఁడగును. నారదోపదేశమున నిన్ను సేవించితిని. నీ దివ్యస్వరూపముఁ జూచినాఁడ.



ధ్రువునకు శ్రీమహావిష్ణువు దర్శనమిచ్చుట.

నాపాపంబులెల్లఁ బాసినవి. దేవా! నేను బాలుఁడను. సవతితల్లి యగు సురుచి వాక్యము లగ్నికీలలవలె నాహృదయమును దహించుటచే నిట్లు వచ్చి నిన్నాశ్రయించితిని. ఆశ్రయించినందులకు నన్నుఁ గరుణించి నీదర్శనం బొసంగితివి. కృతార్థుఁడనయితిని."

ధ్రువుని భక్తికిని వాతని వాక్యములకును భగవంతుఁడానందమును బొందెను. ఆతఁడక్కుమారుని విలోకించి యిట్లనెను. "కుమారా! మహాయోగీంద్రులకైనను దుర్లభుండనయిన నన్ను నీదృఢభక్తిచే వశముఁజేసికొంటివి. నీవలె నెవ్వరును దపము సేయలేదు. నాయనుగ్రహమున నీవు మహోన్నతమైన దివ్యపదము నందఁగలవు. ఇరువదియారువేల వత్సరములు చనినపిమ్మట నట్టిది నీకు లభించును. పరిశేషసమయమైనందుగూడ నీపదమునకు నాశన ముండదు. నీజనకుఁడు కొన్నాళ్ళకు రాజ్యము విడిచి వనంబుల కరుగును. నీతిమ్ముఁడగు నుత్తముఁడు మృగయానొందును. సురుచిగూడ తనయునిపై బెంగచే మరణించును." అని చెప్పి మరల నిట్లు పలికెను. "ధ్రువా! నీవు నాకుఁగడుఁగూర్చు భక్తుండవు. నీవు రాజ్య మేలునప్పుడు నన్నుఁ గూర్చి క్రతువులు సేయుము. బ్రాహ్మణులను దృప్తిపఱచుము. కావలసిన సౌఖ్యభోగముల ననుభవింపుము. ఎవ్వరును బొందని దివ్యపదము నీ వందెదవు. ఇట్లు చెప్పి శ్రీమన్నారాయణుఁడు నిజలోకమున కరిగెను.

అనంతరము ధ్రువుడు శ్రీహరికరుణఁ గాంచితి నని సంతోషమును బొందుచు నిజపురాభిముఖుఁడై వచ్చుచుండెను. ఈతఁడు వచ్చుచుండుట చారులు గొందఱు చూచి నారదుని వాక్యములపైఁ గొంత ధైర్యము వహించి, నందనుఁ డెప్పుడు వచ్చునా యని గడియ యొకయుగముగ గడుపుచున్న యుత్తాన పాదుని కడకు వచ్చి ధ్రువుడు వచ్చుచున్నాఁ డని తెలిపిరి. రాజేందుఁడు సంతోషమంది యాచారులకు బహుమాన మిచ్చి భార్యాదులతోడను, మంత్రిపురోహితులతోడను ధ్రువున కెదురేగెను. ధ్రువుఁడు వీరందఱినిఁ బురసమీపమునన్నున్న వనంబునఁ గాంచెను. ఉత్తానపాదుఁడు ధ్రువునిఁ గాఁగిలించు కొని ముద్దుపెట్టుకొనెను. సునీతియానందమునకు మేరలేదు. ధ్రువుఁడు తండ్రికిని తల్లులకును నమస్కరించి, యుత్తముఁ గాఁగిలించుకొనెను. సురుచి ధ్రువుని యపూర్వతేజమును జూచి పూర్వము తా నన్నమాట మఱచి "హరికరుణనందిన వారి కెట్టి కొఱంతయు నుండ"దని పలికి యక్కుమారుని దీవించెను. పిమ్మట వా రా ధ్రువుని గజారూఢునిఁ జేసి మంగళ వాద్యములతోఁ బురమునకుఁ దోడ్కొనివచ్చిరి.

—♦ రాజ్యపరిపాలన ♦—

ఉత్తానపాదుఁడు తన యిరువురు కొడుకులఁ జూచి యానందించుచుఁ గొన్నాళ్ళుండి, యుక్తవయస్కుఁడయిన ధ్రువునకుఁ బట్టాభిషేకమును జేసి, తాను తపోవృత్తి నుండు

టకు వనంబునకు బోయెను. ధ్రువుడు రాజయ్యెను. ఆతడు సత్యధర్ములు దప్పకుండ బ్రజలను గన్న బిడ్డలవలె జూచుచు రాజ్యమేలుచుండెను. ఈతడు డిరువురు కాంతలం బెండ్లియాడి వారియందు మువ్వురు పుత్రులను నొక్క పుత్రికను గాంచెను.

ధ్రువుని తమ్ముడగు నుత్తముడు వివాహము గాక పూర్వమే హిమాలయపర్వతమున నొకయక్షుని చేఁ జూలెను. కుమారునిపై బెంగచే సురుచి వానిమార్గము ననుసరించెను. ధ్రువుఁ డుత్తముని మృతికి మిగులవగచి యక్షులపై బగఁ దీర్చుకొనఁ దలఁచి బాణపాణియై దివ్యరథమెక్కి బయలు వెడలి హిమవత్పర్వతముచేరువను యక్షులనివాసమగు నలకాపురిసమీపమున నిలిచి వారిని రణమున కాహ్వానించుచు శంఖము పూరించెను. యక్షులందఱును వచ్చి ధ్రువుని మార్కొనిరి. ఆతఁ డావంతయు భయమందలేదు. రణరంగమున కాలరుద్రుసిలీల జెలంగుచు నందఱి కన్నివిధముల వివిధ నారాచపరంపరలతోఁ బ్రత్యుత్తరమిచ్చెను. యక్షులనేకమాయల సేయుచుండఁ దుదకు ధ్రువుఁడు నారాయణాస్త్రమును బ్రయోగించెను. అప్పుడు స్వాయంభువమనువు వచ్చి ధ్రువుని శాంతచిత్తునిగాఁ జేసి యక్షేశ్వరుండగు కుబేరునితో సఖ్యముఁ జేసెను. పిదప నాతఁడు నిజపురమున కరిగెను.

—♦ ధ్రువమండలము ♦—

శ్రీహరికిఁ బ్రీతిగ ధ్రువుఁ డనేక యాగములుఁ జేసి, యశమంది తుద కివాలోకసౌఖ్యములను వర్జించి కుమారు

నకుఁ బట్టము గట్టి తపముఁ జేసికొనుటకు బదరికాశ్రమమునకుఁ బోయెను. అతఁ డచ్చటఁ దపము నేయుచుండ నొక దివ్యవిమా నమువచ్చి యాతనియెదుట నిలిచెను. విమాననిర్వాహకులు విష్ణుకింకరు లని గ్రహించి ధ్రువుఁడు వారలకు నమస్కరించెను. వారు ధ్రువుని విలోకించి ''నృపాలా! మేము విష్ణుదాసు లము. నీవు బాల్యమునఁజేసినఁ తపస్సునకు శ్రీమన్నారాయ ణుఁడు మెచ్చి, నిన్నుఁదోడ్కొ ని రమ్మని మమ్ముఁ బంపినాఁడు. ఈ విమాన మెక్కు " మనిరి. శ్రీహరికరుణచే ధ్రువుఁడు హిర ణ్మయరూపముఁ దాల్చి భూతలమునన్నున్న తనతల్లిం దలఁచు కొని విచారింప విష్ణుకింకరు లాతనిభావం బెఱింగి నీతల్లిగూడ స్వర్గమునకు వచ్చుచున్నదని తెలిపిరి. ధ్రువుఁడు విమానా రూఢుఁడై గ్రహమండలమును, దిగ్లోకములును, సప్తము నిమండలమును దాటి శ్రీహరిచే నొసంగఁబడిన మహోన్నత మైన దివ్యపదము నందెను. అదియే ధ్రువమండలము. ఆహా! దైవభక్తి యెంతటిమహాత్కార్యమైనను సులభసాధ్యముగ నొనర్పఁ గలదనుట కిదియే తార్కాణము.

---

10. నారదుఁడు.

శ్రీహరిని సేవించుటకుఁ గులముతోఁబని లేదు. చండాలు డయినను నిష్కళంక మయిన హృదయముతో నిర్మలజ్ఞాన

సంపత్తితో, నిశ్చలభక్తితో శ్రీమన్నారాయణుని సేవించి యాతని యనుగ్రహమునకుఁ బాత్రుఁడయినచోఁ బూజనీయుఁడని చెప్పుటకు సంశయము లేదు.

నారదుఁడొకబ్రాహ్మణునియింటనుండు చాపికిఁ బుత్రుఁడు. ఒక సమయమున నా బ్రాహ్మణునియింటికి గొందఱు యోగులు వచ్చి వర్షాకాల మంతయు నచ్చటఁగడుపఁదలఁచి యుండిరి. అప్పు డీనారదుఁడు బ్రాహ్మణునిచే నాయోగులకు సపర్యలు సేయుటకు నియమింపఁబడెను. నారదుఁడు చిన్నవాఁడయినను సహస్యమ్ముఁజెప్పక యుండుట, పెద్దలయందు భక్తి, శాంతము మొదలగు సద్గుణములన్నియు నాతనియందు మూఁపఁబవించి యుండెను. పరిచర్యకు బ్రాహ్మణునిచే నియమింపఁబడిన యాతఁడు యోగులను నెంతయో భక్తితో సేవించుచు వారిచిత్తముల రంజిల్లఁ బ్రవర్తించుచుండెను. అసహ్యమనక మహాప్రసాదమని భావించి, యాతఁడాయోగుల యుచ్ఛిష్టమునుగూడఁ దినుచుండెను. యోగులు హరినామ సంకీర్తనము సేయునప్పు డీతఁడు నిశ్చలశ్రద్ధతో వినుచు దానుగూడ దనచిత్తమును హరియందుఁ జేర్చి పారవశ్యమును బొందుచుండెను. ఇట్లుండ గొన్నాళ్ళకు వర్షము లాగిపోయినవి. ఆ యతీశ్వరు లాగ్రామమునుండి పోవుటకు సంసిద్ధులైయుండి నారదునియెడల దయగలవారై యాతనికి శ్రీహరిని సేవింప వలసిన విధానమును జెప్పి చనిరి. యోగుల యుపదేశమును

బొందిన నారదునకు మంచి జ్ఞానము కలిగెను. శ్రీమన్నారాయణుని మనంబున నిలిపెను. శ్రీహరికంటె నితరదైవము

నారదుడు

లేడసి యాతఁడు దృఢముగా నమ్మెను. ఆతఁడు నిరంతరము భగవంతుని సేవించుచుండియుఁ, దన యజమాని చెప్పెడు పనులను మిగులశ్రద్ధతోఁ జేయుచుండెను. తల్లి కీ నారదుఁడొకపుత్రుఁడు. స్థితికి పేదయైనను, ప్రేమకుఁ బేదఱికము లేదుకదా! ఈతనియందుఁ దల్లికి ప్రేమ యధికమై యుండెను. ఒకొక్కనాఁడు బ్రాహ్మణునియింటఁ దీర్పవలసిన కృత్యము లాలస్యమైనప్పుడు నారదుఁడు రాత్రిసమయమున గృహము నకుఁబోవు వాడుక కలదు. అట్టి సమయమునఁ దల్లి వాని కెదురేగి "నాయనా! వచ్చితివా: ఆఁకొంటివి కాఁబోలు, రమ్ము" అని కొఁగిలించు కొనుచుండును. నారదుఁడు మాత్రము జ్ఞానము నార్జించి యుండుటచే మాయావ్యామోహమునఁ బడకయుండెను. ఇట్లనేక దినములు గడచెను.

ఒకనాఁటి సంధ్యా సమయమున నారదునితల్లి క్షీరములఁ బిదుకుటకుఁ గోపుదగ్గఱకుఁ బోవుచుండఁగా విధివశంబున సర్పదష్టయై ప్రాణములు విడిచెను. తల్లి మరణమును గాంచి నారదుఁడు దుఃఖపూరితమానసుఁడు గాక భగవంతుఁడీ విధంబునఁ దన్ను గరుణించె ననితలంచి, ధైర్యము వహించి యాపెకుఁ గ్రమేతకార్యములు నిర్వర్తించి, తపస్సుఁజేయుట కొక మహారణ్యమునకుఁ బోయెను. అచ్చట నొకవృక్షముక్రింద నాసీనుఁడై మనంబును శ్రీహరిపై నిలిపి చింతింపుచుండ నాతని కొక దివ్యతేజము కనఁబడెను. కాని యది యంతలో మాయ

మయ్యెను. ఆతఁడంతలకు విభ్రాంతి నంది చూచుచుండ నిర్జ
నంబైన యా వ్యవసములో "నారదా! నీవు విచారింపవలదు.
నన్నీ భవంబున నీవు చూడఁజాలవు. నీ యభీష్టము దీరు నని
సూచించుటకు నాతేజసు మొంచెము నీకుఁ జూపితిని. మదీయ
సేవారతి నీకు వ్యర్థముకాదు. నీవు నన్ను రాఁబోవు జన్మమున
వీక్షింపఁగలవు. నాకరుణకుఁ బాత్రుఁడ వగుదువు. నాభక్త
లలో నగ్రగణ్యుఁడ వగుదువు." అను పలుకులు వినవచ్చెను.

ఈపలుకు లతఁడు విని సంతోషమునంది శ్రీహరిం
గూర్చి ఘోరమైన తపస్సు జేయుచుఁ గాలమునకై నిరీక్షించు
చుండెను. అట్లుండఁ గొంతకాలమున కాతఁడు మరణించి,
మరల బ్రహ్మదేవుని తేజము వలన జననమంది, నార
దుఁ డను ముసీంద్రుఁడై, శ్రీమన్నారాయణుని యనుగ్రహము
నకుఁ బాత్రుఁడై, నిరంతరము హరిం గీర్తించుచు త్రిలోకముల
యందుఁ జరించుచుండెను. ఆహా! భగవద్భక్తులగు సాధు
జనుల కృపచేఁగదా నారదుఁ డిట్టి పరిసిద్ధిఁ బడసినది.

---

11. గజేంద్రమోక్షము

"సీ. కలుగఁడే నాపాలి ♦ కలిమి సందేహింప
గలిమిలేములు లేక ♦ కలుగు వాఁడు

నా కడ్డపడరాఁడె ♦ నలినసాధువులచే
బడినసాధుల కడ్డ ♦ పడెడు వాఁడు
చూడఁడే నాపాటుఁ ♦ జూపులఁ జూడక
చూచువారలఁ గృపఁ ♦ జూచు వాఁడు
లీలతో నామొ ఱా♦లి పఁడే మొఱఁగుల
మొఱ లెఱుంగును దన్ను♦మొఱఁ గువాఁడు

తే॥ అఖిలరూపము దనరూప ♦ మైన వాఁడు
ఆదిమధ్యాంతములు లేక ♦ యడరు వాఁడు
భక్తజనముల దీనుల ♦ పాలివాఁడు
వినఁడె చూడఁడె తలఁపఁడే ♦ వేగ రాఁడె."

త్రికూటాచలం బను పేర నొప్పు నొక పర్వతరాజము కలదు. ఆపర్వతముమీఁద కనుదినంబును గంధర్వాదులు విహరించుటకు వచ్చుచుందురు. దాని సమీపమున ననేకారణ్యములును, సెలయేళ్ళు మొదలగునవి సౌందర్యముగ గనఁబడుచుండును. ప్రకృతిశోభఁ జూడవలయు నన్న నాపర్వతమునకే చూడవలయును. అచ్చటనున్న యొక మహారణ్యమునఁ గల యేనుఁగు లన్నియు నొకనాఁడు గుంపులుగుంపులుగాఁ జేరి విహారమునకు బయలుదేరెను. ఆ యేనుఁగు లన్నియు దారి యందున్న వృక్షముల కొమ్మలను దమ తొండములచే విఱిచుచు, వృక్షములను బట్టి పెల్లగించుచు, నొకదాని నోటి నుండి యొకదాని కందిచ్చుచు, బిత్రవిచిత్రగతులఁ బోవు

చుండెను. ఇట్లు వచ్చునప్పు డొక కరీంద్రము తనతో వచ్చుచున్న గజములను విడిచి దారిదప్పి కొన్ని యేనుఁ గులతో మఱియొక మార్గమును బట్టిచనెను. ఇట్లు చనిచని యాగజం బరణ్యంబంతయు గ్రుమ్మరి, దప్పినొంది యా పాంతమున నున్న యొక యుగాధమైన మడుంగును జేరి యందుఁ బ్రవేశించి సలిలంబుల గడుపారఁ గ్రోలి మీన మకరసంతతి భయమందునట్లు తొండమున నీరంబులు బూర్తిగ బూరించి విడుచుచు, నా సరోవరమెల్లఁ గలఁచివేయుచుం డెను. అపుడు గ్రాహంబొకటి వచ్చి కరీంద్రుని పాదమును బట్టి బంధించెను.

గజమెంత బలముగలది యయినను జలంబులలోనున్న మకరియెదుట నది యంతయు వ్యర్థమయ్యెను. కాని యయ్యది ధైర్యమును విడువక మొసలినిఁ దనదంతములచేఁ బొడిచెను. దొండముచేఁ గొట్టెను. తనశక్తి మకరియెడలఁ బూర్తిగ నుప యోగించెను. ప్రయోజనము లేకపోయెను. నీరాట వనాట ముల పోరాట మధికమయ్యెను. రెండును బొరుషంబున విజృం భించి రాత్రింబవళ్ళ దెలియక పట్టువిడువక పోరాడుచుండెను. గంధేభేంద్రుని బల మంతకంతకుఁ దగ్గదొడఁగెను. మిగుల డస్సెను. తుదకుఁ దనకు మకరివలన మృతి గూడ సంభ వించు నని యాధైర్యమునంది "అక్కటా! అనేక గజం బులు గొలువ నరణ్యంబునఁ జరించు నేను నేఁడీ జలజాకరం

బున కేలవచ్చితిని? ఈమకరిచే నేల పట్టుఁ బడితిని? ఇప్పుడు
నన్నెవరు రక్షింపఁగలరు? ఎవ్వరిని వేఁడుకొందును? ఎవ్వరు
నా భయంబు నుడిపెదరు? తుదకు నాస్థితి యిట్లయ్యెఁగదా!"
యని మిగులఁ జింతించి, యట్టి విపత్సమయమునఁ దన్ను
రక్షించుట కొక్క శ్రీమన్నారాయణుఁడు తప్ప నితరులు
లేరని నిశ్చయించుకొని,

"ఉ. ఎవ్వనిచే జనించు జగ ♦ మెవ్వనిలోపల నుండు లీనమై
యెవ్వనియందుడిందుఁ♦బర మేశ్వరుఁడెవ్వఁడుమూలకారణుం
డెవ్వఁడనాదిమధ్యలయుఁ ♦ డెవ్వఁడు సర్వము దానయైనవాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు ♦ నీశ్వరు నే శరణంబు వేఁడెదన్."

సకలార్థసాక్షియు, సకలలోకుఁడును నగు నమ్మహా
త్మునిఁ దలంతును. సర్వలోకంబులు నశించినను, నేకాకృతి
నెవ్వఁడు వెలుంగునో వానిని సేవింతును. మునులును దివిజు
లును నెవ్వనివర్తనంబు నెఱుంగఁ జాలరో, యట్టిజగన్నాటక
సూత్రధారిని భజింతును. ముక్తసంగులయిన మునులెవ్వనిఁ
గొల్చుచు దివ్యపదంబుల నందుచుందురో యట్టిదేవదేవుఁడు
నాకు దిక్కగును. నేనామహాత్ముని సేవించినచో నన్నెల
రక్షింపకయుండును? భక్తరక్షణదీక్షాబద్ధకంకణుఁడగు నాతఁడు
నన్నేల యుపేక్షించును?" అనితలంచి, తనచిత్తంబు శ్రీహరిపై
నిలిపి యిట్లువేడుకొనెను.

"శా. లావొక్కింతయులేదు ధైర్యము విలో
లంబయ్యెఁ బ్రాణంబులున్
వావుల్ దప్పెను మూర్ఛవచ్చెఁ దనువున్
డస్సెన్ శ్రమం బయ్యెడిన్
నీవేతప్ప నితఃపరం బెఱుఁగ మ
న్నింపుమదగున్ దీనునిన్
రావే యీశ్వర! కావవే వరద! సం
రక్షింపు భద్రాత్మకా!"

కరి తన్ను మొఱవెట్టుకొనుచున్న సమయంబున శ్రీమన్నారాయణుఁడు రమాదేవితో వైకుంఠపురంబున నిజసౌధంబునఁ బర్యంకమధ్యంబున వినోద సంభాషణంబున ముని౦గియుండెను. గజేంద్రునిమొఱ తన శ్రవణరంధ్రములయందుఁ బ్రవేశించినయంతనే యాలక్ష్మీదేవితో సంభాషణము మాపివేసి కడురయమునఁ దల్పము దిగెను.

లక్ష్మీదేవికిఁ జెప్పలేదు. శంఖచక్రములఁ బట్టలేదు. పరివారమునుఁ బిలువలేదు. గరుడునిఁ దలంపలేదు. వెంటనే వైకుంఠము విడిచి బయలుదేరెను. అమ్మహాత్ముఁడొక్కఁడికే కార్యమునై నరుగుచుండెనో యెవ్వరికిని దెలియదు. శ్రీహరివెనుక నిందిరయు, గరుడుఁడు మొదలగువారందఱును నరిగిరి. మార్గమధ్యమున లక్ష్మీదేవి తనమనంబున "ఈతఁడొచ్చటికిఁ బోవుచుండెను? దేవతానగరిపై కెవ్వరైన దానవులు

గజేంద్రుడు.

దండెత్తివచ్చిరా? నిగమంబుల నెన్నవైనఁ దస్కరించిరా? భగవంతుండగు హరినిఁ జూపింపుఁడని భక్తులను బట్టుకొని యేఖలులయిన బాధించుచుండిరా? ఏభక్తుఁడయిన విపత్సాగరంబున మునిఁగి తన్నుద్ధరింపుమని యీ కరుణాసాగరుని వేఁడుకొనెనా?" యని పరిపరి విధముల నాలోచించుచుండెను. వియత్పథంబున శ్రీహరి పోఁపునప్పు డెదురైన దేవత లాతనికి నమస్కరించిరి. గజపరిత్రాణోత్సాహమునఁ దొందరగాఁ బోవుచున్నయాతఁడు వారి నమస్కారము లయినను గైకొన లేదు. ఆతఁడు కడు శీఘ్రగతిని దిన్నగా వేదండగాహంబులు పోరాడు పరిదేశమునకుఁ బోయి చక్రమును దలంచెను. వెంటనే చక్రమువచ్చి యాతని హస్తమునఁ జేరెను. అంతట నాతఁడా చక్రమును గాహమునపైఁ బ్రయోగింప నయ్యది నీటం బ్రవేశించి మకరిశిరంబును ద్రుంచెను. అనంతరము కరుణామయుండగు భగవంతుఁడు గజేంద్రుని మడుంగునుండి వెడలఁదిగిచి తన హస్తముచే నాతనిశరీరమును స్పృశించెను. గజం బాయాసమును, సంతాపమును వాసి, విష్ణుకరస్పర్శంబున సంతోషమంది ఘీంకారరవముఁ జేసెను. ఆహా! శ్రీహరి ఆర్తపరాయణుఁడను బిరుదము ఇందుచేఁగదా రూఢమైనది.

12. కుచేలుఁడు.

"మ. కలలోనం దను మున్నెఱుంగని మహా
కష్టాత్ముఁ డైనట్టి దు
ర్బలుఁ డాపత్సమయంబునన్ నిజపదా
బ్జాతంబు లుల్లంబులోఁ
దలపన్ దోడనె మెచ్చి యా ర్తి హరుఁడై
తనైన నిచ్చుఁ సుని
శ్చలభక్తిఁ భజియించువారి కిడఁడే
సంపద్విశేషోన్నతుల్."

దారిద్ర్యమనునది యష్టకష్టములలో నొక్కటిగాఁ జెప్పఁబడినది. ఎట్టిబాధనయినఁ బొందవచ్చునుగాని దారిద్ర్యబాధఁబొందుటమాత్రము మిగులకష్టము. పూర్వముపుణ్యముచేసినవాఁడును, రాగరహితుఁడును, శాంతుఁడును, ధర్మవత్సలుఁడును, బ్రహ్మవేత్తయు నగు కుచేలుఁడను బ్రాహ్మణుఁడొకఁడుకలఁడు. ఆతఁడు మహాదరిద్రుఁడు. అట్లుండియుఁ గార్పణ్యవృత్తి నొరుల నడుగఁబోవక తనకు లభించినదానితోఁ దృప్తిఁబొందుచుఁ బుత్ర దారాభరణ మొకవిధమున నడపుచుఁ గాలముఁ గడుపుచుండెను. ఆతనిభార్యయు నతని కనుగుణముగా వర్తించు పరమ సాధ్వి. దరిద్రుఁడయిన కుచేలునకు సంతాన మెక్కువగ నుండెను. తల్లిదండ్రుల దారిద్ర్యస్థితి పసిబిడ్డల కేమి తెలియును?

కళేబరములు కనుపించుట.

శిశువులు తల్లి జేరి **మా కిదికావలే, నదికావలె** నని నిరంతరము పోరుబెట్టి యేడ్చుచుండిరి. పాప మామె యేమిచేయఁ గలదు? దుస్సహదారిద్ర్యపీడచేఁ గడునొచ్చి, మిగుల నలసి యామె యొకనాఁడు నాథుం డగు కుచేలునిఁ జేరి "ఎట్టకేళ్కి! మన పేదతికము వాయుట కుపాయ మెద్దియు నూహింప వెతివికదా! ద్వారకాపురాధీశ్వరుండగు కృష్ణుఁడు నీకు బాల్యసఖుండని నీవు మున్నెన్నిమార్లో నాకుఁ జెప్పియుంటివి. నీ వాతని సన్నిధికిఁ బోతివేని దారిదార్ఢ్యాంధకారమగ్నులమై యున్న మన కావాసు దేవుని కృపాకటాక్షము రవిదీప్తి గాకయుండునా? ఆనందనందనుఁడు, సాధుభక్తజనవత్సలుఁడు, ఆర్తశరణ్యుఁడు, భీకరాపదోధి; నీ వాతనిం జూచితివేని సంపదల ననుగ్రహించు" నని పలికెను. భార్య చెప్పిన పలుకులు విని, యెట్టయినను కృష్ణుని సందర్శనం బిహపర సాధనంబని తలంచి యందులకు సమ్మతించెను. సాధారణముగా గొప్పవారిని జూచుటకు రిక్తహస్తులతోఁ బోవరాదు. ఏదైన గానుకఁ గొనిపోవుట యాచారమెయున్నది. ఇప్పుడు దుర్భరదారిద్ర్యముచే బీడింపఁబడుచున్న కుచేలుఁడు కృష్ణున కేమి గొనిపోవును? తన యభిప్రాయము భార్య కెఱిఁగించెను. అందుల కామె యింటనున్న కొన్ని యటుకులు జీర్ణమైన నాథుని యుత్తరీయము కొంగునఁ గట్టెను. అంతటఁ గుచేలుఁడు గోవింద దర్శనోత్సాహమున బయలుదేరిపోవుచు మార్గమధ్యమునఁ దన మనంబున "నేను ద్వారకాపురవర మెట్లు

ప్రవేశింతును? అప్పుండరీకాక్షుని దర్శనం బెట్లు నాకు లభించును? మందిరపాలకు లు నన్నుఁజూచి వేద విప్రుండని యడ్డు వెట్టక యుందురా? అరయ శూన్యుండ నగు నేను వారికేమి

కుచేలుని ప్రయాణము.

యిచ్చి మందిర ప్రవేశము సేయుఁగలను?" అని తలంచుచు దినదినప్రయాణంబులు చేసి నెమ్మదిగా ద్వారకానగరంబును బ్రవేశించి, యచ్చట వారిచే మార్గము గనుగొని కృష్ణుని మందిరమును జేరెను. రుక్మిణిమొదలగు కాంతలతో కృష్ణు

డంతఃపురమున వినోదగోష్ఠిం దగిలియుండెను. కుచేలుఁడు మందిరముముందు నిల్చి ద్వారపాలకులఁజూచి, "అయ్యలారా, నే నొక పేదపాఱుడను. శ్రీకృష్ణునకు బాల్యసఖుఁడను. నన్నుఁ గుచేలుఁడందురు. నాయందుఁ గరుణవహించి నారాక నమ్మి హానుభావునకుఁ దెలియఁజేయుఁ"డనిదై న్యముదోప నడిగెను. ద్వారపాలకులు మారుపలుకకుండ భగవానుఁడగుకృష్ణునిసన్ని ధికిఁబోయి కుచేలునిరాక నెఱింగించిరి. వెంటనే యాతనిని లోపలఁ బ్రవేశపెట్టుఁడని కృష్ణుఁడు ద్వారపాలకుల కాజ్ఞనిచ్చెను. కుచేలుఁడు భటులవలన నామాట నెఱింగి సంతోషించి మందిరంబున ప్రవేశించెను. తనకడకు వచ్చుచున్న యశ్శాంత దారిద్ర్య పీడితుఁడును, గృశీభూతాంగుఁడును, జీర్ణాంబరుఁడును, నగు కుచేలునిఁజూచి, శ్రీకృష్ణుఁడు తల్పము దిగి యెదురుగాఁబోయి నమస్కరించి కౌఁగిలించుకొని తోడితెచ్చి తల్పంబునఁ గూర్చుండఁబెట్టి, యాతనిపాదములు విమల సలిలంబులఁగడిగి తజ్జలము శిరమునైఁ జల్లుకొనెను. ఇంతియేగాక యమ్ముధుసూదనుఁడు మార్గశ్రమము వాయఁ గుచేలునిశరీరమున గంధములఁది తాళవృంతముచే విసరెను. భగవంతుండట్లు సేయుటఁజూచి రుక్మిణీదేవికూడ నా ధరామరపుంగవునకుఁ జామరలు వీచెను. అచ్చటనున్న ఋద్ధాంత కాంతాజనంబులిదియంతయుఁ జూచి తమతమ మనంబులలో "ఈభూసురోత్తముఁడు తొలిజన్మమున నెట్టి సుకృతంబులఁ జేసియుండెనో?



కుచేలుఁడు, కృష్ణుఁడు.

యోగిజన దుర్లభుండయిన శ్రీహరితల్పమునఁ గూర్చుండెను. ఈతనికి మునులయిన నెనరా" రని తలంచిరి. అంతట భగవం తుండైన నారుదేవుఁడు కుచేలునిఁ గుశల ప్రశ్నం బొనరించి, వా రిరువుగును సాందీపునియొద్ద విద్యలఁగఱచు నాఁటి కృత్యం బులు గొన్ని జ్ఞప్తికిఁ దేఁదలంచి మఱల్చు పలికెను. "బ్రాహ్మ ణోత్తమా! మనము నారణాశీపురంబున సాందీపుని యొద్ద విద్యలు గఱచునప్పుడు గురుపత్నిచే నియోగింపఁ బడి యింధనార్థం బడవికిఁ బోవ, నప్పుడు సంధ్యాసమయం బగుటయు, ఒగత్పత్రియయు సంభవించు విధంబున వర్షము వచ్చుటయు, నందు మనము తడియుటయు, జగంబెల్ల నంధ కార బంధురమై యుండుటచే నందుండి రాలేక తెల్లవాఱి గృహాంబుఁ జేరుకొనుటయు నీకు జ్ఞాపకమున్నదా!" మురా హరుని మధురవాక్యములు విని యా కుచేలుఁడు 'కృష్ణా! మనము గురునిచెంత నున్నప్పుడు చేయని పను లెవ్వియున్నవి? త్రిజగద్గురుఁడ వగు నీకుఁ గురుఁ డెవ్వఁడు. ఇది యంతయు లోక విడంబనముగాదె?' యని పలికెను. కుచేలుని వాక్యము లకు భగవంతుఁడు నవ్వి "మిత్రమా! నీవిచ్చటికి వచ్చిన వ్వఁడు నాయందుఁ బ్రేమచే నుపాయనంబుగా నే పదార్థం బుఁ దెచ్చితివి? నీవు తెచ్చినది లేశమయినను మహా మేరువుగ సంగీకరింతును. దుష్టవర్తనుండగువాఁడు నాకు మేరువు నొసం గినను నయ్యది నాకు సమ్మతము కాదు.

కుచేలుని కుపచారములు చేయుట.

"క. దళమైనఁ బుష్పమైనఁ
ఫలమైనను సలిలమైనఁ ♦ భాయుని భక్తిం
గొలిచిన జను లర్పించిన
నెలమిఁ రుచిరాన్నముగనె ♦ యేను భుజింతుఁ."

అని పలికెను. కుచేలుఁడు తాను దెచ్చిన యటుకుల సమర్పింపనేరక మోము వాంచి పలుకక యుండెను. అప్పుడు ముకుందుఁడు తనమనంబున "ఈకుచేలుఁడు పూర్వ జన్మ, మున నైశ్వర్య గర్వంబున నన్ను సేవింపలేదు. ఇప్పుడు నిజ కాంతా ప్రేరేపణమున నాకడ కరుదెంచెను మహేంద్రైశ్వ వం బీతనికిఁ గూర్పవలయు"నని తలంచి, యాబ్రాహ్మ ణుని ఖండోత్తరీయకుచెంగునఁ గట్టఁబడిన మూటంగని యిది యేమియని యడుగుచు నమ్ముడి విప్పి, సిడికెఁడటుకులు పుచ్చుకొని నోట వెసిగొని, తక్కినవిగూడ నారగింపఁ జేతఁ బట్టెను. అప్పుడు రుక్మిణీదేవి శ్రీహరి కరకమలంబులఁ బట్టు కొని "నాథా! ఈకుచేలుని బహుభాగ్యాన్వితునిగాఁ జేయుట కీవియ చాలు"నని వారించెను.

కుచేలుఁడాతిథ్య గోవిందునిమందిరమున సుఖముగా భుజించి, మఱునాఁ డరుణోదయంబున భగవంతుని యనుజ్ఞ వడసి, నిజగృహాభిముఖుఁడై బయలు దేరెను. మార్గమధ్య మునఁ దనమనంబునఁ గృష్ణుఁడొనర్చిన సత్కారములఁదలఁచి యిట్లనుకొనెను. "నాపుణ్యవశమున నఖిలజగత్కర్త యగు

హారిని జూచితి. కృపణస్వభావుడనైన నే నేడ? రమాకాంతుడగు కృష్ణుడేడ? తోడబుట్టినవాని చందమున నన్నుగాగిలించికొని, నిజతల్పమునందు కూర్చుండబెట్టుకొని, చామరానిలమున గతశ్రమునిజేసెను. శ్రీమన్నారాయణుడగు నాతడు నాకిట్టి సత్క్రియలు నెఱపెను. కాని సంపదంధుడనైనచోదన్ను భజింపడని తలంచి కాబోలు నాకు విత్తమేమియుగూర్పలేదు. కాకున్నచో నన్ను సర్వవస్తుపరిపూర్ణునిగాజేయక యుండునా?" అని తలంచుచు నిజపురంబునకుజనెను. అందు లంతకుమున్నలేని చందికాంతోపలసౌధములును, మహోద్యానములును, విమలజలపూరిత కాసారములును, అనేక దాసదాసీ జనంబులును గలయొక్క దివ్యసదనంబుగాంచి యాశ్చర్యమందుచుండలోపలనుండి దివిజవనితలబోలు దాసీజనంబులు వచ్చి యాకుచేలుని దోడ్కొనిపోయిరి. కుచేలుని భార్య యాతని కెదురుగా వచ్చి నమస్కరించి పూజించెను. కుచేలుడు తనకిట్టిసంపదలు హరికరుణవలనగలిగెనని తలంచి, సంతోషించియమ్మాధవుని యడుగులు నిరంతరము మనంబున నిలిపి సేవించుచుగొంతకాలము గడిపి ఐశ్వర్యవిముఖుడైకానలకేగితపము గావించి భగవంతుని సన్నిధిజేరెను. మహాత్ముల హృదయములను సంపద లరికట్టలేవుకదా!

13. భరతుడు.

పూర్వము ఋషభుండను నృపాలుడుగలడు. ఆతనికి నూర్వురు పుత్రులు పుట్టిరి. అందులో భరతుడగ్రజుడు. ఈ భరతునిచే మున్ను పరిపాలింపఁ బడుటచేతనే యీ వర్షమునకు భారతవర్షమను పేరు గలిగెను. అతని తమ్ములేలిన పదేశముల కాయాపేరులు వచ్చెను. ఋషభుడు తపమునకుఁ బోవుచు భరతుని రాజుగాఁజేసినప్పు డాతఁడు కుమారులకు "శ్రీహరిని నిరంతరము సేవించుచుండవలయును. దీనజనరక్షణము వహించి యుండవలయును. దుర్జనులను జేరనీయరాదు. ఇహలోకసౌఖ్యములకై మానవులకు సాధారణముగా దర్శింపఁబడు యజ్ఞము. దర్శింపఁబడు యజ్ఞము లనేక పాపకార్యములఁ జేయించును. కావున నట్టిది విడువవలయును. బుద్ధిని నిరంతరము ధర్మపథంబునందుంచవలయును. బ్రాహ్మణులు దైవముతో సమానులని తలంచి పూజింపవలయును." అను మొదలగు నీతుల నుపదేశించెను.

భరతుడు నృపాలుఁడై ధర్మసంధుఁడని ప్రజలుపొగడ రాజ్యపరిపాలనము సేయుచుండెను. ఆతని కైదుగురు కొడుకులు పుట్టిరి. ఆతఁడు చిరకాలము రాజ్యముఁ బరిపాలించి, తన సంపదలన్నియుఁ గుమారులకు సమముగాఁ బంచి యిచ్చి, రాజ్యమును నైహికసౌఖ్యములను పరిత్యజించి,

తపమునకుఁ బోయి గండకీతీరమున సాశ్రమమును గల్పించు కొని యుండెను.

ఇట్లుండి యొకదినమున భరతుఁడు స్నానమునకై నది కరిగెను. అప్పుడు నిండుగర్భము ధరించియున్న యొక హరిణి నీటికొఱకు నదికివచ్చి తాగుచు సింహగర్జనము విని ముందు నకు దుమికెను. అంతట గర్భములోని పిండము నీటిపైఁ బడెను. లేడి ప్రాణములు విడిచెను. కరుణారస హృదయము గల భరతుఁడు నీటిపైఁ దేలియున్న హరిణపోతమును నిజాశ్ర మంబునకుఁ గొనివచ్చి మిగుల ముద్దుగాఁ బెంచుచుండెను. అది యెప్పుడును నాతనితొడపైనుండి సంతోషము కలిగించు చుండెను. ఇట్లు కొన్నాళ్ళు గడిచెను. అతనికి మరణకాలము సమీపించెను. ఆలేడిపిల్ల నెట్లు విడిచిపోదునా? యని యాతఁడు చింతనందుచు దానిమీఁదనే ప్రాణములనుబెట్టుకొని శరీరము విడిచెను. అందుచే నతఁడు మరల హరిణజన్మ మెత్తెను. ఇట్లు హరిణమైనను భగవద్భక్తుఁ డగుటచేఁ బూర్వ జ్ఞానమునుఁ గలిగియుండెను. హరిణంబైన యాతఁ డాయా యటవీప్రదేశం బుల సంచరించుచు, గొన్నాళ్ళకు శరీరమువిడిచి యంగిరసుం డను బ్రాహ్మణునకుఁ బుత్రుఁడై జనించెను.

అంగిరసున కిరువురుభార్యలు గలరు. ఈ భరతుఁడు రెండవభార్యకుఁ బుత్రుఁడు పెద్దభార్యకుఁ గూడ కొడుకులు గలరు. భరతుఁడు విజ్ఞానియైనను వెట్టివానివలె సంచరించు

చుండెను. కొన్నాళ్ళకు భరతుని తల్లి దండ్రులు గతించిరి. వెట్టినావలె నెప్పుడును దిరుగుచుండు భరతునిపైఁ దక్కిన సోదరుల కసూయగలిగి, యాతని నింటిసనులు చక్కఁబెట్టుట యందు నియమించిరి. వా రీతని నేమన్నను గోపించుకొనక, చెప్పిన పనులెల్ల శ్రద్ధతోఁ జేయుచుండెను. ఈతఁ డతిశాంత పురుషుఁడు; గర్వరహితుఁడు. ఒకనాఁడు సోదరులచే నియమింపఁబడి యాతఁడు రాత్రిసమయమున బొలముగాచుటకుఁ బోవ, వృషలుఁడను రాజేందుని భటులు బంధించిరి. కాళికాదేవి యాలయమునకు బలినిమిత్తము గొనిపోయిరి. వా రీతనిని గొనిపోవునప్పుడు విచారింపలేదు; భయమందలేదు. హరిని ధ్యానించుచు సంతోషమునఁ బోయెను. భటులుగొనివచ్చిన భరతుని వృషలరాజు స్నానముఁ జేయించి నూతన వస్త్రములు ధరింపఁ జేసి, భోజనమునఁ దృప్తునిఁజేసి దేవీ సముఖమున నిలువఁబెట్టెను. అప్పుడైనను నాతఁ డధైర్యమును బొందలేదు. శ్రీహరియందే చిత్తమును నిలిపియుంచెను. భరతుని బ్రహ్మతేజము కాళికాదేవికే యద్భుతము గలిగించెను. అంతట నమ్మహాదేవి భయంకర స్వరూపముదాల్చి, భరతుని వధింపఁ దలఁచిన వృషలరాజును భటులతోఁ గూడఁ జంపివేసెను. పిదప భరతుఁడు హరినామస్మరణఁ జేయుచుఁ దమపొలమును జేరి యెప్పటియట్లుండెను.

భరతుఁడు తన సోదరులచే నెప్పుడును బొలముగాచునుద్యోగమునందే నియోగింపఁబడి యుండెను. అందుచేత

నాతఁ డనుదినమును బొలముననకుఁ బోవుచుండెను. ఒకనాఁడు రహూగణుఁ డను రాజు కపిలమహాముని వలన సద్బోధ వడయుటకై శిబికమీఁద భరతుఁడున్న పొలము మీదుగఁ బోవుచుండెను. శిబికావాహకులు భరతునిఁజూచి యాతనిచేత శిబిక మోయింపఁదలఁచి పట్టుకొనివచ్చి శిబిక నాతని భుజమునఁ బెట్టిరి. భరతుఁ డతి శాంతము వహించి, యేమియు మాటలాడక శిబికను మోయుచుండెను. కాని శిబిక మోయుట యాతని కెప్పుడును నలవాటు లేక పోవుటచే నాతఁ డెత్తుపల్లములం జూడక నడచుచుండెను. శిబికలోపలనున్న రాజు శిబిక యట్లుపోవుచుండుటకుఁ గారణ మేమని యడుగ శిబిక మోయువారు భరతునిఁ జూపి యాతని నడక యట్లున్నదని చెప్పిరి.

ఆ మాటలకు రహూగణుఁ డాగ్రహించి భరతుని విలోకించి, "శిబికను వక్రమార్గమున నడపించుచున్న నిన్ను శిక్షించెద" నని పలుక, భరతుఁడు 'రాజేంద్రా! అహంకారము, రోషము, మోహము మొదలగునవి జయించిన వాఁడే ధన్యాత్ముఁడు. నన్ను సేవకునిగ భావించి శిక్షించెద నని పలికితివి. యజమాని యనియు, సేవకుఁ డనియు భేదము జీవునకు లేదు. నీవు పూర్వజన్మ జ్ఞానము కలిగియుండని వాఁడ వగుటచే నట్లు పలికితివి. నన్ను శాసింపఁదలఁచితివి నీ దండన నావిషయమున నావంతయుఁ బనిసేయ' దని నిర్భయముగాఁ బలికెను.

భరతుని వాక్యములకు రాజేందుఁడు ఆశ్చర్యమును బొంది, యాతఁడు వెట్టివానివలె నుండెను గాని మహాజ్ఞాన సంపన్నుఁడని తలంచి వెంటనే శిబికదిగి యాతని పాదములపైఁ బడి జ్ఞానోపదేశంబుఁ జేసి రక్షింపుమని ప్రార్థించెను. భరతుఁడు రహూగణుని విజ్ఞానిఁగాఁ జేసి నిజపురమునకుఁబోయి హరిని నేవింపుచుఁ గాలము గడపెను. ఆత్మజ్ఞానమహిమ యీ చరితముచే నెట్లు ప్రకటితమాయెనో చూడుఁడు.

14. చిత్రకేతుఁడు.

"క. సతులెవ్వరు సుతులెవ్వరు
పతులెవ్వరు సుహృత్ప్రశత్రు ♦ బంధు ప్రియ సం
గతులెవ్వరు సర్వాత్మక
గతుఁడై గుణసాక్షియైన ♦ ఘనుఁ డొక్కనికిన్."

పూర్వము చిత్రకేతుఁడను నరపాలుఁ డొకఁడు శూరసేనదేశమును బరిపాలించుచుండెను. "ధర్మము జయమునిచ్చు" నను వాక్యము నతఁడు బాగుగ గ్రహించి రాజ్యపరిపాలనము సేయుచుండుటచేత నాతనిని బ్రజలెల్లరును ధర్మదేవతావతార మని చెప్పుకొనుచుండిరి. ఆతనికి సంపదలకుఁ గాని భోగములకుఁ గాని, సౌఖ్యములకుఁ గాని యావంతయుఁ

గొఱంతలేదు. నను విధముల నాతఁడు రాండవమహేంద్రుఁడే యని చెప్పవచ్చును. అతనికి ననుపమాన సౌందర్యవతులగు భార్యలు వెక్కుండ్రు లరు. ఎట్టి కుబేర సంపదలున్న నేమి? ఎట్టి వైభవమున్న నేమి? ఎందఱు సతులున్నను నేమి? వంశాభివృద్ధికిఁ గారణుఁడగు నొక్క కుమారుఁడయినను లేఁడు. ఈ విషయమైన చింత యాతని ననుదినంబును వేధించు చుండెను. ఇట్లుండ నా రాజేంద్రుని మందిరమునకు నంగిరసుండను మునిచంద్రుఁడు వచ్చెను. చిత్రకేతుఁ డామునీంద్రుని నానేక విధంబులఁ బూజించి యానాఁడు తన మందిరమున నిలిపెను. అంగిరసుఁడు చిత్రకేతుని చింతకుఁ గారణంబెఱింగి, యాతని యెడల గరుణ వహించి ''రాజా! నీవు నందనోదయ భాగ్యంబు నందనయితిని కోరకుని చింతించు చున్నావు. ఇఁక నీవీ విషయమును గూర్చి చింతింపవలదు. నేనొక ఫలము నిచ్చెదను. దానిని నీయుత్కృష్ట హిషి యగు కృతద్యుతి కొసంగుము, నీకు నందనుఁడుదయించు" ననిపలికి యొక ఫలము నిచ్చి చనెను. చిత్రకేతుఁడు సుహృన్నందనమును బొంది యాఫలమును గృతద్యుతికిచ్చెను. నాఁటినామె భుజించి, గర్భము ధరించి కాల క్రమమున నొక శుభదినమున నొక కొడుకుంగనెను. అంతకు మున్ను సుఖతోర్వీదయామునకై యెంతయో చింతనందుచున్న యాచిత్రకేతుఁడు నఁడు సుతుఁడు జనించెనన్న మాటవిని, పొందినసంతోషమునకు మేరలేదు. పౌరులు గూడ రాజేంద్ర

చిత్ర కేతుడు.

సకుడు గొమరుడు జనించెనన విని తమసతోషము నూచించు టకు, దమతమ గృహములన్నియు దోరణములతో నలంక రించి యుత్సవములను సేసిరి. చిత్రకేతుడు తనకుఁ గులదీపకుఁ డగు కుమారుడు జనించెనను సంతోషమున భూసురుల కనేక విధములగు దానములఁ జేసెను. ఇట్లు జనించిన నందనుని తల్లిదండ్రులు ముద్దుగాఁ బెంచుచు నానందించుచుండిరి, అక్రూరుడును దినదినపరివర్ధమానచంద్రునిగతి నొప్పు చుండెను.

కృతద్యుతియందు గుమారుడు పుట్టిననాటనుండియుఁ జిత్రకేతుఁ డామె మందిరమందే యుండి, యామెనే యెక్కువపేర్మతోఁ దలకించుచుఁ దక్కిన సతీమణుల మంది రములకుఁ బోవకయుండెను. ఈకారణమున సవతు లెల్లరును గృతద్యుతియం దసూయ వహించిరి. కృతద్యుతియందుఁ బు త్రుఁడు పుట్టుటచేతనే రాజేంద్రుఁ డామెపై నంతయనురా గము వహించియున్నాఁడని వారు దలంచి, సమయముఁజూచి యాకుమారునకు విషము పెట్టిరి. విషముంగొనిన యాకుమా రుఁడు పక్కమీఁదనే ప్రాణములు విడిచి పడియుండెను. కొంతసేపటికిఁ దల్లివచ్చి కుమారుని నిద్రిమేలొల్కులుపసాగెను. మృతుఁడెట్లు లేచును? తుద కాబాలుఁడు మృతుండయ్యె ననిగ్రహించి పెద్దపెట్టున రోదనముసేయఁ దొడంగెను. ఈమె రోదనము విని చిత్రకేతుఁడు వచ్చి, మృతుండైన పుత్రునిపైఁ

బడి స్త్రీకంఠె నెక్కు-వగ విలపించెను. పుత్రశోకము దుస్సహమయినది కదా! ఆసమయమున నయ్యెడకు నంగిరసుఁడు నారదసహితుఁడై యరుదెంచెను. చిత్రకేతుఁ డా మునీంద్రుని పాదములపైఁ బడి "మహాత్మా! నీకటాక్షమున్నఁ బుత్రుఁడు దయించె నని యెంతయో సంతోషములో నుంటిని. అట్టి నాసంతోషమంతయు నేఁడుగంటినది. ఇఁక నాకేది దిక్కు?" అని పరిపరివిధముల శోకించెను. దుర్భరశోకాబ్ధిని మునింగియున్న యారాజుం గాంచి యంగిరసుం డిట్లనెను. "నరపాలా! నీ వేలదుఃఖించెదవు? ఈమృతజీవుఁడు నీ కేమగును? జననమరణములు ప్రతిజీవికిని సహజములు. ఎవ్వరును నాచంద్రార్క-తారావసీశరధిస్థాయిగ భూమిపై నుండరు. నీవు విచారించినందువలనఁ బ్రయోజనము లేదు."

అని పలికి యాతనికిఁ దత్త్వోపదేశముఁ జేసి, బాలుని మృతకళేబరమును విలోకించి "జీవుఁడా! నీవు తనువు విడిచితివని నీజననీ జనకులు మిగుల దుఃఖించుచున్నారు. కావున, వీరికి ముదముఁగూర్చుటకు మరల నీకళేబరమునఁ బ్రవేశించి యీసంపదల కధీశుఁడవై సౌఖ్యభోగంబుల నందు"మని పలికెను. అందులకు బాలుని కళేబరమున నున్న జీవుఁడు "మునీంద్రా! వీ రెవ్వరు? నే నెవ్వఁడను? నాకును వీరికిని నెట్టి సంబంధమున్నది? వీ రేజన్మమున నాకుఁ దల్లి దండ్రులై యుండిరో నీవు వచింపఁగలవా? నాకు వీరితో సంబంధము లేదు. వీరికి

నాతో సంబంధము లేదు. నాకొఱకు వీరు వగవం బనిలే" దని పలికి కళేబరమును విడిచి వెడలెను. నారదాంగిరసుల యుప దేశమునఁ జిత్రకేతుఁడు విచార ముడిగి కుమారునకుఁ జేయ వలసిన ప్రేతకృత్యంబులఁ జేసి, సంసారమును బరిత్యజించి కాళిందీ నదీతీరమునకుఁ బోయి యచ్చట శ్రీహరింగూర్చి ఘోరమయిన తపస్సుఁ జేసి హరికరుణచే నొక దివ్యవిమాన మునుఁ బడసెను.

—♦ ఈశ్వరధిక్కారము ♦—

శ్రీమన్నారాయణుని యనుగ్రహమున లభించిన విమా నము నెక్కి యాచిత్రకేతుఁడు హరినామసంకీర్తనము సేయు చు మూఁడులోకములయందు నిచ్చవచ్చినట్లు జరించుచుండెను. ఇట్లుండ నొకదినమున నాతఁడు కైలాసమునకుఁ బోయెను. అసమయమునఁ బరమేశ్వరుఁడు పార్వతితో రత్నఖచిత పీఠం బున నాసీనుఁడై యుండెను. అనేక మునీంద్రులు వారిని బరి వేష్టించి యుండిరి. లోకజనని యగు భవాని రుద్రుని యంక పీఠమున నాసీనయై యుండుట విలోకించి, చిత్రకేతుఁడు నవ్వుచు ఈ పరమేశ్వరుఁడు సమస్తధర్మసంవేది. జగ దాధారుఁ డని ఋషులుచే వినుతింపఁబడుచుండును. మహత్కు డగు నీతఁడే లజ్జఁ బరిత్యజించి భార్యను తొడపై నింతమంది మునుల సముఖమునఁ గూర్చుండఁబెట్టుకొనెను. భగవంతుఁడే యిట్లు జేసినఁ దక్కినవారింగూర్చి పలుక నేల" యని పలికెను.

చిత్రకేతునివాక్యములు విని శంకరుఁ డేమియు మాట లాడ లేదు. భవానికిమాత్రి మలుక వొడమెను. ఆమహాదేవి చిత్రకేతునిఁ గాంచి, "రాజా! భగవంతుఁడైన నా నాథుని కృత్యము లకు యోగీశ్వరు లయినను బరిహాసముగ మాట లాడరు. వారికన్న నీవు నిఖిలధర్మ సంవేదివి కాఁబోలు! పర మేశ్వరుని దూషించు నీవు హరి కెట్లు భక్తుఁడవయితివో తెలి యఁజాలక యున్నాను." అని పలికి, "పరమేశ్వరుని దూషించిన నీవు రాక్షసుఁడవై జన్మింతువుగాక" యని శపించెను. చిత్ర కేతుఁడు భయంబంది తన యపరాధమును మన్నింపు మని పార్వతి పాదములపైఁబడి వేఁడికొనెను. ఈ చిత్రకేతుఁడే పార్వతీదేవిశాపమున వృత్రాసురుఁడై పుట్టి, యిందుగ్రనిచేఁ గూలి శాపమును బాసి హరిభక్తుఁడై విలసిల్లెను.

---

15. ప్రహ్లాదుఁడు.

"సీ. తనయందు నిఖిలభూతములందు నొకభంగి
సమహితత్వంబునఁ ♦ జరుపువాఁడు
పెద్దలఁబొడగన్న ♦ భృత్యునికైవడిఁ
జేరి నమస్కృతుల్ ♦ సేయువాఁడు
కన్నదోయికి నవ్య♦కాంత లడ్డంబైన
మాతృభావముఁజేసి ♦ మరలువాఁడు

తల్లిదండ్రుల భంగి ♦ ధర్మవత్సలతను
దీనులఁగావఁ జింతించునాఁడు
తే. సఖులయెడ సోదరసితి ♦ జరుపునాఁడు
నైవతములంచు గురువులఁ ♦ దలఁచువాఁడు
లీలలందును బొంకులు ♦ లేనివాఁడు
లలితమర్యాదుఁడైన ప్ర♦హ్లాదుఁ డధిప!"

ఒకనాఁడు తపశ్శాలురును, జితేంద్రియులును నగు సనక సనందనాదులు భగవంతుం డగు శ్రీహరిని దర్శింపఁగోరి వైకుంఠమునకుఁ బోయిరి. శ్రీహరిమందిరము జయ విజయులను వారిచే రక్షింపఁబడుచుండెను. మునీంద్రులు మందిర ప్రవేశము సేయఁబోవఁగా, ద్వారపాలకులు వారిం గాంచి "శ్రీహరి యిందిరాదేవితోఁ గేళీమందిరమున నున్నాఁడు. కావునఁ బోఁగూడ"దని వారించిరి. మునులు జయవిజయులఁ జూచి "ఎట్టి సమయములయందయినను మేము నిరాటంకముగఁ బోవచ్చును. మీరాకకు శ్రీహరి సంతోషించునుగాని మిమ్ము శిక్షింపఁడు" అని శాంతముతోఁ బలికిరి. దౌవారికులు వారి వాక్యములు వినక యావలకు గెంటిరి. మునిపుంగవులందుల కలిగి "దైత్యులై పుట్టుఁ"డని వారికి శాపమిచ్చిరి. జయవిజయులు పశ్చాత్తాపము నంది తాపసులపాదములపైఁ బడి రక్షింపు మని ప్రార్థించిరి. మునీంద్రులు కరుణవహించి వారిని విలోకించి "జయవిజయులారా! మీరు మూఁడు జన్మ

ములు శ్రీహరితో వైరంబున నుందురు. అటుపై శ్రీహరి సాన్నిధ్యమును జేరుదురు" అని పలికి వారు శ్రీహరిం దర్శించి చనిరి.

కొంతకాలమునకుఁ గశ్యపునకు దితి యను భార్య యందు హిరణ్యకశిప, హిరణ్యాక్షు లను దైత్యులు జన్మించి లోకములకు బాధలుగలుగ జేయసాగిరి. ఇందు హిరణ్యాక్షుఁడు త న్నెవ్వరును గెలువఁజాల రని గర్వంబేర్చి సకల లోకముల యందుఁ జరించుచుఁ దుదకు వరాహరూపుండగు శ్రీహరిచే నేలఁగూలెను. హిరణ్యకశిపుఁడు తమ్ముని మృతి విని, దుఃఖించి కర్మ్మర ధైర్యము దెచ్చుకొని, "యాతనిని వధించిన హరినిఁ గూల్చి తదర్పితముచే నాతనికిఁ దర్పణము గావింతుఁ గాక" యని శపథము వహించి మంత్రుల రావించి యిట్లు పలికెను. "అమాత్యపుంగవులారా ! వింటిరికదా ! నా తమ్ముఁడగు హిరణ్యాక్షుని శ్రీహరి వరాహరూపమున వధించినాఁడఁట. ఆతనిని వధించువఱకు నాకు నిద్రపట్టదు. మీ రెట్లయిన నాతని జాడలు దీయవలెను. ఆతఁడు బహు మాయావేషియై యున్నాఁడు. సర్వవ్యాపి యని చెప్పుదురు. ఎచ్చట యజ్ఞాదులు జరుగుచుండునో, యెచ్చట విప్రులు వేదాధ్యయనము సేయుచుందురో, ఎచ్చట దానము, తపము, ఆచారము, ధర్మము మొదలగునవి యుండునో, ఎచ్చట గోబ్రాహ్మణాభివృద్ధి యుండునో, యా పరిదేశములయం దా

శ్రీహరి యుండును. అట్టిప్రదేశములు మీరు నశింపఁ జేయుడు. లేని యాతఁడు బయల్పడును. శ్రీహరి నేలఁ గూలెనేని దేవతలందఱు నిరాధారులై నశింతురు. అప్పుడు మన దైత్యసామ్రాజ్య మభివృద్ధిఁ బొందును.”

హిరణ్యకశిపునియాజ్ఞ ననుసరించి రాక్షసవీరు లందఱును బయలుదేరి సర్వలోకములను హింసింపఁ దొడఁగిరి. హిరణ్యకశిపుఁడు పుత్రశోకమున మూలియున్న తల్లి నోదార్చి, తపము సేయుటకై మందరాచలమునకుఁ బోయెను. అచ్చట నీతఁడు బ్రహ్మనుఁగూర్చి ఘోరమైన తపస్సుఁ జేసెను. చతుర్ముఖుఁడు సాక్షాత్కరించి యాతనిం గాంచి “కశ్యపపుత్రా! నీవలె నెవ్వరును నిట్టి యుగ్రమయిన తపము సేయలేదు. పిపీలికలు నీరక్తమాంసములు దిని శేల్యావశిష్టునిఁగాఁ జేసినను నీవు నిష్ఠతోనుంటివి. కోరినవరంబు లొసంగెద లెమ్ము” అని పలికి తన కమండలోదక మాతనిపైఁ జల్లెను. అంతట హిరణ్యకశిపుఁడు సంతోషించుచు లేచి బ్రహ్మకు నమస్కరించి, యాతని ననేక విధముల నన్నుతించి, “దేవా! నీకు నాయందు దయ యుండి వరంబు లీయదలఁచితివేని, గాలియందుఁగాని, భూమియందుఁగాని, అగ్నియందుఁగాని, జలమలందుఁగాని, దిక్కులందుఁగాని, రాత్రింబవళ్ళియందుఁగాని, దేవ మానవ జంతుసంతతి చేతఁగాని, యస్త్ర శస్త్రముల చేతఁగాని మరణము సంభవింపకుండునట్లు వరంబు లిమ్ము” అని వేఁడెను. బ్రహ్మ యిం

దులకు సమ్మతించి "ఇట్టి వరములు ము న్నెవ్వరును గోరి యుండలేదు. నేనిచ్చి యుండలేదు. నీయందున్న దయచే నీతప మునకు మెచ్చి యిచ్చితిని. బుద్ధిమంతుడవై యుండు" మని చెప్పి యంతర్ధానము నందెను.

దానవేంద్రుఁడు తపము నేయుటకు వచ్చినప్పు డిం ద్రుఁడు వానినగరముపై దండెత్తిపోయి, గర్భవతియైన దాన వాధీశుని భార్యయగు లీలావతిని జెఱఁగొని పోవుచుండెను. ఆమె యనేకవిధముల నిందుని బ్రతిమాలెను. అతఁ డామెనుఁ జూచి "నీకు జనించు కుమారునివలన లోకముల కపాయము కలుగును. నీవు పతివ్రత వగువఱకును బంధించి యటుపైని నీకు జనించు బాలుని మదీయ వజ్రాయుధముచే వధించి నిన్ను విడుతును. నేను నిన్ను దురుద్దేశముతోఁ గొనిపోవుట లేదు." యని పలికెను. ఆపలుకుల కామె రోదనముఁ జేసెను. ఆయార్త నాదము విని యయ్యెడకు నారదుఁ డరుదెంచి, కారణం బరసి, యిందుని విలోకించి "మహేంద్రా! శాంతింపుము. కాంత నిట్లు సేయుట న్యాయము కాదు. ఈమె మహాసాధ్వి. ఉత్తము రాలు. ఈమెకు జన్మించు కుమారుఁడు పరమభాగవతోత్త ముఁ డగును. వానివలన లోకముల కుపకారము గలుగును" అని వచించి యిందునిఁ బంపివేసి లీలావతిం గాంచి యిట్లు పలికెను. 'సాధ్వీమణీ! నీవు భయమందవలదు. నీకు సకల సద్గుణసముద్రుండగు కుమారుఁ డుదయించును. నీభర్త తప

మునుండి వచ్చువఱకును నీవు మదీయాశ్రమంబున నుండుము. నీకుఁ బరిచర్యకై పెక్కండ్రు ముసికన్యక లుండిరి." లీలావతి నారదుని మాటలకు విధిలేక సమ్మతించి యాతనియాశ్రమమునకుఁ బోయెను.

నారదాశ్రమమున లీలావతి సుఖప్రసూతయై యొక కుమారునిఁగనెను. అతనికి నారదుఁడు ప్రహ్లాదుఁడను నామము పెట్టెను. హిరణ్యకశిపుఁడు తపమునుండి వచ్చుట యెఱింగి నారదుఁడు పుత్రసహితయగు లీలావతి నాతనికడకుఁ దోడ్కొనిపోయి యొప్పగించెను. హిరణ్యకశిపుఁడు నారదుని మిగులఁ బ్రశంసించి, కుమారునిఁ జూచి సంతోషించి, యిందుని కృత్యమునకుఁ గోధము వహించియుండెను. హిరణ్యకశిపుఁడు వారిని సాధింతు నని దేవతలను మునులను హింసింప నుద్యోగించెను. అతఁ డేదిక్కునకు వెడలునో, యెవ్వని బాధించునో యని యందఱును భీతిల్లుచుండిరి. అతఁడు వెట్టు కడగండ్లకోర్వజాలక బృందారకు లెల్లరును శ్రీమన్నారాయణుని సన్నిధికిఁ బోయి, దానవుని కూరకృత్యము లన్నియుఁ దెలిపి మమ్ము రక్షింపు మని వేఁడుకొనిరి. శ్రీహరి వారిం గాంచి "అమరులారా! మీరు భయమందవలదు. ఆ దైత్యుని సంహరించుట కిది సమయము గాకపోవుటచే శాంతము వహించియుంటిని. సాధువులను, గోవులను, బ్రాహ్మణులను బాధపెట్టువాఁ డెప్పుడును వృద్ధిఁ బొందఁడు. వాఁ డెప్పుడు తన తనయుని బాధించునో

యప్పుడు వానిని సంహరింతు" నని పలికెను. దేవతలు సంతసించుచుఁ దమతమ నెలవులకుఁ బోయిరి.

ప్రహ్లాదుఁడు దినదిన ప్రవర్ధమానుఁడై యొప్పుచుఁ దల్లి దండ్రులచే గారాబముగఁ జూడఁబడుచుండెను. ఆతనిచర్యలన్నియు నత్యద్భుతము గలిగించునట్టివై యుండెను. బాలుఁడయ్యునుఁ బెద్దలను జూచినయంతనే వినయముతో నమస్కరించు చుండును. పరస్త్రీలయెడల మాతృభావము వహించును. తన మిత్రులను సోదరులుగఁ జూచును. గురువులను దైవ స్వరూపులని భావించును. ఆటలయందైనను నసత్యమాడకయుండును. ప్రపంచమంతయు మాయామయమనియు, సత్యము స్థిరము గాదనియుఁ దెప్పచుండును. శ్రీహరిసేవయే జీవులకు ముఖ్యమని నమ్మును. ఒకసమయమునం దీలోకమంతయు హరిమాయ యని తలంచును. ఒకప్పుడు లోకమును మఱచి నిర్వికల్పసమాధి నుండును. ఒకసమయమున హరిం జూచినట్లు నటించి యేమేమో మాటలాడును. ఒకప్పుడు పిచ్చివానివలె దిరుగును. ఆతనికి హరిభక్తి జన్మతోడనే కలిగినది. కాన్పున నశాశ్వతము లగు సౌఖ్యసంపదలయందుఁ దనబుద్ధిని బ్రవేశపెట్టక యుండును.

ప్రహ్లాదుని విద్యాభ్యాసము.

ప్రహ్లాదుఁ డీతెఱంగునఁ జరించుచున్నాఁడని హిరణ్యకశిపుఁడు విని "వీనికి విద్య గఱపినఁగాని బుద్ధిరా" దని తలంచి

కుమారుని జూచి "కుట్రా! పురుషజన్మ మెత్తినందులకు విద్య నభ్యసింపవలయును. విద్యవలన విజ్ఞానము గలుగును. విద్య లేకున్న నజ్ఞుడగు" నని చెప్పి శుక్రాచార్యతనూజులగు చండామార్కులకు గావించి 'ఈకుమారుని విద్యాపారంగతునిఁ జేయుఁ' డని చెప్పి వారి కొప్పగించెను. చండామార్కులు కుమారునిఁ దోడ్కొనిపోయి సమస్తశాస్త్రములు వానిచేఁ బఠింపఁ జేసిరి. ఆతఁడు వాని నాక్షేపించుటగాని చదువ నని చెప్పుటగాని చేయలేదు. హరిపైనున్న తనభక్తి విడువలేదు. ఆతఁ డెట్లయిన విష్ణుభక్తి నిడుచుటకు గురువులు వివిధప్రయత్నములఁ జేసిరి. కాని లాభము లేకపోయెను. తోడిబాలురు గూడ ప్రహ్లాదుని మార్గమే యనుసరించుచుండిరి. ఇట్లుండ నొకనాఁడు హిరణ్యకశిపుఁడు, తనపుత్రుఁడేమిచదివెనో, జ్ఞానమేవిధమున నభివృద్ధిఁబొందెనో, కనుఁగొనఁ దలంచి, ప్రహ్లాదుని గురుసహితముగ రావించి, కుమారుఁ దనయంకమునఁ గూర్చుండ బెట్టుకొని వాత్సల్యరస మొలుక ముద్దాడి, నెమ్మదిగా నిట్లనెను. "నాయనా! గురువులయొద్ద నీ వేమి పఠించితివి? వేదశాస్త్రములు బాగుగాఁ జదివితివా? అజ్ఞానము నశించి జ్ఞానపరిపూర్ణఁ బొందితివా? నీవు నేర్చిన విద్యలలో నీచిత్తమున కేది ప్రీతిగ నున్నదో చెప్పుము."

ఆపలుకులు విని ప్రహ్లాదుఁడు తండ్రికి నమస్కరించి, యిట్లు చెప్పెను. తండ్రీ! ఏమని చెప్పుదును? చదువులలో

ప్రహ్లాదుని విద్యా పరీక్ష.

నున్న సార మెల్ల గ్రహించితిని. సంసార మను చీకటినూతిలో మునుంగక, నాది, నీది యను భేదము వాటింపక లోకమం దున్న పరితివస్తువు విష్ణుమయ మని తలంచుటయే మంచిది. నాచిత్త మంతయు శ్రీమన్నారాయణునియందు నిలిచియున్నది. "సీ. మందార మకరంద ♦ మాధుర్యమున జేలు
మధుపంబు వోవ్నే ♦ మదనములకు
నిర్మల మందాకి♦నీ వీచికలఁ దూగుఁ
రాయంచ చనునె త♦రంగిణులకు
లలిత రసాల ప♦ల్లవ ఖాదివై చొక్కు-
కోయిల నేరునే ♦ కుటజములకుఁ
బూర్ణేందు చందిర్కా♦స్ఫురిత చకోరక
మగుగునే సాంద్ర నీ♦హారములకు
తే. అంబుజోదర దివ్య పా♦దారవింద
చింత నామృత పాన వి♦శేషమత్త
చిత్త మేరీతి నితరంబుఁ ♦ జేర నేర్చు
వినుత గుణశీల మాటలు ♦ వేయునేల!"

ప్రహ్లాదుని మాటలు దైత్యావల్లభున కాగ్రహము గలి గించెను. ఆతఁడు కుమారునిఁ జూచి యిట్లనెను. "ప్రహ్లాదా! ఈ దుర్బుద్ధి నీ కెవ్వరు గలిగించిరి? ఇది నీకు గురుపులు చెప్పిరా? లేక నీకే తోచెనా? నీవాక్యములు నాకు నిగుల నద్భుత మును గలిగించు చున్నవి. విష్ణుఁడనగా నెవ్వఁడని తలంచితివి?

పాఠశాలకు వెళ్ళుచున్న బాలురు.

ఆతఁడు మన కాజన్మవిద్వేషి. నీ పినతండ్రినిఁ జంపినవాఁడు. అట్టివానిని గీర్తించుచు మనదైత్యవంశాచారము మంటఁ గల్పుచుంటివే! నీవు బాలుఁడవు. నీ కీబుద్ధి వలదు. తెలియక యిట్లు పలికితి వని తిలంచెదను. ఇకనైన నీదుర్బుద్ధి విడిచి గురు వులు చెప్పిన శాస్త్రములను జదువుము."

ప్రహ్లాదుఁడు తండ్రిం జూచి "తండ్రి! నా కీబుద్ధి జన్మము తోడనే కలిగినది. శ్రీహరి సర్వవ్యాపి. నేను నీవు అను భేద దృష్టిగలవా రాతని జూడఁజాలరు. అట్టివారికి మోక్షము కలు గదు. నాచిత్త మెప్పుడును హరిసేవనే కోరుచుండు" నని నిర్భయముగాఁ బలికెను. ఆమాటలకు చండామార్కు లాగ హమంది "బాలకా! మేము చెప్పిన శాస్త్రము లన్నియు విడిచి, హరిం గీర్తించుచు మాకుఁ దలవంపులు కలుగఁజేయు చుంటివి." ఇటు లనేకవిధంబుల నిందించి, హిరణ్యకశిపునిఁ గాంచి యిట్లు పలికిరి. "దానవేంద్రా! నీకీతఁడు శత్రుఁడుగాని పుత్రుఁడుగాఁడు. శిక్షాపాత్రుఁడుగాని రక్షాపాత్రుఁడుగాఁడు. ఈబుద్ధి యీతనికి జనించినదేగాని యెవరులు చెప్పినది కాదు. మే మెప్పుడును నిట్టిగుర్మీతుల బోధించువార ము కాము. నిరంతరము నీ శ్రేయస్సునే కోరుచుందుము. మే మీతనిని మరలఁ గొనిపోయి మాకుశలత్వ మేర్పడ మేధాసంపన్నునిఁ జేసి తెచ్చెదము. నీవు మాపైఁ గోపింపవలదు" అని పలికి

ప్రహ్లాదుని దోడ్కొనిపోయి వా రాతని కనేక శాస్త్రముల బోధించిరి.

ఇట్లు కొంతకాలము గడిచిన పిదప నొకనాఁడు చండా మార్కులు ప్రహ్లాదుని లీలావతికడకుఁ దోడ్కొనిపోయి యా మెకు మ్రొక్కించిరి. లీలావతి కుమారుని దీవించి "వత్సా! నీవు బాలుఁడవు. శ్రీహరి నీ తండ్రికి విరోధి. నివాతనిని గీర్తించు చుండుట నీతండ్రి కాగ్రహము గలిగించుచున్న ది. కావున విష్ణుని తలఁపవలదు" అని నీతులు గఱపి దైత్యేశ్వరుని సన్నిధికిఁ బంపెను. గురుపుత్రులు ప్రహ్లాదుని హిరణ్యకశిపునకుఁ జూపి "దానవేశ్వరా! నీసుతుని శిక్షించి నీతికుశలుని గావించితిమి. పరీక్షింపుము" అని పలికిరి.

తండ్రి కుమారుని గౌఁగిలించుకొని, యంకమునఁ గూర్చుండఁబెట్టుకొని "నాయనా! నీ వెప్పుడు విద్యాపరీణుఁడ వగుదువో యని నిరీక్షించుచుంటిని. నేటికి నాభాగ్యము ఫలించినది. తండ్రి! నీకు గురువు లేమి చెప్పిరి? నీవు చదివిన శాస్త్రములో నొక పద్యమును జదివి యందలి తాత్పర్యము నెఱిఁగింపు" మనెను.

ప్రహ్లాదుఁడు తండ్రికి నమస్కరించి "నాయనా! నన్ను గురువులు మిగుల శ్రద్ధతో జదివించిరి. నేను సమస్తశాస్త్ర రహస్యములను గ్రహించితిని. జన్మమెత్తిన యందులకు హరిని సేవించుటయే ఫల మని నేను బాగుగా గ్రహించితిని. 1-ఆ



పరిష్వాంగమునకి తల్లి సీతులు గఅవుట.

"మ. తెనవ్యాద్భుత సఖ్యముఁ శ్రీవణముఁ
దాసత్వముఁ వందనా
ర్చనముఁ సేపయు నాత్మలో నెఱుకయుఁ
సంకీర్తనల్ చింతనం
బన నీతొమ్మిది భక్తిమార్గముల స
ర్వాత్ముఁ హరి న్నమ్మి స
జ్జనుఁడైయుండుట భద్రమంచు దలఁతుఁ
సత్యంబు దైత్యోత్తమా!"

"సీ. కమలాక్షు నర్చించు ♦ కరములు కరములు
శ్రీనాథు వర్ణించు ♦ జిహ్వ జిహ్వ
సురరక్షకునిఁజూచు ♦ చూపుఁలు చూపుఁలు
శేషశాయికి మ్రొక్కు ♦ శిరము శిరము
కృష్ణు నాకర్ణించు ♦ వీనులు వీనులు
మధువైరి దవిలిన ♦ మనము మనము
భగవంతువలఁ గొను ♦ పదములు పదములు
పురుషోత్తముని మోది ♦ బుద్ధి బుద్ధి

తే. దేవదేవునిఁ జింతించు ♦ దినము దినము
చక్రిహస్తునిఁ బ్రీకటించు ♦ చదువు చదువు
కుంభినీధవుఁ జెప్పిడి ♦ గురుఁడు గురుఁడు
తండ్రి! హరిఁజేరు మనియెడి ♦ తండ్రి తండ్రి!"

సంసారార్థి దరింపఁ జేయుటకు హరిభక్తియే నావ. అదియే మోక్షమునకు రాజమార్గము. హరిసేవ సేయని వాఁడు ద్విపాదపశు వనఁబడును." అని నిర్భయముగాఁ బలికిన విని, హిరణ్యకశిపుఁడు మండిపడి గురుపుత్రులం జూచి "మీరు నా కుమారుని నీతిపారగునిఁగాఁ జేయుదు మని చెప్పి యిట్లు సేయుట ధర్మమా? మీరు కపటబ్రాహ్మణులు" అని నిష్ఠుర వాక్యములాడెను. చండామార్కులు గడగడ వడఁకుచు గద్గద కంఠులై "దానవేంద్రా! మాయెడల నీవు కినుకఁబూన వలదు. ఈతనికి మే మిట్టి దుర్బుద్ధి గఱపలేదు. మేము మీకు హితులము; పురోహితులము. వైరులము కాము." అని వినయ పూర్వకముగఁ దెలిపిరి. అంతట దానవేంద్రుఁడు నిజనందనుని వీలోకించి "కుమారా! గురువులు చెప్పిన శాస్త్రము లేల పఠింప వైతివి?" అని యడిగెను. "తండ్రీ! మూఢులగు జనులు సంసారములోఁ జిక్కి జననమరణములఁ బొందుచుందురు. అట్టివారికి హరిభక్తి లభ్యముకాదు. నేను సర్వశాస్త్రములును జక్కఁగాఁ బరిశీలించితిని. శ్రీమన్నారాయణ చింతనముచే నెట్టి యాపదల నయినను సులభముగా దాఁట వచ్చు" నని చెప్పెను. ఆమాటలకు హిరణ్యకశిపుఁడు మండిపడి, తనతొడపై నున్న ప్రహ్లాదునిఁ గిందికిఁ ద్రోసి, యచ్చటనున్న రాక్షస వీరులం జూచి యిట్లు పలికెను. "వీరులారా! వీని బుద్ధి గంటిరా! వీఁడు నాకే నీతులు గఱపు

చున్నాఁడు. శ్రీహరి వీని పినతండ్రినిఁ జంపినాఁడని యైనఁ దలంపక వానియందుఁ జిత్తముఁ జేర్చి వందివిధమున స్తోత్రము సేయుచున్నాఁడు. ఈతఁడు విష్ణుభక్తుఁ డగుటయేగాక, తోడి బాలురను గూడ విష్ణుభక్తులుగాఁ జేయుచున్నాఁడు. ఎవ్వరెంత బోధించినను వినకయున్నాఁడు. వంశోద్ధారకుఁడగు పుత్రునిఁ జంప వలయును. వీనిని గొనిపోయి మీ యిచ్చవచ్చినయట్లు శిక్షింపుఁడు" అని చెప్పినయంతనే భయంకరాకారులగు రక్కసీ వీరులు ప్రహ్లాదుని దోడ్కొనిపోయి "హరిభక్తి విడిచెదవా? లేదా?" యని పలుమాఱు రాజకుమారుఁ డని యైనను భావింపక కొట్టిరి. శూలములచేఁ బొడిచిరి. కిందఁ బడవేసి లాగిరి. ఎంత బాధఁబెట్టిన నాతఁడు హరిభక్తి విడుతు నని పలుకలేదు. ఆతని ధైర్య మెట్టిదోగాని కొట్టవల దని బ్రతిమాలలేదు. 'శ్రీహరీ' యను మాటతప్ప యాతని నోటినుండి నుఱియొక మాట రాదయ్యెను. రాక్షసు లెంత హింసించినను నాతని శరీరము కందలేదు. ముఖవికాసము తగ్గలేదు. ఆసమయమున హరినిఁ దప్ప నితరులను రక్షింపుఁ డని కోరలేదు. తుదకుఁ దల్లినయినఁ దలంపలేదు. ఆహా! భక్తుఁ డనగాఁ బ్రహ్లాదుఁడే పరమభక్తుఁడుకదా! తమ శిక్షలు వానియెడలఁ బనిసేయలే దని రాక్షసు లెల్లరు నద్భుతమంది దానవేంద్రునితోఁ జెప్పిరి. మరల భటులు వానిని గజములచేఁ దొక్కిం



పరిహాసము చేయుచుండుట.

చిరి. సముద్రములో ముంచిరి. కొండపైనుండి క్రిందకుఁ ద్రోసిరి. అగ్నిలోఁ బడవేసిరి. సర్పములచేఁ గఱపించిరి. కళా గ్రింబులచేఁ జావమోదిరి. ఎన్నిచేసిన నన్నియుఁ బ్రహ్లాదుని యెడల నిష్ఫలము లయ్యెను. అప్పుడు హిరణ్యకశిపుఁడు తన మనంబున "ఆహా! ఈకుమారునిమహిమ యత్యద్భుతముగ నున్నది. ఈతఁ డెన్నివిధముల బాధించినను జావకయున్నాఁడు. ఈతని కేయౌషధములును దెలియవు. జీవనోపాయము నెఱుఁగఁడు. వీనియందున్న యద్వితీయమైన తేజమే వీనిని రక్షించు చున్న దని తలంచెను. ఆలోచింపగా నా కీతనివలన మృత్యువున్నదని తలంచెదను." అని చింతించుచుండఁగాఁ జండామార్కులు వచ్చిరి.

వారు దానవేంద్రుని చింత నెఱింగి, "ఓరాక్షసచక్రవర్తీ! నీ వేల విచారమందెదవు? నీపరాక్రమమునకు సర్వలోకములును భయమందుచుండును. అట్టి యెడల నీవు వీనిం గూర్చి యింతగా నాలోచింపనేల? ఈతనికిఁ గొప్ప గృహస్థాశ్రమ ధర్మము లుపదేశించెదము. ఇంతలో మాతండ్రి గూడ వచ్చు"నని చెప్పి, ప్రహ్లాదునిఁ గొనిపోయిరి.

ఇట్లు దోడ్కొనిపోయి యా గురుపుత్రులాతని గృహస్థాశ్రమధర్మముల నుపదేశింపఁ దొడఁగిరి. ఆతఁడు వానింబెడ చెవిం బెట్టి గురువులు పాఠశాలయందు లేని సమయమున తోడిబాలురం గాంచి "మన గురువులు మనకు నుత్తమజ్ఞాన

వ్యాహ్నోదుఁడు తొడి బాలురకు హరినామమహిమ జెప్పుట.

ముపదేశించుట లేదు. అనర్థకము లగు ప్రకృతిధర్మముల యం దర్థకల్పనము జేసి చెప్పుచున్నారు. దీనివలన మనకుఁ బ్రయోజనము లేదు. నామాట విందురేని మీరెల్లరు సుఖ ములఁ బడయుదు'' రని పలికి వారి కెల్లరకును హరిభక్తినుప దేశించెను. వారెల్లరు బ్రహ్లాదుని మాటలు విని పుస్తకముల నెల్లఁ గట్టఁ గట్టి హరిభక్తులయిరి. చండామార్కులీ విధ మంతయు నటఁగి తా మిఁక నేమి సేయుటకును దోఁచక యక్కుమారుని దోడ్కొనిపోయి హిరణ్యకశిపుని సన్నిధిని నిలిపి "దైత్యేంద్రా! మేము పడవలసిన శ్రమయంతయుఁ బడియుంటిమి. ఈతఁ డొక్కఁడు చెడుటయేగాక తోడిబాలుర నెల్లర హరిభక్తులుగాఁ జేసెను. ఇఁక మే మీతనికి జదువుఁ జెప్పజాలము. చందనవనమున దుమ్మచెట్టువలె మీకులమున నీతఁడు జన్మించినాఁడు. ఇఁక వీనిని నీచిత్తము వచ్చినట్లు చేసి కొనుఁ''మని చెప్పి వెడలిరి.

అంతట హిరణ్యకశిపుఁడు తనయునిఁ జూచి "ఓరీ తుల్లువా! నాయాజ్ఞలేక నినుఁ డెండఁగాయఁడు, వాయువు వీవఁడు, అగ్ని వెలుఁగఁడు, యముండు పాణులఁజంపఁడు. అట్టి యెడ నీవు బాలుఁడవయ్యును నాయాజ్ఞను దప్పుచుంటివి. ఓరీ! జనకద్రోహీ! శ్రీహరివి మించినవాఁ డీజగంబునలేఁడని గట్టిగ వక్కాణించుచుంటివి| ఆ విష్ణు వెచ్చటనుండునో నాకుఁ జూపుము. సమస్తదేవతలును నాకు భృత్యులై చరించు

చుండ నీవు నన్ను ధిక్కరించుచుంటివి. నిన్నిప్పుడే చంపి కులము నిష్కళంకముఁ జేసెదను. నేను సమస్తలోకములను జయించితిని. అమరు లెల్లరును నేనే దిక్కని నమ్మియున్నారు. నాతమ్ముఁడు జంపిన శ్రీహరికొఱకు నేను లోకములన్నియు వెదకితిని. వాఁడు నా కెచ్చటను గనుపింపలేదు. నాకు సమానుఁడైన బలపరాక్రమవంతుఁడీజగంబున లేఁడు. నీ కెవ్వఁడు దిక్కని నన్నెదిరించుచున్నావు?" అని గద్దించి యడిగిన తండ్రికి ప్రహ్లాదుఁడిట్లనెను. "తండ్రీ! బలముగలవారికిని, బలహీనులకును, పిపీలికాది బ్రహ్మపర్యంతము గల సమస్తజీవులకును, నీకును నాకును గూడ నాధార మెవ్వఁడో యట్టివానిబలమునే నేను నమ్మితిని. నాయనా! నిన్నుఁగూడి వర్ధించువారు నిజము నెఱింగింపరు. నిన్నుఁ బొగడుచుందురు. వారి సన్నుతికి నీవు సంతోషించుచుందువు. మరియొక మాట వినుము. దైత్యేంద్రా! నేను సమస్తలోకములను జయించితి నని పలికితివి. దీనివలన నేమి ప్రయోజనమున్నది? ఇంద్రియానీకమును, మనస్సును మాత్రము గెలువలేక పోయితివి. అట్టి విజయము గెలిచొంటివేని లోకములో నీకు శత్రువే యుండఁడు. కావున బాలుఁడనైన నా పలుకు లాలించి, అహంకారము విడిచి విష్ణునిపైఁ జిత్తము జేర్చుము."

కుమారుని పలుకులు విని హిరణ్యకశిపుఁడు కోపారుణిత నేత్రుఁడై "నీవు చావునకుఁ దెగించి యిట్లు పలుకుచుంటివి. నాకంటె లోకములో నెవ్వఁడును రాజు లేఁడు. నీవు శ్రీహరిని బహువిధముల స్తుతించు చుంటివి. వాఁ డె

క్కడి నుండునో నాకుఁ జూపుము. నిన్నును వానిని గూడ వధించెదను." అని పలికెను. అప్పుడు ప్రహ్లాదుఁడు శ్రీహరికి నమస్కరించి తండ్రిని విలోకించి యిట్లు చెప్పెను.

"క. ఇందుఁ గలఁ డందు లేఁడని
సందేహము వలదు చక్రి ♦ సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే కలఁడు దాన ♦ వాగ్విభుఁడే! వింటే."

"మ. కలఁడంభోధిఁ గలండు గాలి గలఁ డా ♦ కాశంబునఁ గుంభిం
కలఁ డన్నఁ దిశలఁ బగళ్లు నిశలఁ ♦ ఖద్యోతచంద్రాదులం
గలఁ డోంకారమునఁ ద్రిమూర్తుల ద్రిలిం ♦ గవ్యక్తులం
దంతటఁ
గలఁడీశుండుగలండుతండ్రి! వెదకం ♦ గానేలనీయూయెడఁ."

నిజభక్తుండగు ప్రహ్లాదుఁ డీవిధమునఁ జెప్పుచుండ, శ్రీహరి యుక్కుమారుని రక్షింపఁ దలఁచి నరసింహరూపమున సమస్త పరిదేశముల నిండియుండెను ప్రహ్లాదుని మాటలు విని "ఓ! వంశనాశకా! నీకు వినాశకాలము సమీపించినది. విష్ణువు సమస్త పరిదేశములయందు నుండునని వచించితివి. ఆచక్రి నీ సభాస్తంభంబునఁ జూపఁగలవా? అట్లుచూపవేని నీశిరము వ్రక్కలుచేసెదను" అని పలికెను. ప్రహ్లాదుఁడు "తండ్రీ! సమస్తపరిదేశములయందు నుండు భగవంతుఁ డీసభాస్తంభంబునమాత్రి మేల యుండఁడు? ఆతని నిందుఁ దప్పక చూపెద" నని పలుక, దానవేంద్రుఁడు క్రుద్ధుఁడై విలయకాల రుద్రాకృతి ధరించి, 'శ్రీహరి నిందుఁ జూపు'



నరసింహమూర్తి స్తంభమునం దావిర్భవించుట.

మని గదచేత సభాస్తంభమును మోదెను. వెంటనేయంతండి భూమ్యాకాశములు బ్రద్దలగునట్లు గొప్పధ్వని మిక్కుటముగా వినవచ్చెను. పిదప నంతండి పకసత పాణిచద్మయుగళుడును, శంఖచక్ర గదా ఖడ్గాద్యాయుధ ధరుండును, విశాలనత్రుండును, భయంకరనదనుడును, దీప్తకేసరుడును, వీర కరుణారస సంయుతుడును, కేవల నరాకృతియు మృగాకృతియుం గాని నరసింహారూపముం దాల్చి శ్రీహరి యావిర్భవించెను.

హిరణ్యకశిపుం డాధ్యంకర స్వరూపమునుం జూచి తన యంతరంగమునం "బ్రహ్మోదుని మాట ధృవపఱచి వానిని రక్షించుటకును, నన్ను వధించుటకును శ్రీహరి యీరూపమున నవతరించెను. ఈతనిచే నాకుం జావు నిశ్చయము. అయిన నాబలశౌర్యములు ప్రకటించి పోరాడదగాక!" యని తలంచి నరసింహమూర్తి కెదురై కొంత వఱకుం బోరెను. తుదకు శ్రీహరి వానిం బట్టుకొని, దివారాత్రములు రెండును గాని సంధ్యా సమయమున, లోపల వెలుపలఁగాని సభాద్వారమున, ఆకాశమును భూమియుఁ గాని యూరుభాగమున, బ్రాణములు కలవియు లేనివిగాని గోళ్ళచేత నతనిహృదయమును జీల్చి, యాంత్రమును బీల్చి, పేగులు పుష్పమాలికలుగ గంఠమున ధరించెను హిరణ్యకశిపుని మరణమునకు బృందారకులు కుసుమవర్షము గుఱిపించిరి.

నరసింహమూర్తి రూపము మహాభయంకరముగనుండెను. బ్రహ్మాదులు గూడ నాతనిని సమీపింపలేకపోయిరి. దేవత లెల్లరును లక్ష్మిని దోడ్కొని వచ్చిరి. ఆమె కూడ

నరసింహామూర్తి హిరణ్యకశిపుని జీల్చుట.

నాథుని సమీపించుటకు వెఱచెను. అప్పుడు బ్రహ్మాదులు దేవదేవుని శాంతింపఁ జేయుటకుఁ బ్రహ్లాదునే నియోగించిరి. అంతఁ బ్రహ్లాదుఁడు నరసింహదేవునిఁ జేరి తద్పాదకమలములకు నమస్కరించి చేతులు మోడ్చి యిట్లు సన్నుతించెను. "దేవా! మోగులు సైతము నీమహామహిమను నర్ణింపఁ జాలరు. నీలీల లనంతములు. బాలుఁడనగు నేను నిన్నెట్లుస్తుతింపఁగలను? నే నవివేకుఁడను. నీ భయంకరరూపము నీక్షించి నేను భయముందనుగాని సంసారదవానలమునకు మాత్రము భయమందఁబన్నాఁడను. కావున నాయెడల గరుణవహించి నన్ను నీపాదసేవకునిగ నేలుము. దేవా! నీవు భక్తప్రియుఁడవు. దోహియగు నాతండ్రిని శిక్షించితివి. దానిం గూర్చి నేను విచారమందను. దుష్టశిక్షణమును శిష్టరక్షణమును నీకు సైజగుణములు. స్వామీ! నీభయంకరాకృతిఁ జూచి యందఱును భయమునొందుచున్నారు. శాంతించి లోకములఁగాపాడుము. నిన్ను సేవించి,నీకరుణకుఁ బాత్రులగుటకు భక్తియేప్రధానము." ప్రహ్లాదుని ప్రార్థనమునకు శ్రీహరి సంతసించి శాంతము వహించి యాతని శిరమున దనహస్తము నుంచి "ప్రహ్లాదా! భయమందవలదు. నీభక్తికి నే నెంతయు సంతసించితిని. నీకు సర్వశుభములు గలుగుగాక! నీతండ్రి నిన్నెంత బాధించినను నన్ను నమ్మియుంటివి. నీ కేమివరము కావలయునో కోరుకొను"మనిపలికెను. ప్రహ్లాదుఁడు శ్రీహరిని విలోకించి "దేవా! నీవు నాపినతండ్రిని వధించినంతలకు నాతండ్రినీపైఁ బగఁగొని నీచేఁ గూలి కృతార్థుఁడయ్యెను. మహోన్మత్తునిఁ దృణీకరించిన

యతని వైభవమే యశాశ్వతమైనప్పుడు నాకుమాత్రి మట్టి వానివలన లాభ మేమియున్నది? కామాదులను జయించిన వాడే ధన్యుడు. జగన్నాథా! అల్పుడ నగు నాపైఁ గరుణ వహించి వరంబిచ్చెద నంటివి. నీకట్టికోరిక కలదేని కామాదుల యందు నాబుద్ధి ప్రవేశింపకుండ వరం బీయు. నాతండ్రికి ఉత్తమలోకము బ్రసాదింపుము." అని పలికిన సంతసించి యక్ష-మారుని విలోకించి "భాగవతోత్తమా! నీతండ్రిం గూర్చి నిట్లు చింతింప నవసరములేదు. నిజన్మముకతన నీతండ్రి కృతార్థుడయ్యెను. నీవు నాభక్తులలో నగ్రగణ్యుడవు. రాజ్యమును బాలింపుము. సమస్తభోగములననుభవింపుము. ధర్మము నరియుము. అంత్యమున ననున్ను సమీపింతువు"వని పలికి లక్ష్మీం గూడి నిజనివాసమున కరిగెను. బ్రహ్మదులు ప్రహ్లాదునిఁ బట్ట భద్రునిఁ జేసి దీవించి చనిరి. నిమ్న-పట భగవద్భక్తిచేఁగదా మన ప్రహ్లాదుఁ డిటిసిలోకిఁ బాతుర్గాడైనది.

16. విదురుడు

మాస్తినాపురాధీశ్వరుఁడగు శంతనునకు సత్యవతి యను భార్యయందుఁ చిత్రాంగద విచిత్రవీర్యులను నిరుప్రురుసుతులుదయించిరి. శంతనుని యనంతరమున, గంగాసుతుఁడగు భీష్ముఁడు చిత్రాంగదునకుఁ బట్టముఁ గట్టెను. కాని యాతఁడు కాలవశమున గంధర్వులచే నిహతుండయ్యెను. అప్పుడు విచిత్రవీర్యుఁడు భారతసామ్రాజ్యమున కధిపతి యయ్యెను. భీష్ముఁ

డు కాశీరాజ పుత్రికలగు నంబి కాంబాలిక లను విచిత్రవీర్యు నకుఁ వివాహముఁ జేసెను. సంతోఁ గాంచక పూర్వమే విచిత్ర వీర్యుఁడు మరణించెను. సత్యవతీదేవి యాంసలకుఁ గడువగచి, వివాహమాడి వంశము నిలుపు మనిభీష్మునకుఁ జెప్పెను. దృఢ వ్రతీజ్ఞుఁడగు నాతఁ డందులకు సమ్మతింపలేదు. అప్పుడు సత్య వతి తనపుత్రుఁడగు వ్యాసునిఁ బిలుచుకొనెను. ఆతని యను గ్రహమున విచిత్రవీర్యుని సతులగు నంబికాంబాలికలయందు ధృతరాష్ట్ర పాండురాజులు జనించిరి. అదృష్టవశమున నంబిక పరిచారికకుఁ గూడఁ బుత్రుఁడు జనించెను ఇతఁడే మన కథానాయకుఁడగు విదురుఁడు. ఈ మువ్వురును వేద వ్యాసుని ప్రతిబింబములే. విదురుఁడు శూద్రస్త్రీయందున జనించినను తన సుగుణసంపత్తిచే జగంబున యశంబు గాంచెను. అఖిలధర్మములకును, నీతులకు నాతఁ డాలవాలము. గుణమునకుఁ గులముతో బనిలేదుకదా! మహాపురుషులకును, దివ్యవాహనులకును జననస్థానములు యోజించిన బ్రియోజనం బేమి యున్నది? నీచగుణులకు సద్గుణవంతులును, సద్గుణవంతు లకు నీచగుణులునుఁ బుట్టుచుండుట కలదు. కేవలము కాఁకస కృత్యములు సేయుచున్న వేనుని చేహమునుండి, శ్రీమన్నారా యణస్వరూపుండగు పృథుచక్రవర్తి జనించెను. చతుర్దశభువ నవంద్యుఁడగు విశ్వావసునకు త్రిలోకకంటకుఁడగు దశకంఠుఁ డుద్భవించెను. కూర్మరాత్ముఁడగు హిరణ్యకశిపునకు బరమభా గవతోత్తముఁడగు ప్రహ్లాదుఁడు జనించెను. క్షీరసముద్రమున హాలాహాల ముద్భవించెను కదా!

అట్లు జనించిన విదురుడు ధృతరాష్ట్ర పాండురాజుల తోఁబుట్టు సమస్తవిద్యలను, నభ్యసించి, వారితో సమాన గౌరవమును బొందుచుండెను. ధృతరాష్ట్రుఁడు రాజయ్యెను. పాండురాజు యువరాజయ్యెను విదురుఁడు మంత్రియయ్యెను. విదురుఁడు మంత్రియ్యు యున్నను రాజభోగాదులయం దాతని కాసక్తి లేదు. విజితేంద్రియుఁడగు నాతఁడు సాధుజనారాధన ములయందును, సజ్జన పూజనములయందును, నాసక్తితో గాలము గడుపుచుండెను. పాండురాజు మునిశాపంబున మరణ మందిన పిమ్మట, విదురుఁడు రాజ్యచక్రవర్తి నడుపుటకు ధృత రాష్ట్రునకు విశేషముగఁ దోడుపడవలసి వచ్చెను. అప్పు డాతని బుద్ధిబలము లోకమునకుఁ బూర్తిగాఁ దెలిసినది. విదు రుఁడు పురుషోత్తముఁ డనియుఁ బరోపకారపరాయణుఁడ నియుఁ బరమభక్తాగ్రేసరుఁ డనియు, నాశ్రితజన శరణ్యుఁ డనియు, స్వార్థత్యాగశీలుఁ డనియు, రాజనీతివిశారదుఁ డనియు జగము పరిశంసింపఁ దొడంగెను కురు పాండవులకు రాజ్యభాగమును గూర్చి కలహము కలుగనున్న సమయమునఁ నీతఁడు కౌరవులయొద్దనున్నను ధృతరాష్ట్రునకుఁ బెక్కు ధర్మబోధలు గావించెను. అట్టి సమయమున నాతఁడు స్వధ ర్మమునే చూచుకొనెను. తన యుద్యోగమును లక్ష్యము సేయలేదు ఇతరుల కపీయమగు నేమో యని శంకింపలేదు. ఉభయపక్షముల శ్రేయమును గోరెను. ధృతరాష్ట్రుఁ డీతని బుద్ధిని బూర్తిగ గ్రహింపఁ జాలకపోయెను. దుర్వినీతుఁ డయిన కుమారుని యిచ్ఛవచ్చినట్లే పరివర్తించెను.

కాని దానివలన కులక్షయ మగు నని తలంపక పోలేదు. విదురు నకుఁ గౌరవులయందు ద్వేషమును, పాండవులయందు స్నేహ మును లేదు. కేవలము ధర్మ సంరక్షణమున కే యాత్మఁడు తన శక్తి ధారవోసెను. కురుపాండవయుద్ధము జరుగకుండఁ జేయ వలయు నని యాత్మ ఁ డెంతయో ప్రయత్నించెను. కాని దైవము ప్రతికూలుఁడై యున్నప్పు డెవ్వ రేమి సేయఁగలరు?

విదురునకుఁ గృష్ణునియందు మిగుల భక్తి కలదు. ఆతని నిష్కళంకహృదయము, ధర్మతత్వము కృష్ణునకు బాగుగఁ దెలియును. ఆకారణముచేతనే కృష్ణుఁడు పాండవ దూతయై సంధికార్యమున కై హస్తినాపురమునకు వచ్చిన ప్పుడు, దుర్యోధనుఁ డా భగవంతునిఁ దనయింట నన్నము గుడువుమని వేఁడికొనెను. అందులకు వాఁడు దేన్నఁ డాతనిఁజూచి "నేను పాండవ కార్యార్థినై దూతగా వచ్చితిని. ఆపనిఁదీర్చి కొనకుండ ముందుగా భుజియించుట మంచిదికాదు. అది యుంగాక పగతుఱయింటఁ గుడిచిన నది యమృతంబయినను విషం బని యనుమానము వొడమును. అందుచేత శత్రువుల యింట భుజింపరాదు. నేను నీకెట్లు శత్రువుఁడ ననియడుగుదువా? వినుము. నీవు పాండవుల ద్వేషించు చుందువు. వారు నాకు బాంధవులు. ఇచ్చట నాకొక విదురునియన్నము భోక్తవ్య మని తలంచితి" నని పలికి విదురుని గృహాంబున కరిగెను. ఆహా! విదురుని జన్మమే జన్మము! సాక్షాద్భగవంతుం డగు వసుదేవసూతి పిలువకుండ విదురుని యింటికరిగెను. కృష్ణుఁడు తన గృహాంబున కరుదెంచె నని విదురుఁ డానందసాగరమున

మునింగి యనేకవిధములగు వంటకంబులఁ జేయించెను. అనంత రము సాత్యకీసహితుండగు నాభగవంతునకు విందుఁగుడువఁ బెట్టి, చందన చర్చా ద్యర్చనంబులు గావించి విదురుఁడు కృతార్థుఁ డయ్యెను. కృష్ణుఁడుకొరపసభలోసంధినిగూర్చి ప్రశంసించునప్పు డు దుర్యోధనాదులతనిని బంధింపఁ దలంచిరి. శ్రీహరి యప్పుడు విశ్వరూపమును ప్రదర్శించెను. విదురుఁడు ధృతరాష్ట్రి దుర్యో ధనులకుఁ జెప్పవలసిన నీతు లిదివఱకే చెప్పెను. భగవంతుని విశ్వరూప ప్రదర్శ నానంతరమున మరల నింకొక సారి చెప్పఁ దలంచి యాతఁడు ధృతరాష్ట్రునిఁ జూచి యిట్లు పలికెను. "ధృతరాష్ట్రిమహీపాలా! సచరాచరంబగు జగంబున కంతకు నెవ్వఁ డాధారుఁడో యట్టి శ్రీమన్నారాయణుఁడే యీ కృష్ణుఁడు. ఇట్టి పరమాత్ముని నీ పుత్రులు బంధింపఁ దలంచిరి. వీరి యవివేకము నేమందును? ఈ కృష్ణుఁడు పాండవులకు జుట్టము, సఖుఁడు, గురుఁడు, దైవము నై యున్నాఁడు; కృష్ణ పరిరక్షితులగు పాండవులను చేరిచూచుట కెవ్వరును శక్తులుగారు. నీవు వంశమును రాజ్యమును రక్షించు కొనఁ దలంచితివేని దుర్యోధనుని మాట వినక పాండవులకు నర్ధ రాజ్యంబు నిమ్ము. అది వంశాభివృద్ధికి మార్గంబగును. కాదేని నీతనయులు నూర్వురును భీముని చేతిలోఁ బడితీరుదురు. దుర్యో ధనుని మాటలును, భీష్మద్రోణాదుల భుజబల శౌర్యంబును, కర్ణుని దురాలాపంబులును నీవు నమ్మ వలదు. ఒక్కఁడుదుర్యోధనుని కొఱకు నీవు కులమున కెల్ల నాశనము గూర్చుట ధర్మముకాదు. నామాటవిని యీ దుర్యోధనునిఁ బరిత్యజింపుము."

విదురుని పలుకులకు దుర్యోధనుఁ డాగ్రహించి "మాశత్రువుల నిరంతరముఁ బొగడుచు వారి క్షేమమునే కాంక్షించు నీవు మాయండ నుండవలదు. నగరమువిడిచి పొమ్ము" అని తీవ్రముగాఁ బలికెను. విదురుఁ డాతని వాక్యములకుఁ గోపింప లేదు. విధికృత మిట్లుండ నెవ్వరేమిసేయుదు రని తలంచి యా క్షణమునసే కృష్ణుని యనుజ్ఞ వడసి నగరము విడిచి పోయెను. కృష్ణుఁడు వచ్చినపని కాలేదు. యుద్ధమే నిశ్చయమైనది. అతఁడు పాండవులకడకు మరలిపోయెను.

హస్తినాపురము విడిచి యరిగిన విదురుఁడు మహారణ్యపథంబును బట్టి చని హరింభజించుచు ననేక పుణ్యక్షేత్రములు దివ్యతీర్థములు సేవించుచు, మునీంద్రుల దర్శించుచుఁ గుర్మ్మరుచుండెను. ఇదివఱ కాతని నెఱింగినవా రయినను విదురుఁ డని యాసవాలు పట్టలేని రూపము ననుండెను. అతఁ డనేక పర్యటేశములఁగడచి, యమునాతీరంబునకుఁ బోయి యచ్చటఁ గృష్ణునకుఁ బరమసఖుఁడును భక్తుఁడును నగు ఉద్ధవునిఁ గలిసి కొనెను. అచ్చట నాతఁడు హరిచరణకమల ధ్యానమునఁ బ్రపంచమే మఱచిపోయెను.

కురుక్షేత్రమున భయంకరమయిన యుద్ధము జరిగి పోయెను. అధర్మపరులగు కౌరవులు సైన్యసమేతముగా బోరైన లేకుండ నశించిరి. పాండవులు విజయలక్ష్మీ లాలితులయిరి. హస్తినాపురమున నెక్కడఁ జూచినను శోకావాసములే. ఆ సంక్షుభిత సమయమునకు విదురుఁడు మరల నగరమునకు వచ్చెను. వృత్తాంతంబునుఁ గోలుపోయి మహాదుఃఖసాగరమున

ముసంగియున్న ధృతరాష్ట్రునిఁజేరి యాతని నూరార్చుచు నిట్లు పలికెను. "మహీపాలా! పుట్టుటయుఁ జచ్చుటయుఁ బ్రపంచమునందున్న సమస్తజీవులకును సహజగుణములు. మృత్యువునకు వీరు వారను భేదము లేదు. ఎట్టి ధీరుఁడైనను నెట్టి పుణ్యాత్ముఁడయినను మరణము నందవలసినదే. దీనికై వగవనేల? ఇదియుంగాక నీ సుతులు రణనిహతులై వీరస్వర్గమున కేగిరి. రణనిహతులైనవారికి, యజ్ఞములం జేసిన వారు పొందు దివ్యపదవికన్న మహోన్నతపదవి లభించునని శాస్త్రములయందుఁ జెప్పఁబడియున్నది. జననమరణయుతం బగు సీసంసారమున నెవ్వరికొఱకు వగచెదవు? ఇందులో నిత్యులెవ్వరు? ఇదియంతయు నొకనాటకరంగస్థలము. రంగస్థలము నలంకరించిన పాత్రములు తమపని పూర్తియైనవెంటనే నిష్క్రమించు చందమున భూతలంబున జనించిన మానవులు బ్రహ్మనియమించిన యాయువు చెల్లినయంతనే పోవుచుందురు. ఈ శరీరములు మృణ్మయపాత్రముల వంటివి ఎప్పటికైనను నష్టము గావలసినవే. ఉత్తమజ్ఞానసంపన్నులీ వరమరణ్యము నెఱింగి, యిట్టివానికి దుఃఖం బందక యుందురు. ప్రపంచమునఁ బ్రతికార్యము నీశ్వరేచ్ఛ ననుసరించి యుండును. మరణించిన వారి కొఱకు బ్రతికియున్నవారు దుఃఖించుచు శరీరంబులఁ గృశింపఁ జేసికొనినందువలనఁ బ్రయోజనము లేదు. ఎంత యేడ్చినను జచ్చినవారు మరలరారు. కావున నీవు శోకము విడిచి, పరమేశ్వరునియందు నీచిత్తముఁ జేర్చి జీవయాత్ర వెడల దీయుము." నిశ్చలజ్ఞానపరిపూర్ణుఁడగు విదురుని తత్త్వోపదేశ

మున ధృతరాష్ట్రుని చిత్తమునకుఁ గొంతశాంతి కలిగెను.

హస్తినాపుర సామ్రాజ్యమునకు ధర్మనందనుఁ డధిపతి యైన కొన్నాళ్ళకు ధృతరాష్ట్రుఁడు తపోవృత్తి నుండుట కరణ్యమునకుఁ బోయెను. ధృతరాష్ట్రుని వెంట సంజయ విదురులును, కుంతీ గాంధారులును గూడ బోయిరి. అరణ్యమునకుఁ బోయిన విదురుఁ డచ్చటఁ బ్రకృతిసౌందర్యమున కానంద మందుచుఁ దనచిత్తమంతయు హరియందు మగ్నము సేసి యానంద మందు చుండెను. శ్రీమన్నారాయణ నామచింత నామృతమే యాతని కాహార మయ్యెను. కొన్నాళ్ళవరకు నాతఁడు ధృతరాష్ట్రుని సన్నిధియందే యుండెను. తరువాత నాతనిభక్తి క్రమక్రమముగా సాచ్చిపోవుటచేత నొకచోట నిలువక చరించుచుండెను. రెండుదినముల కొక్కసారి గాని, మూఁడుదినముల కొకసారిగాని వచ్చి ధృతరాష్ట్రాదులఁ జూచి పోవుచుండును. భక్తాగ్రేసరుఁడును, మహాజ్ఞానసంపన్నుఁడును, ధర్మచరితుఁడును నగు విదురునకు జగమంతయు హరిమయముగ గాన్పించుచుండెను. క్రమక్రమముగా నాతఁడు కఠినతపమునందుఁ బ్రవేశించెను. ఇట్లుండ ధర్మరాజు తనతల్లియగు కుంతిని, గాంధారీ ధృతరాష్ట్ర విదుర సంజయులను జూడఁదలంచి యరణ్యమునకు వచ్చెను. అచ్చట నాతనికి విదురుఁడు తప్ప తక్కినవారు కనిపించిరి. విదురునిఁగూర్చి ధర్మరాజు ధృతరాష్ట్రునిఁగూర్చి నాతఁ డిట్లనెను. "వత్సా! ధర్మనందనా! విదురుం డిప్పుడు మిగుల కఠినమైన తపోవృత్తిం బూనియున్నాఁడు. ఆతఁ డాహారముఁగూడ మానివేసి కేవలము వాయుభక్షణుండై శరీరము